www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

31 YEARS ANNIVERSARY



**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com



సంపుటి : 32 సంచిక : 29 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Monday, May,18, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00


# భారత సెమీకండక్టర్స్‌కు నెదర్లాండ్స్ దన్ను

## టాటా-డచ్ సంస్థల భాగస్వామ్యంతో గుజరాత్‌లో భారీ కంపెనీ
## డచ్ ప్రధాని రాబ్ జెట్టెన్‌తో మోదీ ద్వైపాక్షిక చర్చలు.. 17 ఒప్పందాలు
## నెదర్లాండ్స్ పర్యటన ముగించుకొని స్వీడన్ చేరుకున్న భారత ప్రధాని



ది హేగ్, మే 17: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) బూమ్‌తో ప్రపంచమంతా సెమీకండక్టర్లు, చిప్‌లకు కొరత ఏర్పడిన నేపథ్యంలో భారత్‌లో సెమీకండక్టర్ల పరిశ్రమ అభివృద్ధికి సహకారం అందించేందుకు నెదర్లాండ్స్ ముందుకొచ్చింది. భారత పారిశ్రామిక దిగ్గజం టాటా గ్రూప్, నెదర్లాండ్స్ కంపెనీ ఏఎస్ఎంఎల్ సంయుక్తంగా గుజరాత్‌లోని ధోలేరాలో భారీ సెమీకండక్టర్ కంపెనీని నెలకొల్పేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాయి. నాలుగు దేశాల పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. శనివారం సాయంత్రం (స్థానిక కాలమానం) నెదర్లాండ్స్‌లో ఆ దేశ ప్రధాని ప్రధాని రాబ్ జెట్టెన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇద్దరు ప్రధానుల సమక్షంలో ఈ రెండు కంపెనీల మధ్య ఒప్పందం కుదిరింది. మొత్తంగా రెండు దేశాల మధ్య వివిధ రంగాల్లో 17 ఒప్పందాలు కుదిరాయి. రక్షణ, క్రిటికల్ మినరల్స్, శాస్త్రసాంకేతిక రంగం, ఆరోగ్యం, వ్యవసాయం, నీటి నిర్వహణ, వాతావరణ మార్పులు, ఇంధనం, సముద్ర రవాణా, ప్రజా సంబంధాలు తదితర రంగాల్లో పరస్పరం సహకారం అందించుకోవాలని నిర్ణయించారు. చర్చల అనంతరం ఇద్దరు ప్రధానులు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ప్రపంచ సంక్షేమం దృష్ట్యా హోర్ముజ్ జలసంధిని వెంటనే తెరిచి వాణిజ్య నౌకల రాకపోకలకు మార్గం సుగమం చేయాలని, ఉక్రెయిన్, రష్యాలు వెంటనే యుద్ధాన్ని ఆపేసి చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. అమెరికా-ఇరాన్ యుద్ధ వల్ల పశ్చిమాసియాలో ఏర్పడిన కల్లోల పరిస్థితులపై ఆందోళన వ్యక్తంచేశారు. ఐక్యరాజ్యసమితిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కోసం నెదర్లాండ్స్ మద్దతు ప్రకటించింది. 'నెదర్లాండ్స్‌లో నా పర్యటన రెండు దేశాల సంబంధాల్లో కొత్త అధ్యాయాన్ని తెరిచింది. సాధారణ సంబంధాలను అనేక రంగాల్లో వ్యూహాత్మక స్థాయికి తీసుకెళ్లింది' అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. తన పర్యటనలో భాగంగా నెదర్లాండ్స్‌లోని ప్రధాన కంపెనీల సీఈవోలతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో దాదాపు 300మంది సీఈవోలు పాల్గొన్నారని భారత విదేశాంగ శాఖ తెలిపింది. భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని వారిని మోదీ ఆహ్వానించారు. నెదర్లాండ్స్ పర్యటనను ముగించుకొని ప్రధాని మోదీ ఆదివారం స్వీడన్ చేరుకున్నారు. కాగా, డచ్ ప్రధాన రాబ్ జెట్టెన్‌తో కలిసి ప్రఖ్యాత జలాశయం అఫ్‌స్లుట్‌డెక్ డ్యామ్‌ను మోదీ సందర్శించారు. నీటి నిర్వహణలో ఈ డ్యామ్ ప్రపంచంలోనే ఒక అద్భుతంగా పేరుగాంచింది.



## మే 21 నుంచి
# సరస్వతి అంత్య పుష్కరాలు..
## సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

హైదరాబాద్ మే 17 : ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం (ఖుశ్రీవంప్త్రఖుతీఖుఎ)లో ఈ నెల 21 నుంచి జూన్ 1 వరకు జరగనున్న సరస్వతి నది అంత్య పుష్కరాలకు అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలోనే పుష్కరాలకు హాజరు కావాల్సిందిగా దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థాన అర్చకులు ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సరస్వతి అంత్య పుష్కరాల విశిష్టతను సీఎంకు వివరించి, ప్రారంభోత్సవ వేడుకలకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రికను అందజేశారు.అయితే, 12 రోజుల పాటు ఈ అంత్య పుష్కరాల వేడుకలు శాస్త్రోక్తంగా జరగనున్నాయి. త్రివేణి సంగమ క్షేత్రమైన కాళేశ్వరంలో జరిగే ఈ పుష్కర స్నానాలకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఘాట్ల వద్ద తాగునీరు, రవాణా, పారిశుధ్యం, భద్రతా పరమైన అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించాలని మంత్రి కొండా సురేఖ ఇప్పటికే అధికారులను ఆదేశించారు.



## రష్యాపై భారీ డ్రోన్లతో ఉక్రెయిన్ దాడి.. భారతీయ కార్మికుడితో సహా నలుగురు మృతి



మాస్కో: భారీ సంఖ్యలోని డ్రోన్లతో రష్యాపై ఉక్రెయిన్ దాడి చేసింది. భారతీయ కార్మికుడితో సహా నలుగురు మరణించారు. మరో ముగ్గురు భారతీయ కార్మికులు, మరి కొందరు గాయపడ్డారు. రష్యాలోని భారత రాయబార కార్యాలయం ఈ విషయాన్ని ధృవీకరించింది. దాడి జరిగిన ప్రదేశాన్ని అధికారులు సందర్శించారని, గాయపడిన కార్మికులను ఆసుపత్రిలో పరామర్శించినట్లు తెలిపింది. 'ప్రాణనష్టం పట్ల రాయబార కార్యాలయం సంతాపం వ్యక్తం చేస్తోంది. అధికారులతో కలిసి పనిచేస్తోంది' అని భారత రాయబార కార్యాలయం ఎక్స్ పోస్ట్‌లో పేర్కొంది. కాగా, ఆదివారం తెల్లవారుజామున రష్యాపై భారీ స్థాయిలో డ్రోన్ దాడులకు ఉక్రెయిన్ పాల్పడింది. రష్యా రాజధాని మాస్కోలోని కొన్ని ప్రాంతాలు, సమీప ప్రాంతాల్లో పేలుళ్లు సంభవించాయి.

# రైతు హామీలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే..

## ధాన్యం కొనుగోళ్లపై కేంద్ర మంత్రి ఫైర్..

: రాష్ట్ర ప్రభుత్వ హామీలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రైతుల విషయంలో ధాన్యం కొనుగోలు చేయలేని పరిస్థితి ఉందని విమర్శించారు. తాజాగా నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడారు. రుణమాఫీ విషయంలో చాలా మంది రైతులు బ్యాంకుల్లో డిఫల్టర్లుగా మారారని.. రైతులు అనేక ప్రాంతాల్లో రోడ్ల పైకి వచ్చి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఉందని ఆరోపించారు. రైతుల విషయంలో కేంద్ర ప్రభుత్వం అండగా ఉన్నా.. ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందుతుందో అర్థం కావడం లేదన్నారు.. ఖుూా హయాం కంటే ధాన్యం గిట్టుబాటు ధరను కేంద్రం పెంచిందని చెప్పారు. అయినా కూడా కొనుగోలు విషయంలో ఎందుకు విఫలం అవుతున్నారో తెలియడం లేదని.. మంత్రులు కౌంటర్ల ఇవ్వడం పైనే పనిచేస్తున్నారు తప్పా కొనుగోలు విషయంపై దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. మద్దతు ధర పెంచి బోనస్ ఇస్తామని అన్నారు.. ఆ తరువాత సన్న వడ్లకు మాత్రమే అన్నారని గుర్తు చేశారు. ఆరుగాలం పండించి తెచ్చి కళ్ళల్లో పెడితే కొనే దిక్కులేదని అసహనం వ్యక్తం చేశారు. బస్తాలు, సుతిలి దారం నుంచి అన్ని కేంద్రం అందిస్తుందని చెప్పారు. నిల్వ కేంద్రాల ఖర్చు కూడా కేంద్రమే ఇస్తుందన్నారు. అయినా కూడా కొనుగోలు ఎందుకు జరగడం లేదో ప్రభుత్వం చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.. "ప్రతి కేజీకి 40 రూపాయలు కేంద్రమే ఇస్తుంది. మళ్ళీ పేద ప్రజలకు కేంద్రం అవే బియ్యం రేషన్‌పై ఇస్తుంది. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ 5 కేజీల బియ్యం కేంద్రం ఇస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నామని చెబుతున్న సన్న బియ్యంలో కూడా 60 నుంచి 65 శాతం కేంద్ర ప్రభుత్వమే ఇస్తుంది.. ఇది నిజం కాదని చెప్పాగలరా..? ఉచితంగా ఒక్కొక్కరికీ 5 కేజీల బియ్యం ఇస్తున్న ఘనత మన కేంద్ర ప్రభుత్వందే. ప్రతీ రైతుకి పత్తి మీద లాభం కలిగేలా కేంద్రం చర్యలు చేపట్టింది. వడ్లతో పాటు పత్తి కూడా తెలంగాణాలో ఉత్పత్తి వస్తుందని ప్రధాని చెప్పారు. ఈ రెండు పంటల రైతులను ఆదుకోవడం ప్రభుత్వం బాధ్యత. ప్రతి చివరి కేజీ వరకు పత్తి కొనే బాధ్యత కేంద్రం తీసుకుంటుంది. రాష్ట్ర మంత్రులు ఒక్కొక్కరు ఒక్కో జిల్లాకు వెళ్ళండి. అక్కడ ఎందుకు కొనుగోలు జరగడం లేదు తెలుసుకోండి. కేవలం హైదరాబాద్ లో కూర్చొని ప్రెస్ మీట్ పెట్టడం కాదు. రైతుల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించండి. కేంద్ర ప్రభుత్వం అనేక విధాలుగా రైతులను ఆదుకుంటుంది. యూరియా 220 రూపాయలకు సబ్సిడీలో అందిస్తుంది. ఫసల్ భీమా యోజన ద్వారా దేశ రైతులకు అండగా నిలిచింది కేంద్రం. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతుల విషయంలో అండగా వ్యవహారించాలి." అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీశారు.



## సుప్రీంకోర్టుకు మరో 4 కొత్త పోస్టులు



సుప్రీంకోర్టులో కేసుల పెండింగ్‌ను దృష్టిలోఉంచుకుని వాటిని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లుకు అనుగుణంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధికారికంగా ఇవాళ ఆర్డినెన్స్‌ను జారీ చేశారు. మే 16 నాటి గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ కొత్త ఆర్డినెన్స్ ద్వారా సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య చట్టం, 1956లోని సెక్షన్ 2ను సవరించారు. ఇందులో ఉన్న '33' అనే పదాన్ని తొలగించి, ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు లేకపోవడంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 123 ప్రకారం లభించిన అత్యవసర అధికారాలను ఉపయోగించి రాష్ట్రపతి ఈ నిర్ణయం తీసుకున్నారు. మే 5న ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్ ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.

# బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలి: కేటీఆర్

హైదరాబాద్ మే 17 : "తప్పు చేసిన తన కొడుకును కేంద్ర మంత్రి బండి సంజయ్ తొమ్మిది రోజులు దాచిపెట్టారు. ఇలాంటి వ్యక్తులు పదవుల్లో కొనసాగడం తెలంగాణకే కాదు.. దేశానికీ అవమానకరం. పోక్సో కేసులో నిష్పాక్షిక విచారణ జరగాలంటే సంజయ్‌ను కేంద్ర మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి. 'బేటీ బచావో.. బేటీ పడావో..' నినాదాలకే పరిమితమైతే.. బాలికలకు న్యాయం జరగదన్న విషయం ప్రధాని మోదీ గుర్తుంచుకోవాలి.

వెంటనే సంజయ్ విషయంలో నిర్ణయం తీసుకోవాలి" అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రత్యేక సమగ్ర సవరణ(ఎ?సఐఆర్) నేపథ్యంలో 'నా బూత్ - నా భవిష్యత్తు' పేరిట ఎల్‌బీనగర్‌లోని ఓ కన్వెన్షన్ సెంటర్‌లో బీఆర్ఎస్ బూత్ స్థాయి ఏజెంట్ల శిక్షణ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలోనే మొదటిసారి ఓ కేంద్రమంత్రి కొడుకుపై లుకౌట్ నోటిసులు జారీ చేసే పరిస్థితి వచ్చిందన్నారు. ఆయన కొడుకు వల్ల ఓ బాలికకు అన్యాయం జరిగిందని, పైగా ఆమె తల్లిదండ్రులను కేంద్ర మంత్రి పిలిపించి బెదిరించారని ఆరోపించారు. ఇంత తీవ్రమైన కేసును సీఎం రేవంత్‌రెడ్డి నీరుగార్చే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. హనీ ట్రాప్ అని.. మీడియాను మనీ ట్రాప్‌లో పడేసి.. రేవంత్, సంజయ్ వార్తలు రాయకుండా కుట్ర చేశారని ఆరోపించారు. ఈ కేసులో బాధితురాలికి న్యాయం జరగకపోతే.. రేపు అఘాయిత్యం జరిగినా ఏ అమ్మాయి కూడా ముందుకు వచ్చి ఫిర్యాదు చేసే ధైర్యం చేయదన్నారు. కేంద్ర మంత్రి భయపెట్టినా.. బాలికకు తల్లి అండగా ఉందని, అదరకుండా, బెదరకుండా న్యాయం కోసం పోరాడుతుందని పేర్కొన్నారు. ఆ తల్లిదండ్రుల పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ, మహిళా నాయకత్వం అండగా ఉందన్నారు.





## 20 మందితో సతీశన్ క్యాబినెట్
## కేరళ సీఎంగా నేడు సతీశన్ ప్రమాణ స్వీకారం

తిరువనంతపురం, మే 17: కేరళ సీఎంగా సోమవారం ప్రమాణం చేయనున్న వీడీ సతీశన్ తన మంత్రివర్గ సభ్యుల పేర్లను వెల్లడించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. భాగస్వామ్య పక్షాలతో సంప్రదింపులు జరిపిన తర్వాత మంత్రివర్గంలోకి తీసుకునే వారి జాబితాను ఖరారు చేసినట్లు చెప్పారు. మొత్తం 20 మందితో మంత్రివర్గం ఏర్పాటు కానుండగా అందులో 14 మంది తొలిసారిగా బాధ్యతలు చేపట్టనున్నవారే కావడం గమనార్హం. మంత్రుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు ఎస్సీలు ఉండనున్నారు. సామాజిక, ప్రాంతీయ, మిత్రపక్షాల సమీకరణాలను పరిగణనలోకి తీసుకొని మంత్రులను ఎంపిక చేసినట్లు సతీశన్ వెల్లడించారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు రమేశ్ చెన్నితాల, మురళీధరన్, కేపీసీసీ చీఫ్ సన్నీ జోసెఫ్‌లను మంత్రివర్గంలోకి తీసుకున్నట్లు చెప్పారు. సీనియర్ ఎమ్మెల్యే తిరువంచూర్ రాధాకృష్ణన్‌ను స్పీకర్‌గా, షనిమోల్ ఉస్మాన్‌ను డిప్యూటీ స్పీకర్‌గా నియమించాలని యూడీఎఫ్ నిర్ణయించిందని వివరించారు. గతంలో మంత్రులుగా పనిచేసిన అనుభవం ఉన్న ఐయూఎంఎల్ సీనియర్ నాయకుడు పి.కె.కున్హాలికుట్టి, ఆర్ఎస్పీ నాయకుడు శిబు బాబీ జాన్, కేరళ కాంగ్రెస్ నాయకుడు మోన్స్ జోసెఫ్, కేరళ కాంగ్రెస్ (జాకోబ్)కు చెందిన అనూప్ జాకోబ్‌లకు మళ్లీ పదవులు దక్కాయి. కాంగ్రెస్ 63 సీట్లలోనే గెలిచినందున చాలా మంది ఆశావహులకు మంత్రివర్గంలో చోటు కల్పించలేకపోతున్నట్లు తెలిపారు.



## అభివృద్ధి నిధులకై మంత్రులను కలిసిన కాంగ్రెస్ నాయకులు



నిజామాబాద్ మే 17: ప్రజా దర్బార్ ప్రతినిధి: ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి మంత్రి ధనసరి అనసూయ సీతక్క ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను మరియు ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబును అభివృద్ధిలో భాగంగా కొత్త రోడ్ల నిర్మాణాలు, ఇతర అభివృద్ధికై నిధులు మంజూరు చేయాలని వినయ్ రెడ్డి మంత్రులకు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో రహణా సౌకర్యాల మెరుగుదలకు కొత్త రోడ్లు అవసరమని వివరించారు. వినయ్ రెడ్డి విజ్ఞప్తికి మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గడీల రాములు, ఉపాధ్యక్షులు వెల్మల్ గోపి, దయాకర్ రావు కాశీనాథ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల ఆరోగ్యం కోసం వెల్‌నెస్ కార్యక్రమం



హైదరాబాద్, మే 17 (ప్రజా దర్బార్) : టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ సంస్థ తన ఉద్యోగుల ఆరోగ్యం, ఫిట్‌నెస్ కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 21 రోజుల హెల్త్ ఛాలెంజ్ 'క్యాటథాన్' ముగింపు వేడుకలు నగరంలో సెయిలింగ్ అనెక్స్‌లో ఘనంగా నిర్వహించినట్లు టెంపెస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ తురాబ్ లక్డావాలా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవ స్ఫూర్తితో ప్రారంభమైన ఈ 'క్యాటథాన్' పోటీలలో టెంపెస్ట్ సంస్థకు చెందిన హైదరాబాద్, ముంబై, బెంగళూరు, పుణే శాఖల ఉద్యోగులు పాల్గొన్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఐఏఎస్, గౌరవ అతిథిగా యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఆఫ్ తెలంగాణ వైస్ ఛాన్సలర్ డా. కిషోర్ గోపినాథన్(పీహెచ్‌డీ) మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆఫీస్ సంస్కృతిలో భాగంగానే ఆరోగ్యం, ఫిట్‌నెస్‌కు కూడా ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో ముఖ్యమని చెప్పారు. ఈ ఛాలెంజ్‌లో మూడు వారాల పాటు అత్యధిక అడుగులు నడవాలనే లక్ష్యంతో ఒకరితో ఒకరు పోటీ పడి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన రేఖా ఓస్వాల్, ప్రసాద్ బి పవార్, అనంత కుండోజ్వార్ తదితరులకు అవార్డులు అందజేశారు.

## చలో హైదరాబాద్ మహాధర్నా కరపత్రాల విడుదల



రంగారెడ్డి బ్యూరో చీఫ్ 17 మే (ప్రజాదర్బార్):-చలో హైదరాబాద్ మహాధర్నా కరపత్రాల విడుదల కార్యక్రమం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ కి చెందిన ఎల్ హెచ్ పి ఎస్ తాలూకా అధ్యక్షుడు పాత్లావత్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో "చలో హైదరాబాద్ మహాధర్నా" కరపత్రాలను రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్ విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందర్ నాయక్, జిల్లా అధ్యక్షులు ఊమ్లా నాయక్, కార్యదర్శి మోహన్ ,యువజన అధ్యక్షుడు సంజు నాయక్ , కార్య నిర్వాహక అధ్యక్షుడు అయోధ్య శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే ఆరు మండలాల అధ్యక్షులు రాము నాయక్, బాబు నాయక్, సంతోష్ నాయక్, రాజు నాయక్, గోపాల్ నాయక్, రాంచరణ్ నాయక్ తదితర నాయకులు, కార్యకర్తలు మరియు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంబల్ నాయక్ మాట్లాడుతూ చలో హైదరాబాద్ మహాధర్నా కార్యక్రమానికి ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు హాజరై కార్యక్రమానికి విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

కొడిమ్యాల : /జగిత్యాల/ మే 16 (ప్రజా దర్బార్) మండల కేంద్రంలోని ఐకేపీ పీపీసీ కేంద్రాలను శనివారం అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. లతా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం కొనుగోలు ప్రక్రియ, నిల్వలు తదితర అంశాలను ఆమె పరిశీలించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం రవాణాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించిన ఆమె, లారీలు అందుబాటులో లేకపోతే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని సిబ్బందికి తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేష్, సర్పంచ్ జీవన్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యు ఎం సి ఏ ఫౌండేషన్ జీవన్‌దాన్ గ్రూప్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా సయ్యద్ సర్వర్ ఏకగ్రీవ ఎన్నిక

భద్రాద్రి కొత్తగూడెం మే 17 ప్రజా దర్బార్: యు ఎం సి ఏ ఫౌండేషన్ జీవన్‌దాన్ గ్రూప్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా సయ్యద్ సర్వర్ తిరిగి నియమితులయ్యారు. ఈ మేరకు ఫౌండేషన్ యాజమాన్యం అధికారిక ప్రకటన విడుదల చేసింది. తనపై నమ్మకంతో రెండోసారి ఈ బాధ్యతలను అప్పగించినందుకు ఫౌండేషన్ చైర్మన్ సునీల్ దత్ శర్మ కి సయ్యద్ సర్వర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కోఆర్డినేటర్ సయ్యద్ సర్వర్ మాట్లాడుతూ, ఈ విజయం మరియు గుర్తింపు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కోఆర్డినేటర్ల నిరంతర కృషి, పట్టుదలకు దక్కిన ప్రతిఫలమని కొనియాడారు. సంస్థ ద్వారా తెలంగాణలోని అన్ని జిల్లాల్లో సోషల్ మీడియా వేదికగా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన పలు సేవా కార్యక్రమాలను ఆయన గుర్తుచేశారు: పేద వితంతువులకు చీరల పంపిణీ కార్యక్రమం. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్లాస్టిక్ పై నిషేధంపై అవగాహన. ప్రజల కోసం ఫ్యామిలీ ప్రొటెక్షన్ కార్డ్స్, ప్రోడక్ట్ డిస్కౌంట్ కార్డ్స్ పంపిణీ. వాహనదారుల ప్రాణ రక్షణే ధ్యేయంగా హెల్మెట్ల పంపిణీ మరియు రోడ్డు సేఫ్టీపై చైతన్య సదస్సులు. జూన్ నుండి రాష్ట్రవ్యాప్త పర్యటనలు -- నూతన నియామకాలు,రాబోయే రోజుల్లో సంస్థను మరింత బలోపేతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సర్వర్ వెల్లడించారు. మే 20 ఆఖరి తేదీ: 'ఈచ్ వన్ టెన్ ఐడీస్' పూర్తి చేయడానికి మే 20వ తేదీని చివరి గడువుగా నిర్ణయించారు. జూన్ నెల నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో విస్తృతంగా పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా పంచాయతీ, మండల, మరియు జిల్లా స్థాయి కోఆర్డినేటర్ల నియామక ప్రక్రియను పూర్తి చేస్తారు. సబ్కా వికాస్ సబ్కా భారత్', సువిధ కేంద్రాల ప్రాధాన్యత, మరియు ఎన్జీవో ప్రాజెక్టులపై ప్రజల్లో




విస్తృత అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా తనకు సహకరిస్తున్న ఆంధ్రప్రదేశ్ సంస్థ అసోసియేషన్ సభ్యులకు, నేషనల్ లీడర్స్ రాజ్ పాటిల్ , మరియు సంతోష్ కుమార్ కి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో సంస్థకు సంబంధించిన మరిన్ని సరికొత్త ప్రాజెక్టులను ప్రజల్లోకి తీసుకువెళతామని చెప్పారు. యు ఎం సి ఏ ఫౌండేషన్ ప్రజల సంక్షేమం, భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తోంది. ప్రజలందరూ ఈ ఫౌండేషన్‌లో సభ్యులుగా చేరి, సంస్థ అందిస్తున్న ప్రయోజనాలను అందుకోవాలి. మీ యొక్క, మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇదొక సువర్ణ అవకాశం. రండి, భాగస్వాములు కండి!" అని సయ్యద్ సర్వర్ పిలుపునిచ్చారు.

# సూర్య దేవాలయం లో పాడ్యమి పర్వదిన సందర్భంగా ప్రత్యేకపల్లకి సేవ..

### స్వామి వారికి పంచామృత అభిషేకం, ముడుపు సమర్పణ ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ

జగిత్యాల,మే 17, (ప్రజాదర్బార్)జగిత్యాల పట్టణంలోని చింతకుంట సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య దనవంతరి దేవాలయం లోఆదివారం భానువాసరే వైశాఖ మాసం శుక్ల పక్షం పాడ్యమిపర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి అలయంలో ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం ఘనంగా నిర్వహించారు. ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ చేసారు. తదనంతరం విచ్చేసినటు వంటి భక్తులకు ఉచిత అమ్మత నిర్గుండి కశాయం వితరణ చేశారు తదుపరి సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు ఈ కార్యక్రమములోఫౌండర్



ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న,వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్సహాయ కోశాధికారి వడ్ల గట్ట గోపి , సహాయ కార్యదర్శి భారతాల రాజసాగర్, చెన్నూరి శ్రీధర్,ఎలిమెల్ల సత్యనారాయణ, వేముల రాజేష్,యాంసాని శంకరయ్య, నాగరాజు,భీంరావ్,అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పాటకు 30 గొర్రెలు మృతి కాపరిని పరామర్శించి 50,000 ఆర్థిక సాయం ప్రకటించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మే 17 (ప్రజా దర్బార్) నాగర్కర్నూల్ జిల్లా: కొల్లాపూర్ మండలం ఎనబెట్ల గ్రామ శివారులో శనివారం పిడుగుపాటుకు 30 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ ప్రమాదంలో గొర్రెల కాపరి త్రుటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. విషయం తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు వెంటనే స్పందించి, బాధిత గొర్రెల కాపరిని పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుని ఆయనను ఓదార్చారు. ప్రభుత్వం తరఫున పూర్తి అండగా ఉంటామని హామీ ఇస్తూ, తక్షణ సహాయం కింద రూ. 50 వేల నగదును అందజేశారు. అనంతరం మంత్రి జూపల్లి కొల్లాపూర్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల మార్కెట్ యార్డులో తడిసిన వరి ధాన్యం, మొక్కజొన్న రాశులను ఆయన నిశితంగా పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ఉన్న రైతులతో నేరుగా మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వర్షాల వల్ల ధాన్యం తడిసినప్పటికీ రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, జిల్లా అధికారుల పర్యవేక్షణలో తడిసిన ధాన్యాన్ని సైతం గోదాములకు తరలిస్తున్నామని మంత్రి వెల్లడించారు. రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ కొనుగోళ్ల



ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నారని మంత్రి తెలిపారు. ఈ ఏడాది రాష్ట్రంలో మొక్కజొన్న దిగుబడి ఊహించిన దానికంటే భారీగా పెరగడంతో గోదాములు సరిపోవడం లేదని చెప్పారు. ఈ సమస్యను అధిగమించడానికి కాటన్ గోదాములు, ప్రైవేట్ గోదాములతో పాటు అవసరమైన చోట ఫంక్షన్ హాళ్లను సైతం వినియోగించుకుని నిల్వ చేస్తున్నామని వివరించారు. ధాన్యం రవాణాకు లారీల కొరత లేకుండా జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకుంటోందన్నార

### బిఎస్పి మండల అధ్యక్షుడు గా

# పాయల మోహన్ రావు నియామకం



చర్ల మే 17 ప్రజా దర్బార్ చర్ల మండలం లోని సింగ సముద్రం గ్రామంలో బహుజన్ సమాజ్ పార్టీ మండల స్థాయి ముఖ్య నాయకుల సమావేశం భద్రాచలం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, చర్ల మండల ఇన్ చార్జ్ చెన్నం మోహన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దార్థ పూలే ,నియోజకవర్గ అధ్యక్షుడు కొప్పుల నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడు కొప్పుల నారాయణ చర్ల మండల కమిటీ ని నియమించడం జరిగింది. మండల అధ్యక్షులుగా పాయల మోహన్ రావు ఉపాధ్యక్షులుగా ధ్రువ నర్సింహా రావు, ప్రధాన కార్యదర్శి



చాపా భాస్కర్ రావు, కార్యదర్శి కాకా నర్సయ్య, కోశాధికారిగా పర్సిక చిన్నబ్బి లను నియమించడం జరిగింది..

అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా ఉపాధ్యక్షులు యాసం సిద్దార్థపూలే మాట్లాడుతూ చర్ల మండలంలో ఉన్న పోలింగ్ బూత్ లతో సెక్టార్ కమిటీలను, అలాగే పోలింగ్ బూత్ కమిటీ లను నిర్మాణం చేసి రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని తెలియజేసారు అదేవిధంగా బహుజన్ సమాజ్ పార్టీ సిద్ధాంత పరమైన క్యాడర్ క్యాంపు నిర్వహించుటకుకూడా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాల కోసం ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తడికల శివకుమార్, బొగ్గుల శ్రీరాములు. సోయం శ్రీమూర్తులు తదితరులు పాల్గొన్నారు

## సరస్వతి అంత్య పుష్కరాల వేళా.. దేవస్థానం బోర్డుపై నిర్లక్ష్యం




కాళేశ్వరం,మే17,ప్రజాదర్బార్:త్వరలో ప్రారంభంకానున్న సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానానికి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో దేవస్థానం ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన పేరుపలకను మరింత ఆకర్షణీయంగా, శుభ్రంగా తీర్చిదిద్దాలని భక్తులు కోరుతున్నారు. ప్రస్తుతం బోర్డుపై ఉన్న కొన్ని అక్షరాల అమరిక కొద్దిగా వంకరగా, పడిపోయినట్టుగా కనిపిస్తోందని, పుష్కరాల వంటి మహత్తర ఆధ్యాత్మిక వేడుకల ముందు వాటిని సరిచేస్తే ఆలయ సౌందర్యం మరింత మెరుగుపడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఆలయ మహిమను ప్రతిబింబించేలా ప్రవేశ ద్వారం, పేరుపలక, పరిసరాలను అందంగా అలంకరిస్తే దేవస్థానం ప్రతిష్ట మరింత పెరుగుతుందని వారు సూచిస్తున్నారు. దేవాదాయ శాఖ అధికారులు సానుకూలంగా స్పందించి అవసరమైన మార్పులు చేపడతారని భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## అఖిలభారత యాదవ మాహాసభ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులుగా కుమార్ యాదవ్ ను నియమించిన జెకె శేఖర్ యాదవ్,



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మే, 17, జగద్గిరిగుట్ట బ్రమరాంబిక కేతమ్మ మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో అఖిలభారత యాదవ మహాసభ జనరల్ సెక్రెటరీ మరియు మేడ్చల్ జిల్లా ఇంచార్జి జెకె శేఖర్ యాదవ్ వల్లపు కుమార్ యాదవ్ ని మేడ్చల్ జిల్లా అఖిలభారత యాదవ మహాసభ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులుగా, జి శ్రీనివాస్ యాదవ్ ను 125 డివిజన్ అధ్యక్షులుగా నియమించారు ఈ సందర్భంగా శేఖర్ యాదవ్ మాట్లాడుతూ సంఘంలో కష్టపడ్డ వారికి సంఘంలో అవకాశాలుంటాయి సంఘం ఎదుగుదల కోసం కష్టపడి పని చేసి సంఘాన్ని అభివృద్ధి పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో. మల్లికార్జున ఆలయం అధ్యక్షులు గండిరాజు యాదవ్ , లేలిన్ నగర్ బస్తి అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, ఆంజనేయులు సాయి శ్రీకాంత్ నాగరాజు ఐలేష్ గట్టయ్య రాకేష్ కుమార్ యాదవ్ వీరయ్య. యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు,

## సిరిసిల్లలో కొనసాగుతున్న జనాభా లెక్కలు--2026 హౌస్ సెన్సస్ కార్యక్రమం

రాజన్న సిరిసిల్ల, మే 17, ప్రజాదర్బార్ ప్రతినిధి,: జనాభా లెక్కలు--2026 కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల పట్టణంలో కొనసాగుతున్న తొలి దఫా హౌస్ సెన్సస్ ప్రక్రియలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు ఇంటింటికీ వెళ్లి కుటుంబ వివరాలను నమోదు చేస్తున్నారు. ఈ సందర్భంగా సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి గారి నివాసాన్ని సందర్శించి కుటుంబ వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గారు మాట్లాడుతూ, దేశ ప్రణాళికా రూపకల్పన, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు మరియు ప్రజల అవసరాల అంచనాకు జనాభా లెక్కలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. తొలి దఫాలో గృహ గణన జరుగుతుందని ఇందులో 34 రకాల ప్రశ్నలు ఉంటాయని, రెండవ దఫా లో జనాభా గణన ఉంటుందని. జనాభా లెక్కల సిబ్బంది అడిగే వివరాలను ఎలాంటి సందేహాలు లేకుండా నిజాయితీగా తెలియజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సూపర్వైజర్ కూతురు కర్ణాకర్ రెడ్డి, ఎన్యూమరేటర్ పర్మాల రవీందర్ గార్లు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ సహకారం

వెల్దండ: మే 17 (ప్రజాదర్బార్ )మండల పరిధిలోని బండోనీ పెల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ శ్రీశ్రీ దేనా దాదా నాయక్ ఆలయం అభివృద్ధి కోసం కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్ 2 00016 రూపాయలు దేవాలయ అభివృద్ధి కోసం ఆర్థిక సాయం అందజేశారు సంజీవ్ యాదవ్ ఉన్నతమైన పదవులు పొందాలని వాళ్లు అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శంకర్ నాయక్ దేశియ్య నాయక్ రఘు నాయక్ దుది యా నాయక్ తదితరులు పాల్గొన్నారు



# నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తా..
# ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు..

## అక్కేపల్లి చెరువును పరిశీలించిన మంత్రి అడ్లూరి..



ప్రజాదర్బార్,కరీంనగర్/జగిత్యాల : ధర్మపురి నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగనీరు అందించడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, ఇందులో భాగంగా నియోజకవర్గంలోని పెండింగ్ ప్రాజెక్టులను ఏడాదిలోపు పూర్తి చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆదివారం ధర్మపురి మండలం లోని అక్కేపల్లి చెరువును మంత్రి లక్ష్మణ్ కుమార్ ఇరిగేషన్ అధికారులతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కాగితాలకే పరిమితమైన అక్కేపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతో పాటు రోల్లవాగు ప్రాజెక్టు, వెల్గటూర్ ఎత్తిపోతల పథకం, పత్తిపాక రిజర్వాయర్ పనులను పూర్తి చేస్తామని మంత్రి అడ్లూరి వెల్లడించారు. అక్కెపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ తో పాటు నియోజకవర్గంలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని కలవడం జరిగిందని, ఇందుకు సంబంధించిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిధులు విడుదల చేయాలని ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారిని కలవడం జరిగిందని మంత్రి వివరించారు. ఏడాదిలోపు పెండింగ్ ప్రాజెక్టు పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు మంత్రి వివరించారు. అక్కేపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నిర్వహించే ఏజెన్సీ పనిచేయకపోవడంతో వారి స్థానంలో కొత్త ఏజెన్సీకి అవకాశం కల్పించినట్లు మంత్రి వివరించారు. అక్క పెల్లి రిజర్వాయర్ పనులు త్వరలోనే ప్రారంభించి రైతుల సూచనలు మేరకు నియోజకవర్గంలోని 5వేల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో రోల్ల వాగు ప్రాజెక్టుకు అటవీ శాఖ అనుమతి లేకుండానే పనులు ప్రారంభించారని మంత్రి ఆరోపించారు. ప్రాజెక్టు అంచనాలు పెంచి రైతులకు ఒక ఎకరానికి సైతం నీళ్లు ఇవ్వలేదని మంత్రి అన్నారు. రోళ్ళ వాగు ప్రాజెక్టు అటవీ శాఖ అనుమతులు సాధించి ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. వచ్చే గోదావరి పుష్కరాలకు ప్రభుత్వం మొదటి విడతగా రూ. 118 కోట్లు విడుదల చేసిందని ఇందుకు సంబంధించిన పనుల టెండర్లు త్వరలోనే పూర్తి అవుతాయని మంత్రి తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు సమన్వయం చేసుకొని పుష్కరాల పనులు పూర్తి చేయాలని మంత్రి అధికారులకు స్థానిక ప్రజాప్రతినిధులకు సూచించారు.

# రామారెడ్డి మండలంలో బెల్ట్ షాపుల బాగోతం..
# గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలపై పెరుగుతున్న ఆగ్రహం




రామారెడ్డి, 16 మే, ( ప్రజాదర్బార్ ) రామారెడ్డి మండలంలో బెల్ట్ షాపుల వ్యవహారం మరోసారి స్థానికంగా చర్చనీయాంశమైంది. గ్రామాల పరిధిలో అక్రమంగా మద్యం విక్రయాలు జోరు గా సాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నా యి. ప్రధాన మద్యం దుకాణాలకు అనుబంధంగా కొన్ని బెల్ట్ షాపులు నడుస్తున్నా యన్న సమాచారం బయటకు రావడంతో ప్రజల్లో అసహనం వ్యక్తమ వుతోంది. గ్రామాల్లోని కొన్ని వీధులు, జనసంచారం గుడులు, బడులు, అధికారుల పరిసరాల దగ్గర ఎక్కువగా ఉండే ప్రాంతాలు, రహస్యంగా సాగుతు న్న విక్రయ కేంద్రాలుగా మారుతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా సాయంత్రం తర్వాత ఈ విక్రయాలు మరింత పెరుగుతున్నా యని, రాత్రి వేళల్లో యథేచ్ఛగా మద్యం అమ్మ కాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. దీనివల్ల గ్రామీణ వాతావరణం దెబ్బతింటోందని, యువతపై ప్రతికూల ప్రభావం పడుతోందని పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మద్యం దుకాణాల నిర్వాహకులు నిబంధనలను పక్కనపెట్టి పరోక్షంగా బెల్ట్ షావు లను ప్రోత్సహిస్తున్నారన్న అనుమానాలూ తెరపైకి వస్తున్నాయి. చిన్నచిన్న దుకాణాలు, హోటళ్లు, ఇతర వాణిజ్య ప్రదేశాల వద్ద మద్యం సరఫరా సాగుతోందని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ వ్యవహారంపై ఎక్సైజ్ శాఖ నిరంతర తనిఖీలు నిర్వహించకపోవడమే కారణమని స్థానికులు విమర్శిస్తున్నారు.ఇక మద్యం విక్రయాల కారణంగా కొన్ని చోట్ల గొడవలు, కుటుంబ కలహాలు, రహదా రులపై అసాంఘిక కార్యకలాపాలు పెరుగుతు న్నాయన్న అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. మహిళలు, విద్యార్థులు, వృద్ధులు ఈ పరిస్థితి వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ ప్రజలు చెబుతున్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఇలాంటి విక్రయాలు సాగడం తీవ్ర ఆందోళనకు దారితీ స్తోందని పేర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ మద్యం విక్రయాలకు అడ్డుకట్ట వేయక పోతే గ్రామాల్లో శాంతి భద్రతల సమస్యలు మరింత పెరిగే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. మండల వ్యాప్తంగా నిఘా పెంచి, మూలాల్లోనే ఈ వ్యవ హారాన్ని అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# సిరిసిల్లలో ఐఐహెచ్‌టీ టెక్స్టైల్ కోర్స్ అవగాహన సదస్సు



సిరిసిల్ల టౌన్, మే 17, ప్రజాదర్బార్ : సిరిసిల్ల పట్టణంలోని వెంకంపేట ప్రాంతంలో ఆదివారం ఉదయం 11 గంటలకు ఐఐహెచ్‌టీ టెక్స్టైల్ కోర్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దినపత్రికల ఏజెన్సీ ఫెడరేషన్ అధ్యక్షులు ఎల్లె రాజేంద్రప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మంచి భవిష్యత్తుకు టెక్స్టైల్ కోర్స్ ఒక సువర్ణావకాశమని, ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఈ కోర్సులో చేరాలని కోరారు. చేనేత కళను కాపాడటంలో టెక్స్టైల్ విద్య ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. భారతదేశ ఆర్థికాభివృద్ధిలో టెక్స్టైల్ రంగం కీలకపాత్ర పోషిస్తోందని, ఈ రంగంలో విస్తృతమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కోర్స్ చదివే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2,500, కేంద్ర ప్రభుత్వం రూ.5,000 స్కాలర్‌షిప్ అందజేస్తోందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఇప్పటివరకు 26 మంది విద్యార్థులు దరఖాస్తులు సమర్పించినట్లు తెలిపారు. జూన్ 2వ తేదీ వరకు మాత్రమే దరఖాస్తుల గడువు ఉందని, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆసక్తి ఉన్న విద్యార్థులు టెక్స్టైల్ కోర్స్ చదవడానికి ముందుకు రావాలని ఎల్లె రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ ఆంజనేయులు, శివరాత్రి నరేందర్, ఈనాడు ప్రసాద్, వేముల శివ గణేష్, వేముల అక్షర, చైతన్య మెడికల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల నిర్మాణం
# మాదిగలు విద్యకు ప్రాధాన్యత నివ్వాలి



## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ

వికారాబాద్ జిల్లాప్రతినిధి, మే17(ప్రజాదర్బార్) జిల్లాలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల నిర్మాణం చేపడుతామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ అన్నారు.ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కోడిగంటి మల్లికార్జున్ మాదిగ అధ్యక్షతన జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ హాజరయ్యారు.అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కోడిగంటి మల్లికార్జున్ మాదిగ మాట్లాడుతూ.... జులై 7నాటికి వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల, గ్రామ కమిటీలు పటిష్టంగా నిర్మించాలన్నారు.అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మెలు పర్మినెంట్ గా నిర్మించాలని,రేపటి నుంచి జూలై 5వరకు అన్ని మండలాల ఇంచార్జీలు ఆ మండల పరిధిలోని అన్ని గ్రామాలకు గో టు విలేజ్ అనే కార్యాచరణతో నిత్యం గ్రామాల్లో మాదిగలతో మమేకం అవ్వాలని తెలిపారు. ముఖ్యంగా మాదిగ యువత విద్యపై ప్రత్యేక శ్రద్ధ ఉంచేలా వారికి స్ఫూర్తిని నింపాలని తెలియజేశారు.జులై 7నాటికి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కమిటీలు పటిష్టంగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాదిగ, జిల్లా ఉప అధ్యక్షులు బి,కృష్ణ మాదిగ, జింగుర్తి నర్సింలు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ, జిల్లా కార్యదర్శి మహేందర్ మాదిగ, పూడూరు మండల అధ్యక్షుడు యేసు మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు రవి మాదిగ, బంటారం మండలం ఇంచార్జి భరత్ మాదిగ, బాలరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఉన్నారు.

# మనోవిజ్ఞాన రంగంలో శ్రీకాంత్ మజ్జిగ సంచలన ముద్ర!




ప్రజా గొంతుక న్యూస్ మే 17/ భద్రాద్రి కొత్తగూడెం లక్ష్యాన్ని ముద్దాడాలనే సంకల్పం ఉండాలే కానీ, పుట్టిన ఊరు ప్రగతికి అడ్డంకి కాదని నిరూపించారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీకి చెందిన మనోవిజ్ఞాన నిపుణుడు శ్రీకాంత్ మజ్జిగ. నాడు బొగ్గుగనుల ఇలాకాలోని ఓ చిన్న గ్రామంలో సాధారణంగా మొదలైన ఆయన ప్రయాణం.. నేడు ఖండంతరాలు దాటి అంతర్జాతీయ స్థాయిలో మానసిక ఆరోగ్య రంగంలో సరికొత్త మైలురాళ్లను అధిగమిస్తూ స్థానిక ప్రజలకు గర్వకారణంగా నిలుస్తోంది. ప్రస్తుతం సుజాతనగర్ మండలం గరీబ్‌పేట పంచాయతీ లక్ష్మంపురానికి చెందిన శ్రీకాంత్, హైదరాబాద్ (చింతల్) కేంద్రంగా దేశ విదేశాల ప్రజలకు మానసిక స్థైర్యాన్ని అందిస్తూ అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ దశాబ్ది పురస్కారాల జోడు ఇటీవల హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా నిర్వహించిన టిపిఏ డిసినరీ అవార్డ్స్ గాల -- 2026" వేడుకల్లో శ్రీకాంత్ మజ్జిగ తన ప్రతిభకు గాను డబుల్ ధమాకా సాధించారు. మనోవిజ్ఞాన శాస్త్రం, మానసిక ఆరోగ్య అవగాహన రంగాల్లో గత పదేళ్లుగా ఆయన అందిస్తున్న నిరుపమాన సేవలకు, వృత్తిపరమైన అంకితభావానికి గుర్తింపుగా ప్రతిష్టాత్మక (దశాబ్దపు సేవా పురస్కారం)లి మరియు మైండ్ మెరిట్ అవార్డ లను కైవసం చేసుకున్నారు. హర్యానా రాష్ట్ర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా ఈ అత్యున్నత అవార్డులను అందుకోవడం విశేషం. ఖండంతరాలు దాటిన కౌన్సెలింగ్ 'మంత్రం' శ్రీకాంత్ మజ్జిగ గత పదేళ్లుగా సీనియర్ కౌన్సెలింగ్ సైకాలజిస్టుగా, సైకోథెరపిస్టుగా, ఫ్యామిలీ కౌన్సెలర్‌గా, లైఫ్ స్కిల్స్ ట్రైనర్‌గా అపార అనుభవాన్ని గడించారు. ముఖ్యంగా విద్యావ్యవస్థలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న తీవ్ర ఒత్తిడి, భావోద్వేగ సమస్యలు, ప్రవర్తనా లోపాలకు శాస్త్రీయమైన, ఆచరణాత్మక పరిష్కారాలను చూపుతూ ఎందరికో కొత్త జీవితాన్ని ప్రసాదించారు. కేవలం భారతదేశానికే పరిమితం కాకుండా.. అమెరికా, యూకే, కెనడా, ఆస్ట్రేలియా, మిడిల్ ఈస్ట్ (మధ్యప్రాచ్య) దేశాల ప్రజలకు కూడా ఆన్‌లైన్ ద్వారా విశిష్ట కౌన్సెలింగ్ సేవలు అందిస్తూ గ్లోబల్ సైకాలజిస్ట్‌గా ఎదిగారు. భిన్న సంస్కృతులకు చెందిన క్లయింట్లతో సులభంగా మమేకమవ్వడం ఆయన ప్రత్యేకత. నిమ్హాన్స్ శిక్షణ.. గౌరవ డాక్టరేట్ శ్రీకాంత్ విద్యాభ్యాసం సైతం అత్యున్నత ప్రమాణాలతో సాగింది. ఎం.ఎస్సి సైకాలజీతో పాటు కౌన్సెలింగ్ అండ్ రిహాబిలిటేషన్ సైకాలజీలో ప్రత్యేక డిప్లొమాలు చేశారు. స్పెషల్ ఎడ్యుకేషన్‌లో బి.ఎడ్ పూర్తి చేసిన ఆయన, దేశంలోనే ప్రతిష్టాత్మకమైన 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్'( ఎన్ ఐ ఎం హెచ్ ఏ ఎన్ ఎస్) లో ప్రత్యేక శిక్షణ పొందారు. మానసిక ఆరోగ్య రంగానికి ఆయన చేసిన నిరంతర కృషిని గుర్తిస్తూ ప్రతిష్టాత్మక సంస్థ 'గౌరవ డాక్టరేట్' సైతం ప్రకటించింది. రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆర్.సి.ఐ లో గౌరవ సభ్యుడిగా ఉన్న ఆయన, గతంలోనే " బెస్ట్ ఫిజియాల్సిస్ట్ అవార్డు 2023", " ఫిజియాలజిస్ట్ అవార్డు2024 " వంటి పలు జాతీయ అవార్డులను గెలుచుకున్నారు. యువతకు స్ఫూర్తిప్రదాతగా.. నేడు గ్లోబల్ లీడర్‌గా ఎదిగిన శ్రీకాంత్ మజ్జిగ ప్రయాణం నేటి యువతకు గొప్ప స్ఫూర్తిదాయకమని రుద్రంపూర్, కొత్తగూడెం ప్రాంతాల ప్రజాప్రతినిధులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనల వర్షం కురిపిస్తున్నారు.

# దేశాన్ని పాలించడం చేతకాకుంటే దిగిపో మోడీ

## పెంచిన పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలనీ సిపిఐ మండల కార్యదర్శి శ్రీ రామదాసు కనుక చారి డిమాండ్ చేశారు




డిండి మండలం ప్రజా దర్బార్ మే 17శనివారంనాడు దిండి మండల కేంద్రంలో నిర్వహించినటువంటి నిరసన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తున్న సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల్లో ఎలక్షన్స్ కంటే ముందు మన దేశంలో ఎలాంటి పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ కొరతలేదని ప్రచారాలలో హంగు ఆర్భాటాలు చేసి ప్రసంగాలలో చెప్పిన ప్రధానమంత్రి మోడీ ఎలక్షన్స్ అయిపోయిన కొన్ని రోజులకే పెట్రోల్ డీజిల్ పైన మూడు రూపాయలు పెంచడం వంట గ్యాస్ 1100 చేయడం దేశంలోని ప్రజలందరినీ మోసం చేయడమే అని ఈ పెంచిన పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరల వల్ల సామాన్యుడిపైన పెను భారం పడుతుందని ఈ అధిక భారం వల్ల సామాన్యుడు ఏది కొనలేని పరిస్థితి ఏర్పడగానీ దేశాన్ని అంధకారంలోకి నెడుతున్న మోడీని గద్దె దించాలని తక్షణమే పెంచిన పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరల్లో తగ్గించాలని భారత కమ్యూనిస్టు పార్టీ డిండి మండల సమితి పక్షాన డిమాండ్ చేస్తున్నామని వారు అన్నారు.లేనియెడల భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ డిండి మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్,ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వలు,సిపిఐ మండలం కార్యవర్గ సభ్యులు కేశవులు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్,ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్,ఏఐటీయూసీ మండలం అధ్యక్షులు భూషిపాక లింగమయ్య సిపిఐ గోనకొల్ గ్రామశాఖ కార్యదర్శి రాగం వెంకటేశ్వర్లు,తవక్లాపూర్ గ్రామశాఖ కార్యదర్శి వంకేశ్వరం చక్రి,భూషిపాక గోవర్ధన్,కామెపల్లి ప్రవీణ్,నూనె నాగరాజు,భూషిపాక గంగయ్య వేముల లింగస్వామి,విభూది లక్ష్మయ్య,గోవు వెంకటయ్య, నూనె నిరంజన్,ఎడ్ల శ్రీను,కాంపల్లి లింగయ్య,విభూది కంటప్ప,విభూది నిరంజన్,ఆర్కపల్లి దేవయ్య,కళ్లెం అగ్గిరాములు,వేముల కుమార్,గాజుల శ్రీను,తాటికొండ దామోదర్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ పల్టీ.. డ్రైవర్‌కు తీవ్ర గాయాలు



ఎల్లారెడ్డిపేట, మే 17, ప్రజాదర్బార్ : ఎల్లారెడ్డిపేట మండలం పదిర చిట్టివాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ శుక్రవారం అర్ధరాత్రి పల్టీ కొట్టిన ఘటనలో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. ట్రాక్టర్‌కు చెందిన ఇసుక ట్రాలీ డ్రైవర్‌పై బోల్తాపడడంతో అతడు ఇసుకలో ఇరుక్కుపోయి ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడు. స్థానికుల వివరాల ప్రకారం.. టీజీ 23 టీ 1573, 1574 నంబర్ల గల ట్రాక్టర్ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తూ సిరిసిల్ల-- కామారెడ్డి ప్రధాన రహదారిపై పెద్దమ్మ గుడి వైపు వెళ్తుండగా, శ్రీకాంత్ రెడ్డి పశువుల షెడ్ సమీపంలో అదుపుతప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్‌పై ఇసుకతో నిండిన ట్రాలీ పడింది. అక్కడే ఉన్న గ్రామస్తులు వెంటనే స్పందించి ఇసుకలో ఇరుక్కున్న డ్రైవర్‌ను బయటకు తీశారు. ప్రమాదంలో అతడి కాలు విరగడంతో పాటు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అనంతరం అతడిని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అశ్విని ఆసుపత్రికి తరలించగా, వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై గ్రామస్తులు తహసీల్దార్ సుజాత, ఎస్సై రాహుల్ రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విచ్చలవిడిగా కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణా పదిర చిట్టివాగు, మానేరు వాగు, రాగట్లపల్లి, నారాయణపురం, సింగారం, బండలింగంపల్లి ప్రాంతాల్లో రాత్రి వేళల్లో అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా కొనసాగుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారుల అండదండలతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఈ అక్రమ దందా యథేచ్ఛగా సాగుతోందని విమర్శించారు. శుక్రవారం జరిగిన ఈ ప్రమాదం అక్రమ ఇసుక రవాణాకు నిదర్శనమని పేర్కొంటూ, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, మైనింగ్ అధికారులు వెంటనే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మోడీ బంగ్లాస్ నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నిక : బొంతు శ్రీదేవి యాదవ్



– నాచారం, 17 మే (ప్రజాదర్బార్ ) చర్లపల్లి డివిజన్ పరిధిలోని మోడీ బంగ్లాస్ లో చెన్నం గోపి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కాలనీ సభ్యులు ఈరోజు బొంతు రామ్మోహన్ ,బొంతు శ్రీదేవి యాదవ్ ల స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసారు. నూతనంగా ఎన్నికైన సభ్యులను బొంతు దంపతులు సన్మానించి వారికి అన్ని విధాలుగా తమ సహకారాలు ఉంటాయని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ చెన్నం గోపి,సెక్రటరీ హరి కృష్ణ,ప్రభు గౌడ్ ట్రెజరర్ శ్రీనివాస్,ప్రసాద్, సునీల్ కుమార్,రమేష్ చంద,రమణ రెడ్డి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దూరు ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై బిజ్జా శ్రీనివాసులు




మద్దూర్, మండల్ మే 17 ప్రజా దర్బార్ నారాయణపేట జిల్లా పోలీసు విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఎస్సై బిజ్జా శ్రీనివాసులు మద్దూరు పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ (స్టేషన్ హౌస్ ఆఫీసర్)గా శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు మద్దూరు ఎస్సైగా పనిచేసిన విజయ్ కుమార్ నారాయణపేట జిల్లా వి ఆర్ ఎ, కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై బిజ్జా శ్రీనివాసులు మాట్లాడుతూ, మద్దూరు మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ స్నేహపూర్వక పోలీసింగ్ అమలు చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి సమస్యలైనా నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి తెలియజేయాలని సూచించారు. గ్రామాల్లో అక్రమ కార్యకలాపాలు, మత్తు పదార్థాల వినియోగం, పేకాట, గంజాయి రవాణా, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని తెలిపారు. మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, యువత చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. మద్దూరు మండల ప్రజల సహకారంతో శాంతియుత వాతావరణం కొనసాగించేలా కృషి చేస్తామని ఎస్సై తెలిపారు.

## విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం బాధాకరం

జగిత్యాల ప్రతినిధి మే 16 (ప్రజా దర్బార్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు సంబంధించిన కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఒక్క శ్రమజీవులు అయినటువంటి విశ్వబ్రాహ్మణుల కమ్మరి వడ్రంగి కంచరి శిల్పి స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని ఈ రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణులు ఈ రాష్ట్ర ప్రజలు కారా అని వారి యొక్క బాధలు ప్రభుత్వానికి అవసరం లేదా అని విశ్వబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి బాపూజీ అన్నారు కార్పొరేట్ సంస్థల పుణ్యమా అని రికార్డ్ ఒక్కడితే గాని డొక్కాడని పరిస్థితిలో ఉన్నారని ఎందరో విశ్వబ్రాహ్మణులు ఆకలి చావులు ఆత్మహత్యలకు బలవుతున్నారని విషయం ప్రభుత్వానికి తెలియదా వీరిని ఆదుకావలసిన బాధ్యత ప్రభుత్వంపై దాదాపుగా 15000 మంది విశ్వబ్రాహ్మణ ఓటర్లు ఉన్నారని వీరిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని అందులో భాగంగానే విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి విశ్వబ్రాహ్మణులు ఆదుకోవాలని అందే మారుతి బాపూజీ డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణులు అందరూ పెద్ద ఎత్తున ఉద్యమిస్తారని హెచ్చరించారు

# ప్రారంభమైన అధిక జ్యేష్ఠ మాసం

# ఒక నెలపాటు శుభ మూర్తాలకు బ్రేక్



జగిత్యాల, మే 17, (ప్రజ్ఞదర్బార్) భారతీయ కాలమానం ప్రకారం ప్రతి మూడేళ్లకు ఒకసారి వచ్చే ఈ 'అధిక మాసం' ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టమైనది. ఈ మాసానికి "పురుషోత్తమ మాసం" అని కూడా పేరు. సాధారణ మాసాల కంటే ఈ నెలలో చేసే దైవ కార్యాలకు అనంతమైన ఫలితం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఈ మాసంలో దానధర్మాలు శక్తి కొలది అన్నదానం, వస్త్రదానం లేదా పేదలకు సహాయం చేయడం శుభప్రదం. అలాగే ఈ మాసంలో జపాలు , పూజలు విష్ణు సహస్రనామ పారాయణ, "ఓం నమో భగవతే వాసుదేవాయ" మంత్రం జపించడం విశేష ఫలితాన్నిస్తుంది. ఈ మాసంలోదీపారాధన చాలా ముఖ్యమైనది సాయంత్రం వేళ తులసి కోట వద్ద లేదా దేవాలయంలో దీపారాధన చేయడం వల్ల లక్ష్మీ కటాక్షం కలుగుతుంది అని భక్తుల విశ్వాసం. ఈ అధికమాసంలోనదీ స్నానం చాలా మంచిది సాధ్యమైనంత వరకు పుణ్యనదులలో స్నానం ఆచరించడం వల్ల పాప విముక్తి కలుగు తుంది. అని పూర్వీకులు అంటుండేవారు ఈ అధిక మాసంలో నిషేధించబడిన పనులు గురించి తెలుసుకుంటే వర్జ్యములు అధిక మాసంలో శుభ కార్యాలకు విరామం ఇవ్వాలని శాస్త్రం చెబుతోంది. వివాహాలు, గృహప్రవేశాలు చేయకూడదు. కొత్తవ్యాపారాలుప్రారంభిం చకూడదు. ఉపనయనాలు, నామకరణాలు వంటి శోభన కార్యాలు నిషిద్ధం. ఆస్తులు కొనడం లేదా కొత్త బాధ్యతలు చేపట్టడం వాయిదా వేసుకోవడం ఉత్తమం. ఈ మాసంలో దైవ ప్రార్థనలకు, నిత్య పూజ లకు ఎలాంటి ఆటంకం లేదు. ఎంత ఎక్కువ భక్తితో గడిపితే అంత పుణ్యం లభిస్తుంది. 2026 మే 17 ఆదివారం నుండి అధిక జ్యేష్ఠ మాసం ప్రారంభం అయిన దృష్ట్యా పండితులు శ్రీ అరుట్ల పూర్ణచంద్ర చార్యులు క్రింది విధంగా వివరిస్తూ ఈ అధిక జ్యేష్ఠ మాసం బ్రహ్మదేవునికి ప్రీతికరమైన మాసం ఈ మాసంలో తనని ఆరాధించిన వారిని బ్రహ్మదేవుడు సులభంగా అనుగ్రహిస్తాడని. బ్రహ్మదేవుడి ప్రతిమను గోధుమ పిండితో తయారు చేసుకుని ఈ నెల రోజుల పాటు పూజించడం వలన విశేషమైన ఫలితాలను పొందవచ్చుని. ఈ మాసంలో చేసే విష్ణుసహస్రనామ పారాయణం అనంత ఫలాన్నిస్తుంది. అలాగే నీళ్ళను దానం చేయడం వలన చాలా ఉత్తమమైన ఫలితాలు దక్కుతాయి. జ్యేష్ఠ శుద్ధ తదియనాడు రంభా తృతీయగా జరుపుకుంటారు. ఈ రోజున ప్రత్యేకంగా పార్వతి దేవిని పూజించడమే కాదు, దానాలకు శుభకాలం. ముఖ్యంగా అన్న దానం చేయడం ఉత్తమం. జ్యేష్ఠశుద్ధ దశమిని దశపాపహర దశమి అంటారు. అంటే పది రకాలను పాపాలను పోగొట్టే దశమి అని అర్థం. పాపాలను హరించే శక్తి కలిగిన దశమి రోజున గంగా స్నానం, లేదా ఏదైనా నదిలో పదిసార్లు మునకేస్తే మంచి ఫలితాన్నిస్తుంది. ఈ మాసం శుక్లపక్ష పాడ్యమి మొదలు దశమి వరకు అంటే తొలి పదిరోజులూ కాశీలోని దశాశ్వమేధఘాట్ లో బ్రాహ్మీ ముహూర్తంలోనే నిద్రలేచి కాలకృత్యాలను తీర్చుకుని గంగానదిలో స్నానం చేయడంతో పాటు గంగానదిని పూజించాలి.

అందుకు వీలుకాని వారు సమీపంలోని నది గానీ, లేదా ఇంటిలో గానీ గంగానదిని స్మరిస్తూ స్నానం చేయాలి. నల్ల నువ్వులు, నెయ్యి, పేలాలు, బెల్లం నదిలో వేయాలి. ఈ రోజున ఇష్ట దైవాన్ని పూజించి ఆలయాల సందర్శిస్తే శుభం జరుగుతుంది. జ్యేష్ఠ శుద్ధ ఏకాదశినే నిర్జల 'మతత్రయ' ఏకాదశి అనే పేరుతోనూ పిలుస్తారు. ఏకాదశి వ్రతాన్ని ఆచరించి పెసరపప్పు, పాయసం, పానకం, నెయ్యి, గొడుగు పేదవారికి దానం చేయాలని శాస్త్రాలు తెలియజేస్తున్నాయి. నిర్జల ఏకాదశి వ్రతాన్ని ఆచరిస్తే 12 ఏకాదశులను ఆచరించిన ఫలితం దక్కుతుంది. జ్యేష్ఠ శుద్ధ ద్వాదశిని దశహరా అంటారు. ఇది దుర్దశలను పోగొట్టగలిగే శక్తి కలిగిన తిథి. ఈరోజు నది స్నానాలు చేయాలి. అలాంటి అవకాశంలేనప్పుడు ఇంట్లో స్నానమాచరించే సమయంలో గంగా దేవిని స్మరించడం ఉత్తమం. జ్యేష్ఠ పూర్ణిమను మహాజ్యేష్ఠి అంటారు. ఈ రోజున తిలలు దానం చేసిన వారికి అశ్వమేధయాగం చేసిన ఫలితం లభిస్తుంది. జ్యేష్ఠ నక్షత్రంతో కూడిన జ్యేష్ఠ మాసంలో గొడుగు, చెప్పులను అనాథలకు, నిర్భాగ్యులకు దానం చేసిన వారికి ఉత్తమగతులతో పాటు ఐశ్వర్యం ప్రాప్తిస్తాయని విష్ణు పురాణం తెలిపింది. వామన ప్రీతికి విసనకర్ర, జల కలశం, మంచి గంధం దానం చేయాలి. ఈ పౌర్ణమినే ఏరువాక పున్నమి పేరుతో జరుపుకుంటారు. ఇది రైతుల పండుగ.. ఎద్దులను అలంకరించి పొంగలి పెట్టి, ఊరేగింపుగా పొలాల వద్దకు తీసుకెళ్లి దుక్కి దున్నిస్తారు. వటసావిత్రి వ్రతం చేయనున్న మహిళలు జ్యేష్ఠ పౌర్ణమి తర్వాత పదమూడో రోజున మహిళలు



వటసావిత్రి వ్రతం చేసుకుంటారు. భర్తలు పది కాలాల పాటు సంపూర్ణ ఆరోగ్యంతో దీర్ఘాయుష్మంతులు కావాలని మనసార కోరుకుంటూ ఈ పూజ చేస్తారు. జ్యేష్ఠ బహుళ ఏకాదశిని యోగినీ 'వైష్ణవ మాధ్వ ' ఏకాదశి, సిద్ధ ఏకాదశి అని కూడా అంటారు. ఈ రోజున ఏకాదశి వ్రతం ఆచరించడం వల్ల అనుకున్న పనులు నేరవేరుతాయి.

ఏకాదశి సూర్యోదయం నుండి ద్వాదశి సూర్యోదయం వరకు నీటిని త్యాగం చేసి ద్వాదశినాడు స్నానాదికాలు పూర్తిచేసి, బ్రాహ్మణులకు నీటితోపాటు సువర్ణదానం చెయ్యి. తర్వాత జితేంద్రియులైన బ్రాహ్మణులతో కలసి భోజనం చెయ్యి. శ్రీమహావిష్ణువు నాతో ' లిఏ మానవుడు నన్ను తలచి ఏకాదశి వ్రతం చేస్తారో వారు పాపాల నుండి విముక్తులవుతారు అని తెలియజేశాడు. జ్యేష్ఠ బహుళ చతుర్దశి మాస శివరాత్రి ప్రదోష కాలంలో శివునికి అభిషేకం, బిల్వదళాలతో పూజిస్తే అకాల మృత?యుహరణం, యశస్సు కీర్తి, ఆరోగ్యం లభిస్తుంది. సూర్యుడిని ఆరాధించే 'మిథున సంక్రమణం' వ్యవసాయ సంబంధమైన పనులకు శుభారంభాన్ని పలికే 'ఏరువాక పున్నమి' ఈ మాసంలోనే పలకరిస్తుంటాయి. ఇక దాన ధర్మాలకు అవకాశమిస్తూ విశేష పుణ్యఫలాలను ప్రసాదించే 'జ్యేష్ఠ పౌర్ణమి' శ్రీ మహా విష్ణువు ఆరాధనలో తరింపజేసే 'అపర ఏకాదశి' ఈ మాసాన్ని ప్రభావితం చేస్తుంది. ఏకాదశి వ్రతం చేసిన వారికి స్వర్గం ప్రాప్తిస్తుంది. ఏకాదశి రోజు ఎవరైతే నీటిని కూడా తాగకుండా వుంటారో వారికి ఒక్కొక్క ఏకాదశికి కోటి సువర్ణ ముద్రలు దానం చేసిన పుణ్యఫలం లభిస్తుంది అని ఆచార్యులు శ్రీ అరుట్ల పూర్ణచంద్రచార్యులు తెలిపారు.

# 1976 డైరెక్ట్ రిక్రూట్ ఎస్సైల అపూర్వ కలయిక

## మాసబ్ ట్యాంక్ పోలీస్ ఆఫీసర్స్ మెస్‌లో ఆత్మీయ స్నేహ సమ్మేళనం

రంగారెడ్డి బ్యూరో చీఫ్ 17 మే (ప్రజాదర్బార్):- 1976లో డైరెక్ట్ రిక్రూట్ ఎస్సైలుగా ఎంపికై అనంతపూర్ పీటీసీలో కలిసి శిక్షణ పొందిన మాజీ పోలీసు అధికారులు, హైదరాబాద్‌లోని మాసబ్ ట్యాంక్ పోలీస్ ఆఫీసర్స్ మెస్‌లో ఆప్యాయంగా కలుసుకుని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. రిటైర్డ్ డి.ఎస్.పి. యోహాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ స్నేహ సమ్మేళనం ఎంతో ఆత్మీయంగా, ఆనందభరితంగా సాగింది. ఇటీవల అనంతపూర్‌లో గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్న అనంతరం, యోహాన్ కుమారుడు రాహుల్ వివాహ సందర్భంగా తన సహచర మిత్రులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. విజయ్ సింగ్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశానికి రిటైర్డ్ డిఎస్పి పిఎస్ఎస్పీ ప్రసాద్ బాబు, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ రామ్ కిషన్, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ రాజయ్య, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ నరసింహులు తదితరులు హాజరై స్నేహ బంధాలను మరింత బలోపేతం చేసుకున్నారు. ఈ సందర్భంగా రామ్ కిషన్ మాట్లాడుతూ "స్నేహానికి మించిన సంపద లేదు. ఐదు దశాబ్దాలు గడిచినా మన మధ్య ఉన్న అనుబంధం మరింత బలపడటం ఆనందంగా ఉంది. ఇలాంటి కలయికలు జీవితానికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయి'' అని పేర్కొన్నారు. విజయ్ సింగ్ మాట్లాడుతూ "ట్రైనింగ్ రోజుల జ్ఞాపకాలు, అప్పటి అనుభవాలు ఈరోజు మళ్లీ కళ్లముందు తిరిగాయి. అందరం వివిధ హోదాల్లో పనిచేసి రిటైర్ అయినా మన స్నేహం మాత్రం ఎప్పటికీ చెదరలేదు'' అని తెలిపారు. యోహాన్ మాట్లాడుతూ "అనంతపూర్ పీటీసీలో మొదలైన మన స్నేహ ప్రయాణం ఇప్పటికీ




ఇంత బలంగా కొనసాగుతుండటం ఎంతో గర్వంగా ఉంది. కుటుంబ సభ్యుల్లా కలిసి ఉండటం జీవితంలో గొప్ప వరం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త, సీనియర్ పాత్రికేయుడు, ప్రముఖ దంత వైద్యుడు డాక్టర్ కొమ్ము వెంకన్న బాబులి పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాల తర్వాత కూడా ఇంతటి ఆత్మీయతతో పరస్పర ప్రేమాభిమానాలతో కలుసుకోవడం నిజంగా ఆదర్శప్రాయం. సమాజంలో ప్రతి ఒక్కరూ ఇలాంటి మానవ సంబంధాలను, స్నేహ బంధాలను కాపాడుకోవాలి" అని అభిప్రాయపడ్డారు. కార్యక్రమం మొత్తం హాస్య సంభాషణలు, పాత అనుభవాల చర్చలు, ట్రైనింగ్ రోజుల జ్ఞాపకాలతో సందడిగా సాగింది. ఎన్నో ఏళ్ల తర్వాత కలుసుకున్న మిత్రులు ఆనందంతో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ భవిష్యత్తులో కూడా తరచూ ఇలాంటి గెట్ టు గెదర్‌లు నిర్వహించుకోవాలని నిర్ణయించుకున్నారు.

# ఫార్మేషన్ రోడ్డు పనుల్లో.. నాణ్యతపై గ్రామస్థుల అనుమానాలు

## - అధికారుల పరిశీలనకు డిమాండ్

కాళేశ్వరం,మే17,ప్రజాదర్బార్: మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో జరుగుతున్న ఫార్మేషన్ రోడ్డు పనులు వివాదాస్పదంగా మారుతున్నాయి. రోడ్డు నిర్మాణానికి నాణ్యమైన మెటీరియల్ వినియోగించాల్సిన చోట చెరువు మట్టిని తరలించి పనులు చేపడుతున్నారని, గ్రామస్థుల్లో పనుల నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాంట్రాక్టర్ తక్కువ ఖర్చుతో పనులు పూర్తి చేయాలనే ఉద్దేశంతో చెరువు మట్టిని వినియోగిస్తున్నట్లు స్థానికుల్లో చర్చా నడుస్తోంది. చెరువు మట్టికి నీటిని ఎక్కువగా పట్టుకునే ఉండే స్వభావం వల్ల భవిష్యత్తులో రోడ్డు కుంగిపోవడం, బురదగా మారడం, చీలికలు రావడం ఖాయమని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాధనం ఖర్చు చేసి నాసిరకం పనులు ఎందుకు చేస్తున్నారు అంటూ ప్రశ్నిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇలాంటి పనులు జరుగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. పనుల నాణ్యతపై



వెంటనే విచారణ చేపట్టి అవసరమైతే సాయిల్ టెస్టింగ్, కంపాక్షన్ నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే రానున్న రోజుల్లో ఈ రోడ్డు ప్రజలకు ఉపయోగం కంటే ఇబ్బందులు ఎక్కువగా మిగిల్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# రిమ్స్ లో వైద్య విద్యార్థినిపై లైంగిక వేధింపుల కలకలం..

## - పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు.- ఘటనపై జిల్లా కలెక్టర్ సీరియస్.. విచారణ చేపట్టే చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ కు ఆదేశాలు జారి..





ఆదిలాబాద్ ప్రతినిధి ప్రజాదర్బార్ మే 17: ఆదిలాబాద్ రిమ్స్ మెడికల్ కళాశాల ఆపరేషన్ థియేటర్లో పీజీ వైద్య విద్యార్థినిపై నర్సింగ్ కళాశాల అధికారి లైంగిక వేధింపులకు పాల్పడిన సంఘటన కలకలం రేపింది. రెండు రోజుల క్రితం ఆపరేషన్ థియేటర్ లో నర్సింగ్ కళాశాల అధికారి లైంగిక వేధింపులకు పాల్పడినట్లు బాధితురాలు ఆదివారం టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేయగా నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిసింది. అయితే ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ రాజర్షి షా సీరియస్ గా స్పందిస్తూ వెంటనే విచారణ జరిపించి నిందితునిపై చర్యలు తీసుకోవాలని రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ కు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టిన రిమ్స్ డైరెక్టర్ మాట్లాడుతూ... ఆదిలాబాద్ రిమ్స్ లో చోటు చేసుకున్న లైంగిక వేధింపుల ఘటనలో విచారణ చేపట్టి జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించామని డైరెక్టర్ డాక్టర్ జై సింగ్ రాథోడ్ తెలిపారు. బాధితురాలు ఫిర్యాదుతో నిందితుడినీ అరెస్టు చేసి పోలీసులు కేసు నమోదు నమోదు చేయడంతో పాటు రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. కాగా రిమ్స్ లో సంఘటనలు జరిగిన తన దృష్టికి తీసుకువస్తే కఠిన చర్యలు తీసు కుంటామని డైరెక్టర్ తెలియజేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

# కాప్రా చెరువుకు మహర్దశ - కాప్రా చెరువు సుందరీకరణ కోసం రు. 35 కోట్ల నిధులు



నాచారం, 17 మే (ప్రజాదర్బార్ ) కాప్రా చెరువు సుందరీకరణ పనులు చేపట్టడం చాలా ఆనందం గా ఉందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బైరీ నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో కాప్రా చెరువు వద్ద కాప్ర చెరువు పునరుద్ధరణ మరియు సుందరీకరణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాప్ర ప్రాంత ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమం ప్రజల్లో ఆనందాన్ని కలిగించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కాప్ర చెరువును సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం 35 కోట్ల రూపాయల ప్రత్యేకంగా నిధులు కేటాయించిందని తెలిపారు. చెరువు పరిసరాలను పచ్చదనంతో అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలు ఉదయం, సాయంత్రం వేళల్లో ఆహ్లాదకరంగా గడిపేలా వాకింగ్ ట్రాక్‌లు, పార్కులు, లైటింగ్, విశ్రాంతి ప్రదేశాలు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా కాప్ర చెరువు సుందరీకరణ కోసం సుమారు రూ. 35 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయిన తర్వాత కాప్ర చెరువు నగరంలో ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని, స్థానిక ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందుబాటులోకి వస్తుందని అన్నారు. మాజీ కార్పొరేషన్ చైర్మెన్ రావుల శ్రీధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ లు కొత్త రామారావు , ప్రభుదాస్, శ్రీనివాస్ రెడ్డి , గొల్లురి అంజయ్య, పన్నాల దేవేందర్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, సాయి జెన్ శేఖర్ , బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, గంధం నాగేశ్వర్ రావు ,నీలం రెడ్డి , దామోదర్, రాంచం దర్ గౌడ్, సంజీవ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమృత ఫలం.. ఐస్ ఆపిల్!



తాటి ముంజలు.. ఎండకాలంలో మాత్రమే లభించే అమృత ఫలాలు. చూసేందుకు తెల్లని మంచు ముద్దలా నోట్లో వేసుకుంటే కరిగిపోయే వీటిని 'ఐస్ యాపిల్' అని పిలుస్తారు. ఎన్నో పోషకాలు, విటమిన్లతో నిండిన ఈ పండ్లు ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు అందిస్తాయి. తాటి ముంజల్లో యాంటి ఇన్‌ఫ్లమేటరీ,యాంటిబ్యాక్టీరియల్, యాంటి క్యాన్సర్, యాంటి డయాబెటిక్ లక్షణాలుఅధికం. ఇవి..వివిధ వ్యాధు లను దరిచేరనీయకుండా..మన ఆరోగ్యానికి భరోసా కల్పిస్తాయి. తాటిముంజల్లో నీటి శాతం ఎక్కువ. కాబట్టి, వేసవిలో డీహైడ్రేషన్‌ను సమర్థంగా నివారిస్తాయి. వడదెబ్బకు గురైనవారికి తక్షణ ఉపశమనం అందిస్తాయి. శరీరానికి కావాల్సిన మినరల్స్, చక్కెర పదార్థాలను సమతుల్యం చేస్తాయి. శరీరాన్ని చల్లబరచడంతోపాటు రోగ నిరోధక శక్తిని పెంచడంలోనూ సహాయపడతాయి. ఇందులో అధికంగా లభించే ఫైబర్.. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఇక తక్కువ కేలరీలతో కూడిన తాటిముంజలు బరువు తగ్గడంలోనూ సాయపడతా యి. ముంజల్లో లభించే యాంటి ఆక్సిడెంట్లు.. చర్మ ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. ఫైటోకెమికల్స్, ఆంథోసయనిన్ లాంటివి శరీరంలో వివిధ రకాల ట్యూమర్స్, బ్రెస్ట్ క్యాన్సర్ కణాలను అభివృద్ధి చేస్తాయి. వీటిని తాటి ముంజలు నిర్మూలిస్తాయని పలు పరిశోధనల్లో తేలింది. అందుకే, ఐస్ యాపిల్స్‌ను రెగ్యులర్‌గా తినేవారు.. వివిధ క్యాన్సర్ల బారిన పడకుండా ఉంటారని పరిశోధకులు చెబుతున్నారు. ఇక ఇందులోని పొటాషియం.. కాలేయ సంబంధ వ్యాధులను తగ్గిస్తుంది. ఇక చాలామంది గర్భిణులు మలబద్ధకం, అసిడిటీ సమస్యతో బాధపడుతుంటారు. అలాంటివాళ్లు తాటిముంజలను తీసుకుంటే.. వారి జీర్ణవ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. అసిడిటీ, మలబద్ధకం తగ్గుముఖం పడతాయి. ఎండల్లో తిరగడం వల్ల ముఖంపై వచ్చే చిన్నచిన్న మొటిమల్లాంటి పొక్కులను తాటి ముంజలు సమర్థంగా అడ్డుకుంటాయి. అయితే, కొందరు ముంజలపై గోధుమ రంగులో ఉండే పొట్టును తీసేసి.. కేవలం తెల్లటి పదార్థాన్ని మాత్రమే తింటారు. కానీ, ఆ పొట్టులోనే ఎన్నో రకాల పోషకాలుంటాయని, అది ఆరోగ్యానికి మరింత మంచిదంటున్నారు నిపుణులు.

# ఈ పొరబాట్లు చేయకండి..



చాలా మందికి టీ అనేది కేవలం ఒక పానీయం కాదు, ఒక అనుభూతి. రోజూ ఎంతో ఆసక్తిగా తాగే ఈ టీలో చేసే కొన్ని సాధారణ తప్పులు మన ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతాయి. టీని సరిగ్గా తాగకపోవడం శరీరానికి హానికరం. టీని తరచుగా తాగడం వల్ల, ఖాళీ కడుపుతో తాగడం వల్ల, లేదా ఎక్కువ టీ ఆకులను జోడించడం వల్ల టీ తాగే అలవాటు క్రమంగా శరీరానికి హాని కలిగిస్తుంది. టీ తాగేటప్పుడు ఈ తప్పులు అసలు చేయొద్దని నిపుణులు చెబుతున్నారు.

ఖాళీ కడుపుతో టీ తాగడం : కొంతమంది ఉదయం నిద్రలేచిన వెంటనే టీ తాగుతారు.. ఇది హానికరం. ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల అసిడిటీ సమస్యలు వస్తాయి. ఇది గ్యాస్, బర్నింగ్ సెన్సేషన్, మలబద్ధకం వంటి సమస్యలను కలిగిస్తుంది. కనుక టీ తాగే ముందు గోరువెచ్చని నీరు తాగాలి.

ఎక్కువ సార్లు : టీ ప్రియులు రోజుకు 4, 5 సార్లు లేదా అంతకంటే ఎక్కువ సార్లు టీ తాగుతారు. ఇలా చేయడం వల్ల శరీరంలో కెఫిన్ పరిమాణం పెరుగు తుంది. దీని వలన నిద్ర లేకపోవడం, భయం, అలసట కలుగుతుంది. అందువల్ల రోజుకు 2 కప్పుల కంటే ఎక్కువ తాగకూడదు. రాత్రి కూడా ఆలస్యంగా టీ తాగకూడదు.

ఘాటైన రుచి : ఘాటైన లేదా బాగా మరిగించిన టీని కొంతమంది ఇష్టపడతారు. ఇలా చేయడం వల్ల టానిన్, కెఫిన్ స్థాయిలు పెరుగుతాయి. ఇవి జీర్ణవ్యవస్థను ప్రభావితం చేస్తాయి. కాబట్టి టీని ఎక్కువగా మరిగించి.. చాలా చిక్కగా చేయకూడదు.

భోజనం తిన్న వెంటనే : భోజనం చేసిన వెంటనే కొంతమందికి టీ తాగే అలవాటు ఉంటుంది. ఇది ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదు. భోజనం చేసిన వెంటనే టీ తాగడం వల్ల ఆహారంలో ఉండే ఐరెన్, పోషకాల శోషణ తగ్గుతుంది. టీ తాగాలనుకుంటే భోజనం చేసిన తర్వాత 30-45 నిమిషాల తర్వాత మాత్రమే తాగాలి.

తీపి టీ : ఎక్కువ చక్కెర జోడించిన తీపి టీ కొంతమంది ఇష్టపడతారు. దీంతో టీలో అవసరమైన దానికంటే ఎక్కువ చక్కెరను కలుపుకుంటారు. అయితే అతిగా తీపి టీ తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి, ఊబకాయం, మధుమేహం సమస్యలు వస్తాయి. వీలైతే టీలో చక్కెరను తగ్గించాలి లేదా బెల్లంని ఉపయోగించాలి.

# నోటి దుర్వాసనకు గ్లిజరిన్‌తో చెక్



కన్నీళ్లు కార్చడం కోసం నటులు గ్లిజరిన్ ఉపయోగిస్తారని తెలిసిందే. అదే గ్లిజరిన్ నవ్వులు కూడా తెప్పిస్తుందని తెలుసా? చాలామంది నవ్వలేక ఏడుస్తారు. నవ్వితే నోటి దుర్వాసనతో ఎదుటివాళ్లు ఏమను కుంటారోనని నవ్వలేరు. నవ్వు ఆపుకోలేక నవ్వితే ఎదుటివాళ్లు నవ్వారని ఏడుస్తారు. ఇలాంటి సంకట స్థితిలో ఆ దుర్వాసనకు విరుగుడు గ్లిజరిన్. నోటి దుర్వాసనతో దీర్ఘకాలంగా బాధపడుతున్న వారికే కాదు వెల్లుల్లి, ఉల్లి తిన్నతర్వాత కూడా నోటి దుర్వాసన వస్తుంది. %ఈ రెండు రకాల దుర్వాసనలకు గ్లిజరిన్ చెక్ పెట్టేస్తుంది. గోరువెచ్చని నీటిలో గ్లిజరిన్ (గ్లిజరాల్) కలిపి కాసేపు పుక్కిలిస్తే దుర్వాసన మాయమైపోతుందట. ఉల్లి, వెల్లుల్లిలో గంధకం (సల్ఫర్) సమ్మేళనాలు ఉంటాయి. ఈ సమ్మేళనాలు అమైనో ఆమ్లాలు, ఇతర ఆమ్లాలుగా మారతాయి. నోటి దుర్వాసన రావడానికి కారణం ఇవే. గ్లిజరిన్‌తో నోటిని తడపడం వల్ల నోట్లో బ్యాక్టీరియా పెరుగుదల ఆగిపోతుంది. చిగుళ్ల ఆరోగ్యం మెరుగవుతుంది. చిగుళ్ల సమస్యలు, నోటి దుర్వాసన ఉంటే గ్లిజరిన్‌తో చేసిన మౌత్‌వాష్‌లు, టూత్‌పేస్టులు కూడా మార్కెట్లో ఉన్నాయి. అయితే, నోటి దుర్వాసన పోగొట్టే ప్రయత్నంలో గ్లిజరిన్ గొంతులోకి పోకుండా చూసుకోవాలి. లేదంటే వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి, గొంతులో మంట వంటి

# ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండా



ర్షాల్లో తేమ, నీటి కాలుష్యం వల్ల బ్యాక్టీరియా, కీటకాలు తయారవుతా యి. దీంతో అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. దగ్గు, జలుబు, ఫ్లూ వంటి వైరల్ ఇన్‌ఫెక్షన్లు కూడా తలెత్తుతాయి. వీటి బారిన పడకుండా ఇంట్లోనే చిన్న చిట్కాలతో బయటపడవచ్చు. అవేంటో చూద్దాం.

తులసి : తులసిలో యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి. ఇది ఇన్ఫెక్షన్ల నుండి కాపాడుతుంది. తులసి ఆకులను తినడం కానీ.. తులసి టీని తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అంతేకాకుండా శ్వాసకోశ సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. ఇంకా ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తుంది.

అల్లం : అల్లంలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లేమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి.

ఇవి జలుబు, దగ్గు, గొంతు నొప్పి నుండి ఉపశమనాన్ని అందిస్తాయి. అల్లం టీ తీసుకోవడం లేదా ఆహారంలో అల్లం భాగం చేసుకోవడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది.

వెల్లుల్లి : వెల్లుల్లిలో యాంటీమైక్రోబయల్, రోగనిరోధక శక్తిని పెంచే అల్లిసిన్లో సమృద్ధిగా ఉంటుంది. పచ్చి వెల్లుల్లిని తీసుకోవడం వంటలో భాగం చేసుకోవడం వల్ల ఇన్ఫెక్షన్‌లను నివారించవచ్చు. వెల్లుల్లితో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించవచ్చు. దీంతో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.వేప : వేపలో యాంటీమైక్రోబయల్, యాంటీవైరల్ లక్షణాలు ఉంటాయి. వేప ఆకులు లేదా వేప ఆధారిత ఉత్పత్తులను తీసుకోవడం వల్ల రక్తాన్ని శుద్ధి చేస్తుంది. అలాగే మలేరియా,

# ఆర్గానిక్ వస్తువుల కోసం యాప్




హైదరాబాద్, : బ: తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. సేంద్రియ ఉత్పత్తులకు ప్రత్యేక యాప్ తీసుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం యాప్‌ను సిద్ధం చేస్తోంది. నకిలీల నుంచి విముక్తి కల్పించేలా యాప్ తీసుకొస్తున్నారు. ఈ యాప్‌లో సమగ్ర సమాచారం ఉండేలా ప్లాన్ చేశారు. అటు రైతులు, ఇటు ప్రజలకు ఉపయోగంగా ఉండేలా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. త్వరలోనే ఈ యాప్ అందుబాటు లోకి వస్తుంది అంటున్నారు.తెలంగాణలో రైతులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. కొంతకాలంగా ప్రజలు ఆర్గానిక్ ఉత్పత్తులు ఉపయోగిస్తున్నారు.. కొంతకాలంగా విక్రాలు కూడా పెరిగాయి. ఇదే క్రమంలో ఆర్గానిక్ పేరుతో నకిలీవి కూడా మార్కెట్‌లోకి వస్తున్నాయి. ఈ క్రమంలో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు.. అసలు ఏదో, నకిలీవి ఏవో తెలియడం లేదు.. రైతులు కూడా ఇబ్బందిప డుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. ఓ యాప్‌ను తీసుకొస్తోంది. త్వరలోనే ఆర్గానిక్ యాప్‌ను సిద్ధం చేస్తామని అధికారులు చెబుతున్నారు. రైతులు వారి ఉత్పత్తులతో ఆదాయం పెంచుకునేందుకు ఈయాప్ ఎంతో ఉపయోగంగా ఉంటుంది. సాగును ప్రోత్సహించేందుకు రాయితీలూ ఇవ్వనుంది. తెలంగాణలో 50వేల ఎకరాల్లో 10వేల మంది వరకు రైతులు ఆర్గానిక్ వ్యసాయం చేస్తున్నారు. వరితో పాటుగా కూరగాయలు, నూనె గింజలు, పప్పుధాన్యాలు సాగు చేస్తున్నారు. మరికొందరు రైతులు పండ్ల తోటలు కూడా సాగు చేస్తున్నారు. రైతులు ఈ ఆర్గానిక్ సాగు కోసం ఎలాంటి పురుగుల మందు, ఎరువులు, ఇతర కెమికల్స్ ఉపయోగించరు. కేవలం జీవ పదార్థాలతో పంటల్ని సాగు చేస్తారు. అయితే పంట చేతికి వచ్చిన తర్వాత మార్కెటింగ్ ఎలా చేయాలో తెలియని పరిస్థితి. వీరు షాపులు, షాపింగ్ మాల్స్, షాపులకు ఈ ఉత్పత్తుల్ని పంపిస్తారు.

ఆర్గానిక్ ఉత్పత్తుల్ని పెద్దగా ఎగుమతి కూడా చేయడం లేదు.ఆర్గానిక్ విత్తనాలు, ఉత్పత్తులకు 2015లో టీఎస్ఎస్‌వోసీఏ (తెలంగాణ రాష్ట్ర విత్తన, సేంద్రియ ధ్రువీకరణ ప్రాధికార సంస్థ) ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆర్గానిక్ ఉత్పత్తుల కోసం ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.. లైసెన్స్ వచ్చిన తర్వాత లేబుల్స్‌తో ఈ ఉత్పత్తుల్ని విక్రయించాల్సి ఉంటుంది. అయితే తెలంగాణలో 200 సంస్థలు లైసెన్సులు తీసుకున్నాయి. రైతులు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది.

# కారంగా ఉంటుందని పచ్చిమిర్చిని పక్కన పెట్టేస్తున్నారా..

## ఈ లాభాలు తెలిస్తే ఇకపై అలా చేయరు..!



ఒకప్పుడు మన పూర్వీకులతోపాటు పెద్దలు కూడా పచ్చి మిర్చిని రోజూ తినేవారు. దీన్ని వారు తమ రోజువారి ఆహారంలో భాగం చేసుకునేవారు. చద్దన్నంలో పచ్చి మిర్చిని నంజుకుని తినేవారు. అయితే పచ్చి మిర్చి వల్ల కలిగే లాభాలు తెలిస్తే ఎవరైనా దీన్ని ఇష్టంగా తింటారు. ఒకప్పుడు మన పూర్వీకులు వీటిని రోజూ తినేవారు. అందుకనే వారు ఎంత వయస్సు వచ్చినా ఆరోగ్యంగా ఉండేవారు. ఈ క్రమంలోనే పచ్చి మిర్చిని ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలు పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పచ్చి మిర్చి కారంగా ఉంటుందని చాలా మంది తినేందుకు ఆసక్తిని చూపించరు. కూరల్లో వచ్చినా పడేస్తుంటారు. కానీ పచ్చి మిర్చిలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

రోగ నిరోధక శక్తికి..: పచ్చి మిర్చిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. నారింజ పండ్లలో కన్నా పచ్చి మిర్చిలోనే అధికంగా విటమిన్ సి ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కనుక పచ్చిమిర్చిని ఆహారంలో భాగం చేసుకుంటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. రోగాలు రాకుండా చూస్తుంది. పచ్చి మిర్చిలో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. దీంతో కంటి చూపు మెరుగు పడుతుంది. కళ్ల సమస్యలు తగ్గిపోతాయి. వృద్ధాప్యంలో వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు.

బరువు తగ్గేందుకు..: పచ్చి మిర్చిలో విటమిన్ బి6, బి9 అధికంగా ఉంటాయి. ఇవి మన శరీర మెటబాలిజంను మెరుగు పరుస్తాయి. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. ఈ విటమిన్ల వల్ల నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యం మెరుగు పడుతుంది. నరాల బలహీన తగ్గుతుంది. మెడ, భుజాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.ఎర్ర రక్త కణాలుఉత్పత్తి అవుతాయి.

రక్తం పెరుగు తుంది. రక్తహీనత తగ్గుతుంది. పచ్చిమిర్చిలో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి.ఇవి ఆక్సీకరణఒత్తిడిని తగ్గిస్తాయి.దీంతో క్యాన్స ర్, డయాబెటిస్, గుండె జబ్బులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. జీర్ణక్రియకు..: పచ్చిమిర్చిలో క్యాప్సెయిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది థర్మోజెనిక్ గుణాలను కలిగి ఉంటుంది. అంటే శరీర ఉష్ణోగ్రతను కాసేపు పెంచుతుందన్నమాట.

# దేవుడిని చూద్దాం.. రండి..!



మనుషులుగా మనమందరం భగవంతుడి బిడ్డలం. దేవతల అనుగ్రహంతోనే మన జీవితాల్ని సార్థకం చేసుకునే ప్రయత్నం చేస్తుంటాం. ఈ క్రమంలో ఎవరి ఇష్టదైవాలు కొలువైన ఆలయాలకు వారు వెళ్లటం, అర్చనలు చేయించుకోవటం, దేవతలను ప్రార్థించటం సర్వసాధారణంగా జరుగుతుంది. కొలిచే దేవత ఎవరైనప్పటికీ ఆలయ సందర్శన మనందరి జీవితాల్లో ఓ భాగం. గుడికి వెళ్లటం ద్వారా మనకు మానసిక ప్రశాంతత లభిస్తుంది. కొండంత అండ మన చెంతనే ఉందన్న ధైర్యం కలుగుతుంది. ఇక అంతా మంచే జరుగుతుందన్న భరోసా లభిస్తుంది. ఇదంతా జరగటం వెనుక ఎన్నో ఆధ్యాత్మిక రహస్యాలు దాగున్నాయి. ఆగమశాస్త్రాలతోపాటు పురాణాలు, శాస్త్రాలు సందర్భానుసారంగా ఆలయాలను సందర్శించుకునే విధానాన్ని, అనుసరించవలసిన నియమాలను పేర్కొంటున్నాయి. వీటన్నిటిని అవగాహన చేసుకోవాలి. మనం గుడికి వెళ్లకపోతే దేవుడు కోపిస్తాడని అనుకోవాల్సి న అవసరం లేదు. గుడికి వెళ్లకపోతే మంచి జరగదనో, శాపం తగులుతుందనే భయంతోనో ఆలయాన్ని సందర్శించాల్సిన పని లేదు.చెయ్యాల్సిందంతా విధివిధానంగా, త్రికరణశుద్ధిగా చేసి మనం ఆలయానికి వెళ్లామా లేదా? స్వామిని దర్శించుకున్నామా లేదా? అని మాత్రమే ఆత్మపరిశీలన చేసుకోవాలి. అప్పుడు స్వామి తప్పకుండా మన గోడు వింటాడు. మనల్ని కరుణిస్తాడు. బాధలు తీరుస్తాడు.

ఆలయానికి ఎందుకు వెళ్లాలి?: ఆలయానికి వెళ్లడమంటే దేవుడిని భౌతికనేత్రాలతో చూడటం, మొక్కులు చెల్లించుకోవటం, అర్చనలు చేయించుకోవటం, తీర్థప్రసాదాలు స్వీకరించటం, మనకు అంతా మంచే జరగాలని కోరుకోవటం%ో% ఇవి మాత్రమే కాదు. ఇవన్నీ మనం పాటించే కొన్ని ఆచారాలు, సంప్రదాయాలు, విధివిధానాల్లో భాగం మాత్రమే. దైవదర్శనం కోసం మనం ఏర్పాటుచేసుకున్న వ్యవస్థలో ఇవన్నీ అంతర్లీనంగా సాగుతాయి. వీటన్నిటి వెనుకా దాగి ఉన్న పరమార్థాన్ని తెలుసుకుని దైవదర్శనం చేసుకోవాలి. అప్పుడే ఆలయానికి వెళ్లిన అసలైన పరమార్థం సిద్ధిస్తుంది. ఇదంతా జరగటం కోసమే ఆలయానికి వెళ్లాలే కానీ మన కోరికల చిట్టా భగవంతుడి ముందు విప్పటానికి కాదు. కష్టాలు చెప్పుకొని కోర్కెలు విన్నవించుకోవటానికి కానప్పుడు గుడికి ఎందుకు వెళ్లాలనే ప్రశ్న కలుగుతుంది.

భగవంతుడికి మన కష్టాలు చెప్పుకోకూడదా? మొక్కుకోవటం తప్పవుతుందా? అంటే అవి ఎంతమాత్రం తప్పు కానే కాదు. కానీ, కేవలం మనకేదో మంచి జరిగితే నీకిది చేస్తానంటూ భగవంతుడితో బేరసారాలాడటం మాత్రం తప్పు. మనకు మంచి జరగాలని, అందుకు భగవంతుడి ఆశీస్సులు ఉండాలని తప్పనిసరిగా కోరుకోవాలి. మన ప్రారబ్ధకర్మల నుంచి విముక్తి కలిగించమని స్వామిని అనేకవిధాలుగా అర్థించాలి కూడా. అయితే ఇవి భక్తినివేదన తీరులో ఉండాలి. అంతేకానీ బేరసారాల మాదిరిగా నాకిదైతే నీకిది అన్నట్టుగా ఉండకూడదు.

ఆలయాలు అనంతమైన శక్తికి కేంద్రాలు. భక్తుడిని భగవంతుడి సన్నిధికి చేర్చే వారధి దేవాలయం. గుడి సందర్శన మనలో చైతన్యాన్ని నింపాలి. దైవికమైన భావనలు మనలో మరింతగా పెరగాలి. ధర్మబుద్ధి ద్విగుణీకృతం కావాలి. ఆలయ సందర్శన మనకు లౌకిక పరిధులు దాటి అలౌకికమైన ఆనందాన్ని కలుగజేయాలి. మనలో సానుకూల శక్తుల్ని మరింతగా వృద్ధి చెందించాలి. మనిషి మనీషిగా మారేందుకు బీజం పడాలి. ఇవన్నీ సాకారం కావటానికే ఆలయానికి వెళ్లాలి. స్వామిని దర్శించుకోవాలి. అభిషేకించాలి. అర్చించాలి. ఇదంతా జరగాలంటే ఆలయ సందర్శనలోని అసలైన ఆశయాన్ని గుర్తించాలి. అందుకు సంబంధించిన విధివిధానాలను పూర్తిగా పాటించాలి.

గుడికి వెళ్లేముందుగా: ఏదైనా గుడికి వెళ్లాలని అనుకున్నప్పుడు ముందుగా కొన్ని నియమాలను తప్పనిసరిగా పాటించాలి. ఆలయ సందర్శన హడావుడి వ్యవహారం కాకూడదు. ఇంట్లో వారు వెళ్తున్నారు కాబట్టి మొహమాటానికి, ఇక తప్పదు అన్నట్టు వెళ్లకూడదు. ఆలయ సందర్శన కూడా ఓ యజ్ఞం. గుడికి వెళ్తున్నామంటే ఓ యజ్ఞాన్ని ప్రారంభిస్తున్నట్లే లెక్క. యజ్ఞదీక్ష తీసుకున్న వ్యక్తి ఎంతటి నియమనిష్ఠలతో ఉంటాడో ఆలయ సందర్శనకు సంకల్పించుకున్న వ్యక్తి అంతే నియమాలు పాటిస్తూ భక్తిశ్రద్ధలతో ఉండాలి. పరమపవిత్రమైన ఓ కార్యానికి పూనుకొన్న వ్యక్తి ఎంతటి సహృదయంతో, ఎటువంటి వికారాలు లేకుండా ఉంటాడో ఆలయానికి వెళ్లాలనుకున్న వ్యక్తి కూడా అదేవిధంగా ఉండాలి. అప్పుడే దేవాలయాన్ని సందర్శించుకున్న పరమార్థం సిద్ధిస్తుంది. భగవంతుడితో భక్తుడికి అనుబంధం ఏర్పడుతుంది. ఆధునిక పరిభాషలో చెప్పాలంటే ఆలయం ఓ అయస్కాంతక్షేత్రం. ఆ క్షేత్రంలోకి ప్రవేశించటానికి మనకు కొంత శక్తి అవసరమవుతుంది. ఈ శక్తి పాటించే నియమాల ద్వారా మనకు కలుగుతుంది. అయస్కాంతం ఇనుమును మాత్రమే ఆకర్షిస్తుంది. ఇనుము దృఢత్వానికి సంకేతం. భక్తుడు కూడా అంత దృఢమైన మనసుతో ఉండాలి. అప్పుడే భగవచ్ఛక్తి మనల్ని తనవైపు తిప్పుకొంటుంది.

తొలి సోపానం.. శుచిత్వం: ఆలయానికి వెళ్లాలని నిశ్చయించుకున్న వ్యక్తి పూర్తి శుచిగా ఉండాలి. శుచిత్వం అంటే ఆంతరంగికంగానూ, బాహ్యంగానూ రెండు విధాలుగా శుభ్రంగా ఉండాలి. పరిశుభ్రమైన మనసు, శరీరం అద్భుతాలను చేస్తాయి. ఆ విషయాన్ని గుర్తించిన సనాతన భారతీయ సంప్రదాయం శుభ్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తూ వచ్చింది. అసూయ, ఆందోళన, అనుమానం, అసహనం, ఈర్ష్య, ద్వేషం, కోపం మొదలైన అవగుణాలు లేని మనసు ఎంతో స్వచ్ఛంగా, నిర్మలంగా ఉంటుంది. దీన్నే మానసిక శౌచం అంటారు. స్వచ్ఛమైన మనసుతో చేసే పూజ, ధ్యానం, తపం ఎంత చిన్నవైనా అనంతమైన ప్రభావాన్ని కలిగిస్తాయి. అందుకే యోగి వేమన 'చిత్తశుద్ధి లేని శివపూజలేలరా?' అంటారు. అలాగే మలినాలేవీ శరీరానికి అంటకుండా ఉండేలా స్నానాది విధులు చెయ్యటాన్ని బాహ్యశౌచం అంటారు. భౌతికమైన శుభ్రత మానసిక ఉన్నతికి పునాదిగా నిలుస్తుంది. శారీరకంగా, ఆంతరంగికంగా ఉండే పరిశుభ్రత మనిషికి ఏకాగ్రతను ఇస్తుంది. అతడిని లక్ష్యసాధన వైపు నడిపిస్తుంది.

అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాం గతోపి వా
యస్మరేత్పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరశ్శుచిః ?

నిత్యవిధుల్లో పూజా కార్యక్రమాలన్నీ ఈ శ్లోక పఠనంతోనే ప్రారంభమవుతాయి. భగవంతుడి అనుగ్రహం పొందాలంటే బాహ్య, అంతరంగ శౌచాలు తప్పనిసరి. పుండరీకాక్షుడి (విష్ణుమూర్తి) స్మరణం వల్ల శుచిత్వం వస్తుందని చెబుతుందీ శ్లోకం.

# దేశవ్యాప్తంగా ఈనెల 20న మెడికల్ షాప్ లు బంద్

**– డిస్టిక్ కెమిస్ట్రీ డ్రగ్స్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర రావు వెల్లడి**




నస్పూర్, మే 17 (ప్రజాదర్బార్) : మంచిర్యాల జిల్లా కెమిస్ట్రీ డ్రగ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర రావు నస్పూర్ ప్రెస్ క్లబ్ లో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఆల్ ఇండియా వన్డే ఈ ఫార్మసీ మెడిసిన్ ని మెడిప్లస్ ఫార్మసీ, అపోలో ఫార్మసీలు ఎక్కువ డిస్కౌంట్ చేయడం వల్ల చిరు వ్యాపారులకు నష్టం జరుగుతుందని అన్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నోటిఫికేషన్ 8, ఆగస్టు 2018 లో జిఎస్ఆర్ 817 (ఈ) ను అలాగే 26, మార్చి 2020 లో జిఎస్ఆర్ 220 (ఈ) వెంటనే రద్దు చేయాలని భారత ప్రభుత్వానికి అనేకమార్లు కోరిన పట్టించుకోకపోవడం వల్ల ఏఐఓసిడి నిర్ణయం మేరకు 20, మే 2026 న దేశవ్యాప్తంగా అన్ని మెడికల్ షాపులు బంద్ చేయాలని నిర్ణయించుకున్నట్లు ఆయన తెలిపారు. డాక్టర్ అనుమతి లేకుండా ఆన్లైన్లో కొనుగోలు చేయడం వల్ల ఆంటీబయాటిక్ ఎక్కువగా వాడడం వల్ల వినియోగదారుని కి దుష్ప్రభావం చూపే అవకాశం ఎక్కువగా ఉన్నందున డాక్టర్ పరిరక్షణలోనే వాడాలని అన్నారు. అమెజాన్, ఫ్లిప్కార్ట్ వంటి సంస్థలలో మెడిసిన్ ఆర్డర్ పెట్టడం వల్ల మెడికల్ షాప్ యజమానులకు నష్టం వాటిల్లుతుందని 40 లక్షల మంది ఫార్మసిస్టులు తెలంగాణలో ఉన్నారని వారికి జీవనోపాధి కష్టమవుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫార్మసిస్టుల సమస్యలను గుర్తించాలని, ఈ నెల 20న దేశవ్యాప్తంగా కెమిస్ట్రీ డ్రగ్స్ ఫార్మసీ షాపులు బంద్ కు ఫార్మసిస్టులు సహకరించాలని కోరారు. రోగుల సౌకర్యార్థం దృష్టిలో పెట్టుకొని కొన్ని ఔషధ షాపులను తెరిసి ఉంటాయని అత్యవసరంగా ఔషధం కావలసినవారు 9849108736, 9866223544, 9247393239, 9849705767 ఈ ఫోన్ నెంబర్ గల మెడికల్ షాపులలో తీసుకోవడానికి వీలు కనిపిస్తున్నట్టుగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కెమిస్ట్రీ డ్రగ్స్ జనరల్ సెక్రెటరీ తోగురు సుధాకర్, జిల్లా ట్రెజరీ గుడెల్లి రాజేంద్రప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు బి. విష్ణువర్ధన్ రెడ్డి, ఏ. సమ్మయ్య, ఎస్. రమణారెడ్డి, జి. రవీందర్, పి. వెంకటేష్, జి. తిరుపతి, పి. రమేష్, జి. కుమార్, బి. రాజ్ కుమార్, సభ్యులు ఆటకం శ్రీనివాస్, బిట్ల వెంకటస్వామి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా కొనసాగించాలి

**అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్**




వనపర్తి జిల్లా ప్రతినిధి మే17 ( ప్రజా దర్బర్): జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా కొనసాగించాలని, అదేవిధంగా గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ ఆదేశించారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ వరి కొనుగోళ్ల ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా కొనసాగించాలని, అదేవిధంగా గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి రోజు జిల్లా వ్యాప్తంగా 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైనన్ని లారీలను అందుబాటులో ఉంచి, రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత అవసరాల మేరకు నిర్దేశించిన కొనుగోలు కేంద్రాలకు అదనపు లారీ లను పంపాలని ఆదేశించారు. మిల్లుల వద్ద అన్లోడింగ్ కూడ వేగవంతం చేయాలని ఆదేశించారు. విషయం లో ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలనీ, పోలీస్ అధికారుల సమన్వయంతో అన్లోడింగ్ చేయించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్దేశిత లక్ష్యం ప్రకారం వరి ధాన్యం కొనుగోళ్లు జరగాలని ఆదేశించారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని వేగంగా తూకం వేసి కేటాయించిన మిల్లులకు తరలించాలని సూచించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, జిల్లా మేనేజర్ ఆంజనేయులు, ఇతర అధికారులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# కుమారులకు తండ్రిని అప్పగించిన సీఐ నరహరి



కామారెడ్డి ( ప్రజాదర్బార్ జిల్లా ప్రతినిధి ): జోగులాంబ గద్వాల జిల్లా భూటాన్ పల్లి గ్రామానికి చెందిన సత్యనారాయణ 24 సంవత్సరాలు క్రితం అదృశ్యమైన తండ్రిని కుమారులకు అప్పగించినట్లు సిఐ నరహరి తెలిపారు సీఐ తెలిపిన వివరాల ప్రకారం. సత్యనారాయణ దాదాపు 65 సంవత్సరాల వయసు స్వగ్రామం పూటన్ పల్లి జోగులాంబ గద్వాల్ జిల్లా సత్యనారాయణకు ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు శివశంకర్, చిన్న కుమారుడు జ్ఞాన చారి( గణేష్). సత్యనారాయణ చారి 24 సంవత్సరాల క్రితం తప్పిపోయి నాడు వీరి స్వగ్రామం పుటాన్పల్లి జోగులాంబ గద్వాల్ డిస్ట్రిక్ట్ , గురువారం రాత్రి కామారెడ్డి పోలీస్ అశోక్, హోం గార్డ్ రవి తనిఖీలో భాగంగా సత్య నారాయణ చారి దగ్గర పూర్తి వివరాలను సేకరించి కామారెడ్డి పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వగా వారు గద్వాల్ పోలీస్ స్టేషన్ సమాచారం ఇచ్చారు గద్వాల్ పోలీస్ వారు వివరాలు తెలుసుకొని వారి గ్రామంలో విచారించి వారి గ్రామంలో తప్పిపోయిన విషయం నిజమేనని సత్యనారా యణ అని గుర్తించి గా కామారెడ్డికి పంపించడం జరిగింది శుక్రవారం ఉదయం పట్టణ సిఐ నరహరి సమక్షంలో సత్యనారాయణ ని వారి కుమారులకు వారి తండ్రికి అప్పగించడం జరిగింది ఇట్టి విషయంలో పోలీస్ కానిస్టేబుల్ అశోకు మరియు హోంగార్డ్ రవికి పి సి కమలాకర్ రెడ్డికి పట్టణ సీఐ అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంలో సత్యనారాయణ కుమారులు పట్టణ సిఐ నరహరి కి ధన్యవాదాలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు.

# జిల్లా టాపర్ సాహితీకి ఘన సత్కారం..



సదాశివనగర్, మే 17 (ప్రజాదర్బర్ ప్రతినిధి):విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో జిల్లా స్థాయిలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో 988 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని సాహితీకి ఘన సన్మానం నిర్వహించారు. జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చందర్ డీఈఓరాజు ఆమెకు రూ.10 వేల నగదు బహుమతిని అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా సాహితీ మాట్లాడుతూ తన విజయానికి ఉపాధ్యాయుల నిరంతర కృషి, ప్రోత్సాహమే కారణమని తెలిపారు. ప్రతి సందేహాన్ని ఉపాధ్యాయులు వెంటనే నివృత్తి చేయడం వల్లే ఈ స్థాయికి చేరుకున్నానని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొని సాహితీ విజయాన్ని అభినందించారు.

# ఐకేపీ వీఓఏల డిమాండ్ల పరిష్కారానికి వినతి.



దండేపల్లి, మే 17 (ప్రజా దర్బార్) : తమ దీర్ఘకాలిక డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఐకేపీ వీఓఏల సంఘం ప్రతినిధులు ఆదివారం దండేపల్లి ఎస్సై తహసీనోద్దిన్ కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం తమ సమస్యలపై సానుకూలంగా స్పందించి న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

?తమ న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు శాంతియుత మార్గంలో ఈ వినతిపత్రాన్ని సమర్పించినట్లు వారు తెలిపారు. నిత్యావసర ధరల పెరుగుదలకు అనుగుణంగా వీఓఏలకు కనీస వేతనం నెలకు రూ. 20 వేలు చెల్లించాలని,గ్రామీణాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా అధికారికంగా గుర్తించాలి,ఉద్యోగ భద్రత కల్పిస్తూ స్పష్టమైన హెచ్.ఆర్ పాలసీని వర్తింపజేయాలని, అర్హత కలిగిన వీఓఏలకు కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. వీఓఏల ప్రయోజనాలకు భంగం కలగకుండా జీవో నంబర్ 58 లో తగిన సవరణలు చేయాలని,గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల బలోపేతానికి తాము రాత్రింబవళ్లు శ్రమిస్తున్నామని, ప్రభుత్వం తమ డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి తగిన ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీఓఏ సంఘం ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# కంకర పైకి తేలి గుంతలమయమైన వజ్జపల్లి--ఉత్నూర్ రోడ్డు..

**– వర్షాకాలం ముందే మరమ్మతులు చేయాలని గ్రామస్తుల డిమాండ్..**

**– గ్రామస్థులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు..**

**– పట్టించుకోని అధికారులు..**

సదాశివనగర్/మే 17 ప్రజాదర్బార్ (ప్రతినిధి): కామారెడ్డి జిల్లాలోని సదాశివనగర్ మండలంలోని వజ్జపల్లి నుండి ఉత్నూర్ వరకు ఉన్న ప్రధాన రోడ్డు పూర్తిగా కంకర పైకి తేలి గుంతలమయంగా మారి దుర్భర పరిస్థితిలో ఉండటంతో గ్రామ ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొంతకాలంగా రోడ్డు పరిస్థితి దయనీయంగా మారినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోజువారీగా ఈ మార్గంలో వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో రవాణా వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదని గ్రామస్తులు తేలిపారు.కంకర తేలి గుంతలలో మట్టి నీరు నిలిచినప్పుడు ద్విచక్ర వాహనదారులు ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణించాల్సి వస్తోందని వారు తెలిపారు. చిన్నపాటి వర్షం కురిస్తే నీరు గుంతల్లో నిండి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంటుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

–రైతులకు తీవ్ర ఇబ్బందులు.వ్యవసాయ రవాణా కష్టతరం.



ఈ రోడ్డు ద్వారా రైతులు వ్యవసాయ అవసరాలైన యూరియా, ఎరువులు, విత్తనాలు, ఇతర మసాలా సామగ్రి రవాణా చేస్తుంటారు. కానీ రోడ్డు దుస్థితి కారణంగా రవాణా ఖర్చులు పెరగడంతో పాటు సమయానికి అవసరమైన సరుకులు చేరడం కష్టమవుతోందనన్నారు.

**–బాపురావు.స్థానికులు**

–అత్యవసర సేవలకు ఆటంకం కలిగే ప్రమాదం.

గ్రామ ప్రజలు ఆసుపత్రులు, బ్యాంకులు, సొసైటీ వంటి సేవలకు వెళ్లేందుకు ప్రధాన మార్గం కావడంతో అత్యవసర సమయాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అంబులెన్స్లు, వాహనాలు వెళ్లడానికి రోడ్డు అడ్డంకిగా మారే పరిస్థితి వుందన్నారు.

**– కాలిగొట్టు శ్రీను.స్థానికులు**

–వర్షాకాలం ముందు మరింత ప్రమాదకర పరిస్థితి.

వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో వర్షాలు పడితే వాహనదారులు ప్రమాదాల బారిన అవకాశం ఉంటుందన్నారు .

**–శివకుమార్ .వజ్జపల్లి**

# మా పట్టా భూమిని ఆక్రమించేందుకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.. శౌరెడ్డి



మాడ్గుల మే 17( ప్రజా దర్బార్ ): మా తాతల కాలం నుంచి 40 సంవత్సరాల పైగా ఇర్విన్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 470లో 8 గుంటలు, 472లో 18 గుంటల భూమి మా అన్నదమ్ముల పేర ఉండగా నా అనారోగ్యం వల్ల నా తమ్ముడిని ఒప్పించి ఇర్విన్ గ్రామ వాసులకు విక్రయించినట్లు తుమ్మ శౌరెడ్డి పేర్కొన్నారు. ఇదే భూమిపై రెడ్డి పురం గ్రామానికి చెందిన తుమ్మ రాజారెడ్డి ఆయన కుమారులు మా నాన్న తాతల నుంచి 13 గుంటల భూమి ఉందని ఆ భూమిలో మేమే పొజిషన్ లో ఉన్నట్లు తప్పుడు పత్రాలు సృష్టించి భూ సవరణ కోసం దరఖాస్తు చేయగా రెవిన్యూ అధికారులు విచారణ జరిపి తిరస్కరించారని వారు ఊరుకోకుండా నా కుమారుడిని మా కుటుంబ సభ్యులను చంపివేస్తామని తుమ్మ మారెడ్డి బెదిరింపులకు దిగుతున్న విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు శౌరెడ్డి అన్నారు. ఈ భూమిపై వారికి ఎలాంటి హక్కులు లేకున్నా కొందరిని దౌర్జన్యంగా మా పొలం లో ఖడీలు వేసేందుకు ప్రయత్నిస్తున్న విషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని మాకు చెందిన భూమి పై మాకే హక్కులు ఉంటాయనే విషయాన్ని ఇప్పటికైనా ఆక్రమణదారులు గుర్తించాలని శౌరెడ్డి పత్రిక ముఖంగా సూచించారు.

# గాంధారి మండల యువతి అమెరికాలో ఎమ్ ఎస్ పట్టా ..



గాంధారి మే 17 (ప్రజాదర్బర్ ప్రతినిధి) కామారెడ్డి జిల్లా గాంధారి మండలం పోతంగల్ కలన్ గ్రామానికి చెందిన మామిడి సత్యం గంగామణి దంపతుల కుమార్తె శ్రీ విద్య తన పట్టుదలతో అంతర్జాతీయ స్థాయిలో విజయాన్ని సాధించారు. చిన్ననాటి నుంచే చదువులో ప్రతిభ కనబరుస్తూ అనేక సవాళ్లను అధిగమిస్తూ ముందుకు సాగారు.

హైదరాబాద్లో బీటెక్ పూర్తి చేసిన అనంతరం ఉన్నత విద్య కోసం అమెరికాకు వెళ్లిన ఆమె అక్కడ మాస్టర్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మెనేజ్మెంట్ (మీా అఅ ూఏఅవఅఏవ ఖఅస ుఎఏష్ట్రఅశీశ్రీశీస్త్రఎ ఎఎఖుస్త్రవఎవత్ )కోర్సును విజయవంతంగా పూర్తి చేసి పట్టా పొందారు. విదేశీ విద్యలో ఎదురైన భాష, వాతావరణం, ఒత్తిడి వంటి సమస్యలను ఎదుర్కొని తన లక్ష్యాన్ని చేరుకున్నారు. ఈ సందర్భంగా "ప్రజాదర్బర్" ప్రతినిధితో ఫోన్ లైన్ ద్వారా మాట్లాడిన ఆమె భావోద్వేగంగా స్పందిస్తూ, తన విజయానికి తల్లిదండ్రుల త్యాగం, ప్రోత్సాహం మరియు గురువుల మార్గదర్శకత్వమే ప్రధాన కారణమని తెలిపారు. తన విజయాన్ని కుటుంబానికి అంకితం చేస్తూ గ్రామానికి గర్వకారణంగా నిలిచారు.ఈ విజయం గ్రామ యువతకు ఉన్నత విద్య వైపు ప్రేరణగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేం దుకు కమిటీ ఏర్పాటు హర్షనీయం : కాంగ్రెస్

**సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు**



మల్కాజిగిరి, మే17,(ప్రజాదర్బార్) :తెలంగాణ ఉద్యమకారుల గుర్తించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయటం హర్ష నీయమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం మల్కాజిగిరి సర్కిల్ ఆనంద్ బాగ్ లోని మైనంపల్లి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకుడు, తెలంగాణ ఉద్యమ కారుడు గుండా నిరంజన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భం గా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఉద్యమకారు ల పాత్ర కీలకమైనదన్నారు. ఉద్యమకారుల ను గుర్తించేందుకు, రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు కేకే ఛైర్మన్ గా కమిటీని ఏర్పాటు చేయడం హర్షించ దగ్గ విషయమన్నారు. మల్కాజిగిరిలో ఉద్యమకారులను గతం లోనే మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు గుర్తించి, వారికి చేదోడు వాదోడుగా ఉంటూ వారి అవసరాలకు ఆదుకుంటున్నా రని చెప్పారు. ఉద్యమకారులకు ఏ ఆపద ఉన్న ఆదుకునే నాయకునిగా మైనంపల్లి ముందున్నారని తెలిపారు. గత ఏడాదిలోనే కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఉద్యమ కారులను గుర్తించి లిస్ట్ తీసుకొని ఎవరైతే ఉద్యమంలో చురుకుగా పాల్గొని, నేడు కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్నారో వారి లిస్ట్ అధిష్టానం పంపిం చడం జరిగిందని చెప్పారు. తెలంగాణ ఉద్య మకారులను గుర్తించే కమిటీ ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిరిగిరి నర్సిం గ్ రావు, సంతోష్ రాందాస్, నయీంఖాన్, మోతే సాయికుమార్,పార్థసారథి,ములుగు శ్రీనివాస్, కుమార్, రాగంరాజు, గడ్డం నరేష్, అరుణ్ కుమార్, కార్తీక్,.గఫూర్, రాజు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా హ్యాపీ సండే కార్యక్రమం






**"ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు జిల్లా కేంద్రం లోని స్టేడియం కమాన్ – ప్రధాన రోడ్డు కూడలి వద్ద మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో హ్యాపీ సండే.**

మహబూబునగర్, మే 17(ప్రజాదర్బార్): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు జిల్లా కేంద్రం లోని స్టేడియం కమాన్ – ప్రధాన రోడ్డు కూడాలి వద్ద మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో "హ్యాపీ సండే" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల చేత సాంస్కృతిక, నృత్య కార్యక్రమాలు, డాన్స్ ప్రదర్శనలు, మ్యాజిక్ షో, యోగ ఆసనాలు, మిమిక్రీ షో ప్రేక్షకుల ను అలరించాయి. సీనియర్ సిటిజన్ల డాన్స్ ప్రదర్శనలు, అలాగే విద్యార్థుల కరాటే ప్రదర్శనలు కాకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు స్టాళ్లు ఏర్పాటు చేసి వారు తయారు చేసిన పౌష్టికాహార పదార్థాలు మరియు ఇతర వస్తువులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు మరియు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# దిగుమతుల ఉద్ధృతి



## 19 శాతం పెరుగుదల

### 34.68 బిలియన్ డాలర్లకు వాణిజ్య లోటు ఎగుమతులు అంతంతే..

ముంబయి : భారత ఉత్పత్తులు విదేశీ మార్కెట్లలో వెలవెలపోతోన్నాయి. ఈ ఏడాది లో సరుకుల ఎగుమతులు అంతంత మాత్రంగానే నమోదు కాగా.. దిగుమతులు అమాంతం పెరిగాయి. దీంతో వాణిజ్యలోటు ఏకంగా 34.08 బిలియన్ డాలర్లు ఎగిసింది. ఇది భారత కరెన్సీలో దాదాపు రూ.3 లక్షల కోట్లకు సమానం. ఎగుమతుల కంటే ఈ మొత్తం విలువ చేసే దిగుమతులను అదనంగా నమోదు కావడం తీవ్ర ఆందోళకరం. రాయిటర్స్ లాంటి అంతర్జాతీయ ఏజెన్సీలు 26 బిలియన్లు కంటే తక్కువ లోటు ఉండొచ్చని అంచనా వేయగా.. వాస్తవ గణాంకాలు ప్రమాద ఘంటికలను మోగిస్తోన్నాయని నిపుణులు భావిస్తున్నారు. భారత ఆర్థిక వ్యవస్థకు వాణిజ్య పరంగా నెల గట్టి ఎదురుదెబ్బనే అని పేర్కొంటున్నారు. సోమవారం కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ప్రధానంగా బంగారం, వెండి దిగుమతులు అదుపులేకుండా పెరగడమే ఈ భారీ లోటుకు కారణమైంది. మరోవైపు ఎగుమతుల్లో పురోగతి లేకపోవడం లోటును అమాంతం పెంచింది. బంగారం, వెండి రవాణా భారీగా పెరగడంతో దిగుమతుల విలువ 63.55 బిలియన్ల డాలర్ల నుండి ఏకంగా 19 శాతం ఎగిసి 71.24 బిలియన్లకు పెరిగింది. ఈ పరిణామం దేశ విదేశీ మారక నిల్వలపై ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. ఇదే సమయంలో ఎగుమతులు మాత్రం 0.6 శాతం పెరిగి 36.56 డాలర్లకు పరిమితమయ్యాయి. ఎగుమతులు తగ్గి దిగుమతులు పెరగడంతో వాణిజ్య లోటు ఏర్పడుతుంది. వాణిజ్య కార్యదర్శి రాజేష్ అగర్వాల్ మాట్లాడుతూ.. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్- కాలంలో భారతదేశ ఎగుమతులు 2.22 శాతం పెరిగి 366.63 బిలియన్లకు చేరుకున్నాయని తెలిపారు. పూర్తి ఆర్థిక సంవత్సరంలో వస్తువులు, సేవల ఎగుమతులు 860 బిలియన్లను దాటవచ్చు అని ఆయన ఆశాభావం వ్యక్తం చేసినప్పటికీ, ప్రస్తుత లోటు పెరుగుదల ఆందోళనకరంగానే ఉంది.

అమెరికా గతంలో విధించిన 50 శాతం భారీ సుంకాల ప్రభావం వాణిజ్య గణాంకాలపై స్పష్టంగా కనిపిస్తోంది. ట్రంప్ ప్రభుత్వం ఈ సుంకాలను 18 శాతానికి తగ్గిస్తున్నట్లు ప్రకటించినా.. దానికి ప్రతిగా రష్యాచమురు కొనుగోళ్లను భారత్ తగ్గించుకోవాల్సి రావడం, అమెరికా వస్తువుల దిగుమతులను రెట్టింపు చేయాల్సి రావడం వంటి షరతులు భారతవాణిజ్య వ్యూహానికి సవాలుగా మారనున్నాయి. మార్చిలో జరగనున్న భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం తర్వాతే ఈ సుంకాల తగ్గింపు పూర్తిస్థాయిలో అమల్లోకి రానుంది, అప్పటివర కు ఎగుమతిదారులు ఒత్తిడిని ఎదుర్కోక తప్పని పరిస్థితి నెలకొంది.

# డ్రైవింగ్ లైసెన్స్ పై స్పెషల్ డ్రైవ్




హైదరాబాద్: హైదరాబాద్ వాహనదారులకు అలర్ట్. నగరంలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు మరో కీలకనిర్ణయం తీసుకున్నారు. ఇక నుంచి సరైన డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకోనున్నారు. మార్చినుండి నిరంతరాయంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి చర్యలు తీసుకుంటామని సిటీ పోలీసులు హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం లైసెన్స్ లేని డ్రైవర్ల వల్లే జరుగుతున్నాయని తాజాగా నగర ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో.. వాహనదారులు తప్పనిసరిగా ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్ వెంట ఉంచుకోవాలని సూచిస్తున్నారు. లైసెన్స్ లేని వారు వెంటనే సంబంధిత ఆర్టీఏ ఆఫీసు నుంచి దానిని పొందాలని కోరుతున్నారు.కేవలం వాహనం రోడ్లపై నడిపేవారే కాకుండా.. లైసెన్స్ లేని వ్యక్తులకు తమ వాహనాలను ఇచ్చే యజమానులపై కూడా ఇక నుంచి చట్టపరమైన చర్యలుతీసుకోనున్నట్లు పోలీసులు వెల్లడించారు. నిబంధనల ప్రకారం.. వాహనం నడిపే అర్హత లేని వారికి వాహనాలు ఇవ్వడం నేరమని చెబుతున్నారు.

దీనివల్ల భారీ జరిమానాలతో పాటుగా ఇతర చట్టపరమైన ఇబ్బందులు సైతం ఎదుర్కోవాల్సి వస్తుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతూ ప్రమాదానికి గురైతే.. సదరు వాహనానికి ఇన్సూరెన్స్ క్లెయిమ్ వర్తించదని అంటున్నారు. దీనివల్ల బాధితులకు లేదావాహన యజమానులకు తీవ్రమైన ఆర్థిక భారంతో పాటు చట్టపరమైన చిక్కులు ఎదురవుతాయని చెబుతున్నారు. ప్రజా భద్రత, రహదారి నియమాలపట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అంటున్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పోలీసులకు సహకరించాలని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కోరుతున్నారు.ఇక ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి కొందరు వాహనాలు నడుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. పెండింగ్ చలాన్ల నుంచి తప్పించుకోవడానికి నంబరు ప్లేటును ట్యాంపర్ చేస్తున్నట్లు తెలిపారు. అటువంటి వాహనదారులపై నగర ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. వాహ నంబర్ ప్లేట్ల అంకెలు మార్చడం, నంబరు ప్లేటుపై మాస్కులు తగిలించడం, అంకెలు స్పష్టంగా కనిపించకుండా రంగు పూయడం వంటి చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవంటున్నారు. భారీ జరిమానాతో పాటు క్రిమినల్ కేసులు సైతం ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

# దేవుళ్ల దగ్గర 550 కిలోల బంగారం!



హైదరాబాద్: బంగారం ధర పరుగులు పెడుతోంది. సామాన్యులకు అందనంత దూరం వెళ్లిపోయింది. గత ఏడాది క్రితం వరకు తులం రూ. లక్షకు దిగువగా ఉన్న బంగారం ప్రస్తుతం లక్షన్నరకు పైగానే ఉంది. ఈ విషయం అటుంచితే కొందరు భక్తులు తమ ఇష్టదైవాలకు బంగారం సమర్పిస్తుంటారు. బంగారం కొనుగోలు చేసి ఉంగరాలు, కిరీటాలు, కంఠాభరణాలు, ఇతర ఆభరణాలు వంటివి చేయించి దేవుళ్లకు సమర్పిస్తుంటారు. మరికొందరు బంగారు బిస్కెట్లు, నాణేలు, బంగారం ముక్కలను హుండీలో వేస్తుంటారు ఇంకొందరు తమ కుటుంబ వారసత్వంగా వచ్చిన ఆభరణాలనే నేరుగా దేవుడికి అర్పిస్తున్నారు. ఇలా బంగారంతో పాటు వెండి వస్తువులను కూడా దేవుళ్లకు కానుకగా ఇస్తుంటారు.అయితే తెలంగాణలోని ప్రధాన దేవాలయాల వద్ద ఉన్న బంగారం నిల్వలు ఎంతో తెలుసా..? ప్రధాన ఆలయాలైన యాదగిరిగుట్ట లక్ష్మీ నర్సింహ్మా స్వామి, భద్రాద్రి రామయ్య వద్ద ఎంత బంగారం ఉండి ఉంటుందో ఆలోచించారా..? ఆ వివరాలు తాజాగా బయటకు వచ్చాయి. తెలంగాణ వ్యాప్తంగా అన్ని ప్రధాన ఆలయాల్లో కలిపి మె?త్తం 550 కిలోల బంగారం, 29,582 కిలోల వెండి ఉన్నట్లు తాజాగా దేవాదాయశాఖ గుర్తించింది. ప్రస్తుతం బంగారం కిలో ధర దాదాపుగా రూ.1.50 కోట్లు ఉంది. ఈ లెక్కన 550 కిలోల బంగారం విలువ రూ.800 కోట్లపైగానే ఉంటుందని దేవాదాయశాఖ అధికారులు చెబుతున్నారు. ఇక 29,582 కిలోల వెండి విలువ కూడా సుమారు రూ.843 కోట్లుగా ఉందని అంటున్నారు. ఈ రెండూ కలిపితే రాష్ట్రంలోని దేవాలయాల మొత్తం బంగారం, వెండి సంపద విలువ దాదాపు రూ.1,650 కోట్లకు చేరుతుందని చెబుతున్నారు.యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మొత్తం 112 కిలోల బంగారం ఉంది. అందులో 65 కిలోలు విమాన గోపురానికి ఉపయోగించగా.. ఇంకా 37 కిలోల బంగారం నిల్వలున్నాయి. మరో 9.768 కిలోలు గోల్డ్ బాండ్ల రూపంలో బ్యాంకుల్లో ఉన్నాయి. 1,742 కిలోల వెండి ఆలయంలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఆ తర్వాత భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో 67.14 కిలోల బంగారం, 1,025.44 కిలోల వెండి ఉన్నాయి. ఇందులో 9 కిలోల బంగారాన్ని గోల్డ్ బాండ్ రూపంలో ఉంచినట్లు అధికారులు తెలిపారు. బాసర సరస్వతి క్షేత్రంలో అమ్మ వారికి 15 కేజీల బంగారం, 821 కేజీల వెండి ఉన్నాయి. ఇందులో 12.34 కేజీల బంగారాన్ని వివిధ బ్యాంకులో గోల్డ్ డిపాజిట్‌గా ఉంచినట్లు దేవాదాయశాఖ అధికారులు తెలిపారు

# అంతా జెనీమయం!




హైదరాబాద్: మీరు ఏది కోరుకుంటే దాన్ని నెరవేర్చే 'అల్లావుద్దీన్ అద్భుత దీపం' గురించి వినే ఉంటారు కదా? ఇప్పుడు టెక్ ప్రపంచంలో అలాంటి ఓ మ్యాజిక్‌నే నిజం చేయబోతున్నది గూగుల్. అవును.. సుందర్ పిచాయ్ఇటీవల ప్రకటించిన'ప్రాజెక్ట్ జెనీ' ఇప్పుడు ఇంటర్నెట్ లోకంలో ప్రకంపనలు సృష్టిస్తున్నది. 'ఇది ఈ లోకానికి చెందని టెక్నాలజీ' అని గూగుల్ సీఈవో వర్ణించారంటే.. మనం ఊహించే ఏఐ కంటే ఇది ఎన్నిరెట్లు పవర్‌ఫుల్‌గాఉండబోతున్నదో అర్థం చేసుకో వచ్చు. అసిస్టెంట్ నుంచి అడ్వైజర్ వరకు.. మీ ప్రతి అవసరాన్ని ముందే పసిగట్టేస్తుందట ఈ సరికొత్త 'డిజిటల్ జెనీ'. ఇప్పటివరకూ చూసిన చాట్‌బాట్లు మనం అడిగిన దానికి మాత్రమే సమాధానం ఇస్తాయి. కానీ 'ప్రాజెక్ట్ జెనీ' అలా కాదు. ఇది మీ అవసరాలను, మీ ఆలోచనలను ముందే పసిగట్టే.. ఓ 'ప్రోయాక్టివ్ ఏఐ'.

మల్టీ-మోడల్ పవర్: ఇది కేవలం టెక్ట్స్ మాత్రమే కాదు.. మీరు చూస్తున్నది, వింటున్నది.. అంతేకాదు.. మీ చుట్టూ ఉండే పరిసరాలను కూడా అర్థం చేసుకుంటుంది. మీరు ఏదైనా పనిలో ఇబ్బంది పడుతుంటే.. మీరు అడగకముందే 'నేను సహాయం చేయనా?' అని అడుగుతుంది. అందుకే దీన్ని గూగుల్ తన అత్యంత శక్తిమంతమైన ఏఐ మోడల్‌గా పేర్కొంటున్నది. సుందర్ పిచాయ్ దీన్ని అంతలా పొగడటానికీ ఓకారణం ఉంది. ఇది కేవలం సాఫ్ట్‌వేర్ మాత్రమే కాదు. మన దైనందిన జీవితంలో ఓ భాగం కాబోతున్నది. మనిషికి, యంత్రానికి మధ్య ఉన్న దూరాన్ని తగ్గించే ఓ అద్భుత వంతెన ఇది. మనిషి టెక్నాలజీని వాడే విధానాన్నే పూర్తిగా మార్చేయబోతున్నది. మీ ఫోన్, ల్యాప్‌టాప్, చివరికి మీ ఇంటి స్మార్ట్ డివైజ్‌లతో అనుసంధానమై.. ఓ అదృశ్య నేస్తంలా మీకు తోడుగా ఉంటుంది. మీరు బిజీగా ఉన్నప్పుడు మీ మెయిల్స్ షెడ్యూల్ చేయడం మొదలుకొని, మీ మూడ్‌ను బట్టి మ్యూజిక్ ప్లే చేయడం వరకూ అన్నీ ఈ 'జెనీ'నే చూసుకుంటుంది.

ఏఐ రేసులో గూగుల్ మార్క్!: ఏఐలో మైక్రోసాఫ్ట్, ఓపెన్ ఏఐ వంటి దిగ్గజాలు పోటీ పడుతున్న తరుణంలో.. 'ప్రాజెక్ట్ జెనీ'తో గూగుల్ తన ఆధిపత్యాన్ని చాటుకోవాలని చూస్తున్నది. ఇందులో వాడిన అల్గారిథమ్స్ మునుపెన్నడూ లేనివిధంగా అత్యంత వేగంగా డేటాను ప్రాసెస్ చేస్తాయి. కేవలం ఇన్ఫర్మేషన్ ఇవ్వడమే కాదు.. క్లిష్టమైన సమస్యలకు పరిష్కారాలనూ సూచిస్తుంది. ఈ ప్రాజెక్ట్ మన చేతుల్లోకి వస్తే.. 'స్మార్ట్ లైఫ్'అనే పదానికి కొత్త నిర్వచనం లభిస్తుందనడంలో సందేహం లేదు. టెక్నాలజీ మన ఊహల కంటే వేగంగా దూసుకెళ్తున్నది. అల్లావుద్దీన్ దీపంలోని జెనీ.. కేవలం మూడు కోరికలే తీరుస్తుంది.

# జీడీపీలో వైజాగ్ ఫస్ట్

విశాఖపట్టణం, : ఏపీ ప్రభుత్వం జిల్లాల వారీగా స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయం లెక్కలు విడుదల చేసింది. విశాఖపట్నం టాప్ ప్లేస్‌లో నిలిచింది. సీఎం చంద్రబాబు మంత్రులు, కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయం ప్రతి ఐదేళ్లకూ రెట్టింపు అయ్యేలా ప్రణాళికలు చేపట్టాలని చంద్రబాబు అధికారుల్ని ఆదేశించారు. ప్రజల జీవన ప్రమాణాలకు తలసరి ఆదాయం ప్రతీక అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారీగా స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయంలో విశాఖపట్నం అదరగొట్టింది.. మొదటి స్థానంలో నిలిచింది. ఎన్టీఆర్ జిల్లా స్థూల ఉత్పత్తిలో రెండో స్థానంలో నిలిచింది. అయితే తలసరి ఆదాయంలో మాత్రం మూడో ప్లేస్‌లో నిలిచింది. ముఖ్యమంత్రి చంద్ర బాబు అమరావతిలో సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులతో స మావేశం నిర్వహించారు. జాతీయ ఆర్థిక సర్వే, జీఎస్‌డీపీ, జీడీపీలపై అధికారులతో చర్చించారు. ఈమేరకు ప్రభుత్వం జిల్లాల వారీగా స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయం గణాంకాలను (2025-26 ఆర్థిక సంవత్సరా నికి సంబంధించిన ముందస్తు అంచనాలు) విడుదల చేసింది.జిల్లాల వారీగా జీడీపీ ముందస్తు అంచనాలు ఇలా ఉన్నాయి. విశాఖపట్నం- రూ.1,60,771 కోట్లు, ఎన్టీఆర్ జిల్లా- రూ.1,05,173 కోట్లు, కృష్ణా జిల్లా-రూ.98,801 కోట్లు, తిరుపతి జిల్లా-రూ.98,526 కోట్లు, ఏలూరు జిల్లా-రూ.88,543 కోట్లు,నెల్లూరు జిల్లా-రూ.85,444 కోట్లు, గుంటూరు జిల్లా- రూ.83,618 కోట్లు, కడప జిల్లా- రూ.79,617 కోట్లు, అనంతపురం జిల్లా- రూ.76,849 కోట్లు, కాకినాడ జిల్లా-75,342 కోట్లు, పశ్చిమ గోదావరి జిల్లా-రూ.73,970 కోట్లు, తూర్పుగోదావరి జిల్లా-రూ.70,512 కోట్లు, శ్రీ సత్యసాయి జిల్లా-రూ.63,190 కోట్లు, అనకాపల్లి జిల్లా-రూ.60,146 కోట్లు, కర్నూలు జిల్లా-రూ.54,452 కోట్లు, పల్నాడు జిల్లా-రూ.49,596 కోట్లు, చిత్తూరు జిల్లా రూ.49,303 కోట్లు, నంద్యాల జిల్లా-రూ.48,531 కోట్లు

# మంచిర్యాల జిల్లాలో కొర్రమీను క్లస్టర్

అదిలాబాద్: తెలంగాణలో కొర్రమీను క్లస్టర్ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మంచిర్యాల జిల్లాలో ఈ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్ లోక్‌సభలో స్పష్టం చేశారు. దాంతో పాటుగా హైదరాబాద్ నగరంలో అతిపెద్ద హోల్‌సేల్ చేపల మార్కెట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇవి అందుబాటులోకి వస్తే తక్కువ ధరకే చేపలు దొరకనున్నాయి.తెలంగాణకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో ప్రత్యేకంగా కొర్రమీను క్లస్టర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. దాంతో పాటుగా నాలుగు పట్టణాల్లో ఫుడ్ స్ట్రీట్ల ఏర్పాటుకు సాయం చేస్తామంది. ఈ మేరకు లోక్‌సభలో కేంద్ర మత్స్యశాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ స్పష్టం చేశారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు బదులిచ్చిన ఆయన ప్రధాన మంత్రి మత్స్య యోజన కింద తెలంగాణలో రూ.196.80 కోట్ల విలువైన ప్రతి పాదనలకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. రాజధాని హైదరాబాద్ నగరంలో అత్యాధునిక హోల్‌సేల్ చేపల మార్కెట్, మంచిర్యాల జిల్లాలో కొర్రమీను ఉత్పత్తి, ప్రాసెసింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారుఇక రాష్ట్రంలోని మరో నాలుగు పట్టణాల్లో హెల్తీ అండ్ హైజీనిక్ ఫుడ్ స్ట్రీట్స్ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర మంత్రి ప్రతాప రావు జాదవ్ ప్రకటించారు. బీఆర్ఎస్ ఎంపీ సురేష్ రెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు సమాధానం ఇచ్చారు. హైదరాబాద్ శివారు నార్సింగి, వరంగల్, నల్లగొండ, సిద్ధిపేటలో జాతీయ ఆరోగ్య మిషన్ కింద వీటిని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఒక్కో ఫుడ్ స్ట్రీట్‌కు రూ.కోటి చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లోని పత్తి రైతుల కోసం సీసీఐ కొనుగోలు కేంద్రాల సంఖ్యను కూడా పెంచినట్లు కేంద్ర జౌళి శాఖ సహాయ మంత్రి పవిత్ర మార్గరీటా వెల్లడించారు. ఓబీసీ రిజర్వేషన్లకు సంబంధించిన వార్షిక ఆదాయ పరిమితిని పెంచే ప్రతిపాదన ఏదీ తమ వద్ద లేదని కేంద్ర మంత్రి బీఎల్ వర్మ వెల్లడించారు.కాగా, హైదరాబాద్ నగరంలో అతిపెద్ద చేపల మార్కెట్, మంచిర్యాలలో కొర్రమీను క్లస్టర్ ఏర్పాటు చేయటం ద్వారా తక్కువ ధరకే చేపల లభించే ఛాన్స్ ఉంది. ప్రస్తుతం తెలంగాణలోని చెరువులతో పాటు ఏపీ సముద్రతీరం నుంచి ఎక్కువగా చేపలు వస్తుంటాయి. అయితే సుదూర ప్రాంతాల నుంచి చేపలు దిగుమతి చేసుకుంటుండటం వల్ల చేపల ధరలు ఎక్కువగా ఉంటున్నారు.

# ఏపీ పరిస్థితి ఇంత దారుణమా..?

గుంటూరు: ఆంధ్రప్రదేశ్‌లో బుధవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. అయితే ఇంతలో కేంద్రం పార్లమెంట్‌లో పెట్టిన ఓ నివేదిక ఇక్కడ రాజకీయ చిచ్చు రేపింది. ఆంధ్రప్రదేశ్‌లోని రైతు అప్పుల ఊబిలో ఉన్నాడని చెప్పిన రిపోర్టు సంచలనంగా మారుతోంది. అయితే దీన్ని అధికార ప్రతిపక్షాలు ఇరువురు కూడా బురద చల్లేలా ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. దేశానికి వెన్నెముక రైతు అని గర్వంగా చెప్పుకునే రైతు అప్పుల భారతంతో కుంగిపోతున్నాడని పార్లమెంట్‌లో కేంద్రం కీలక నివేదిక బయటపెట్టింది. ఆంధ్రప్రదేశ్‌లోని రైతు కుటుంబాలు దేశంలోనే అత్యధిక అప్పుల భారంతో ఉన్నాయనేది చేదు నిజం. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన తాజా గణాంకాలు చూస్తుంటే ఏపీలో రైతు దీనస్థితి ఏంటో కళ్లకు కట్టినట్టు కనిపిస్తోంది. ఫిబ్రవరి 10న లోక్‌సభలో ఏపీ రైతు అప్పులపైఒక కీలక చర్చ జరిగింది. దీనిపై కేంద్ర వ్యవసా య శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు.

ఈ ప్రకటన ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో రైతులు ఎంతటి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారో దేశానికి స్పష్టమైంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా ఉన్న రైతులతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ రైతుల అప్పులే అత్యధికంగా ఉన్నట్టు తేలింది. మంత్రి శివరాజ్ సింగ్ వెల్లడించిన గణాంకాల ప్రకారం జులై 2018-జూన్ 2019 మధ్య కాలానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లోని ఒక సగటు రైతు కుటుంబం అప్పు 2,35, 554 రూపాయలుగా ఉంది. ఇది కేవలం ఒక అంచనా మాత్రమే కాదు. ప్రభుత్వ రికార్డుల్లో నమోదైన వాస్తవం. అంటే మన రాష్ట్రంలో ఒక సాధారణ రైతు కుటుంబం సుమారు రెండు లక్షల ముప్పై ఐదు వేల రూపాయల అప్పుతో కాలం వెళ్లదీస్తోంది. పక్కనే ఉన్న తెలుగు రాష్ట్రం తెలంగాణతో పోల్చి చూసినా ఏపీ పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. తెలంగాణలో ఒక రైతు కుటుంబం సగటు అప్పు 1,52, 113రూపాయలుగా ఉంది. అంటే ఏపీ కంటే ఇది చాలా తక్కువ. భారత్‌లో మొత్తం మీద ఒక రైతు కుటుంబం సగటు అప్పు కేవలం 74, 121 రూపాయలు మాత్రమే. జాతీయ సగటు 74వేలు ఉంటే ఏపీలో అది 2.35 లక్షలకు చేరడం ఆందోళనకరంగా ఉంది. దేశ సగటు కంటే ఏపీలో రైతులు దాదాపు మూడు రెట్లు ఎక్కువ అప్పుల్లో ఉన్నారని లెక్కలు చెబుతున్నాయి. కేంద్ర మంత్రి ప్రకటన ద్వారా అప్పుల భారం అయితే తెలిసింది కానీ, సామాన్యంగా రైతుకు ఈ తిప్పలు ఎందుకు వస్తాయో అందరికి తెలిసిందే.

పెట్టుబడి పెరగడం, గిట్టుబాటు ధర లేకపోవడం, ప్రకృతి వైపరిత్యాలు వంటి ఎన్నో కారణాలు రైతును అప్పుల వైపు నెడుతున్నాయి. ఒక్కో రైతు కుటుంబంపై ఇంత భారీ స్థాయిలో అప్పు ఉండటం అనేది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపుతుంది. పార్లమెంట్ సాక్షిగా బయటపడిన ఈ లెక్కలు

# విశ్వవిద్యాలయాల్లో తుకిడే గ్యాంగులు..!



న్యూఢిల్లీ: ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివ ర్సిటీ భారత వ్యతిరేక కార్యకలాపాలకు కేంద్రంగా ఉంటూ వచ్చింది. తుకిడే గ్యాంగులు ఇందులోనే ఉన్నాయి. పాకిస్తాన్ అనుకూల నినాదాలు బలంగా వినిపించేవి. అక్కడి ప్రొఫెసర్లు కూడా తప్పుడు చరిత్రను నేర్పించారు. పాలస్తీనాకు అనుకూలంగా విద్యార్థుల మైండ్ మార్చి రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. అయితే ఈ యూనివర్సిటీలో కనీ విని ఎరుగని సంఘటన జరిగింది. ఈ యూనివర్సిటీలో విద్యార్థుల ఇష్టారాజ్యం కొనసాగేది. కానీ, గతంలోలాగా ఇప్పుడు నడదు అని అధికారులు షాక్ ఇచ్చారు.గతేడాది నవంబర్ 20న యూనివర్సిటీ లైబ్రరీలో విద్యార్థులు ఫేసియల్ రికగ్నిషన్ వ్యవస్థను ధ్వంసం చేశారు. ఆవేశ ప్రసంగాలు చేశారు. అడ్డుకోబోయిన ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లపై దాడి చేశారు. అయితే తాము ఏం చేసినా చెల్లుతుందనే విధంగా వ్యవహరించారు. కానీ, అధికారులు దీన్ని తీవ్రంగా తీసుకుని ప్రాక్టోరియల్ విచారణ ఆదేశించారు. విచారణ నివేదిక అందిన తర్వాత అధికారులు చర్యలు మొదలు పెట్టారు. ఐదుగురు విద్యార్థులపై ఏడాది రస్టికేషన్ విధించారు. వీరిలో స్టూడెంట్స్ యూనియన్ సెక్రటరీ గోపిక బాబు, అధ్యక్షురాలు అతిథి మిశ్రా, సునీల్ యాదవ్, దానిస్ అలీ, నితీష్ కుమార్ ఉన్నారు. వర్సిటీ ఖాళీ చేసి వెళ్లిపోవాలని ఆదేశించారు. శిక్ష పూర్తయిన తర్వాత కూడా రూ.19 వేల జరిమానా చెల్లించాలని పేర్కొన్నారు.జేఎన్‌యూలో భారత వ్యతిరేక కార్యకలాపాలు, తప్పుడు చరిత్ర బోధన, పాక్ అనుకూల నినాదాలు గతంలో సంచలనం చేశాయి. అధికారులు రాజకీయ జోక్యాలు ఆగమాత్రమే

# ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్

**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నగర మేయర్ జి.మమత**






మహబూబునగర్ అర్బన్, మే 17(ప్రజాదర్బార్):
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి మహబూబ్ నగర్ నగర మేయర్ జి. మమత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలుస్తోందని, నేడు దేశానికి రోల్ మోడల్ గా మారిందని అన్నారు. మన ఎమ్మెల్యే ఎన్నో శ్రీనివాస్ రెడ్డి విద్య పైనే కాకుండా ప్రతిరంగంలోని వారందరూ మహబూబ్నగర్ నియోజకవర్గం మొదటి స్థానంలో ఉండే విధంగా ప్రతి ఒక్కరూ ఈ యజ్ఞంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా విద్యార్థులైన మీరంతా మీ లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి విజయం సాధించాలని అన్నారు. ఇన్చార్జి ప్రిన్సిపల్ అమీనా ముంతాజ్ జహాన్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను విద్యా వారోత్సవాల పేరుతో నిర్వహించిన ఏడు రోజుల కార్యక్రమాలు వాటి అభివృద్ధిపై జరిగిన సమీక్షను వివరించారు. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత, నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాల కల్పనకై డిగ్రీ కళాశాలలో నైపుణ్యాభివృద్ధి కోర్సులను ప్రవేశపెట్టడం ఈ ప్రణాళిక ప్రధాన లక్ష్యాలుగా ఉంటాయన్నారు. అనంతరం రాష్ట్ర మరియు జాతీయ స్థాయి క్రీడలలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని క్రీడాకారులకు సన్మానం, అలాగే దేశ్ పాండే ఫౌండేషన్ ద్వారా వివిధ రకాల కంపెనీలలో ప్లేస్మెంట్ లు సాధించిన విద్యార్థినులను కూడా సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భరతనాట్యం, కూచిపూడి, నాట్యం చేసిన విద్యార్థులు అయిన మీనాక్షి, స్నేహ నృత్య ప్రదర్శన, మహిళా సాధికారత పై ఎన్. సి. సి విద్యార్థినులు నిర్వహించిన నాటక ప్రదర్శన, తెలుగు విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఏకపాత్రాభినయం ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కన్వీనర్ డాక్టర్ ఎం ప్రవీణ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మ అనురాధ, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ జై శ్రీదేవి, డాక్టర్ హరిబాబు, డాక్టర్ లక్ష్మీనరసింహారావు, మద్దిలేటి, డాక్టర్ మార్కండేయ, స్వరూప పాల్గొన్నారు.

# చిన్నచింతకుంట మండలం ధమగ్నాపూర్ గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన రెవెన్యూ అదనపు కలెక్టర్

**– లాల్కోట చౌరస్తా వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్**



మహబూబునగర్ రూరల్, మే 17(ప్రజాదర్బార్): రెవెన్యూ అదనపు కలెక్టర్ జె ఎల్ బి హరిప్రియ ఆదివారం చినతింతకుంట మండలం లోని దమగ్నాపూర్ గ్రామంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి, పాఠశాల నిర్వహణ, సౌకర్యాలను పరిశీలించారు. అలాగే అదే మండలం లాల్కోట చౌరస్తా వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ తో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్, సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్న సర్పంచ్ పోరితేటి వెంకటేష్



పెంచికల్పేట్, మే 17, ప్రజాదర్బార్ : పెంచికల్పేట్ మండలం మొర్లిగూడ గ్రామ సర్పంచ్ పోరితేటి వెంకటేష్ మరోసారి తన మాట నిలబెట్టుకున్నారు. గ్రామానికి చెందిన ఆలం శుక్రు బాయ్ వృద్ధాప్యంతో మృతి చెందగా, ఆమె కుటుంబ సభ్యులకు అంత్యక్రియల నిర్వహణ కోసం రూ.2100 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో ఎవరు మరణించినా దహన సంస్కారాల కోసం సహాయం అందజేస్తానని చెప్పిన సర్పంచ్ వెంకటేష్, అదే విధంగా తన సేవలను కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ మెడికల్ విక్రయాలకు వ్యతిరేకంగా మే 20న దేశవ్యాప్త సమ్మె

**– విజయవంతం చేయాలని పిలుపు**






ఉప్పల్,మే17(ప్రజా దర్బార్) : ఆన్లైన్ ద్వారా మెడికల్ సంబంధిత ఉత్పత్తుల విక్రయాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఏ ఐ ఓ సి డి ఆల్ ఇండియా కెమిస్ట్స్ ఌ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ మరియు తెలంగాణ కెమిస్ట్స్ ఌ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా మే 20న సమ్మె నిర్వహించనున్నట్లు మేడ్చల్ జిల్లా కెమిస్ట్ ఌ డ్రగిస్ట్ అసోసియేషన్ ప్రకటించింది.ఆన్లైన్ మెడికల్ విక్రయాల వల్ల మెడికల్ ఏజెన్సీలు,హోల్సేల్ డీలర్లు, రిటైల్ మెడికల్ షాపులు తీవ్రంగా నష్టపోతున్నాయని అసోసియేషన్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో ఆదివారం మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లాలో పరిధిలోని ఉప్పల్ ఎస్వీఎం గ్రాండ్ హోటల్ లో కెమిస్ట్ ఌ డ్రగిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జి.వేణుగోపాల్ శర్మ, కార్యదర్శి లేగ తిరుమల రెడ్డి, కోశాధికారి నాగరాజు గారు జిల్లా లోని ముఖ్య నాయకులు మొదటి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని మెడికల్ షాపులను సమ్మెలో భాగస్వామ్యం చేయడం,బంద్ను విజయవంతం చేయడం,వ్యాపారులకు ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం వంటి అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఈ సమావేశం పలువురు కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, ఆన్లైన్ ఫార్మసీల ద్వారా నియంత్రణ లేకుండా మందుల విక్రయాలు జరగడం వల్ల చిన్న వ్యాపారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకొని మెడికల్ ఉత్పత్తుల విక్రయాలపై కఠిన నియంత్రణ అవసరమని పలువురు సభ్యులు పేర్కొన్నారు.డాక్టర్ సూచన లేకుండా కొన్ని మందులు సులభంగా అందుబాటులోకి రావడం ప్రమాదకరమని అందరు అభిప్రాయపడ్డారు.
దేశవ్యాప్తంగా జరుగనున్న ఈ సమ్మెకు అన్ని మెడికల్ షాపులు,డ్రగ్ డీలర్లు,ఏజెన్సీలు మద్దతు ఇవ్వాలని కార్యవర్గ సభ్యులు అందరు ముక్త కంఠం తో పిలుపునిచ్చారు.వ్యాపారుల హక్కులను పరిరక్షించడంతో పాటు ప్రజల ఆరోగ్య రక్షణ కోసం కూడా ఈ సమ్మె నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో అసోసియేషన్ సభ్యులు రాజెందర్, అశోక్, కిరణ్, రామక్రిష్ణారెడ్డి, టైగర్ శ్రీను,మల్లారెడ్డి,బాలరాజు,శ్రీదర్,ప్రమోద్ సదానందం, శ్రీకాంత్ వెంకట్ రెడ్డి,బాబు యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# షాద్నగర్లో మేస్త్రి పై గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో దాడి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు



రంగారెడ్డి బ్యూరో చీఫ్ 17 మే (ప్రజాదర్బార్):- రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణంలో ఆదివారం తెల్లవారుజామున దారుణ ఘటన చోటుచేసుకుంది. గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు మేస్త్రి జయరాంపై కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.చౌదర్గూడ మండలం పెద్ద ఎలికిచర్ల గ్రామానికి చెందిన జయరాం గత కొన్నేళ్లుగా షాద్నగర్లో నివాసం ఉంటూ మేస్త్రి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆదివారం తెల్లవారుజామున శివరాం నాయక్ ఆసుపత్రి సమీపంలో ఉండగా ఇద్దరు వ్యక్తులు అకస్మాత్తుగా అతనిపై దాడి చేసినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.తీవ్ర గాయాలతో కుప్పకూలిన జయరాంను స్థానికులు, పోలీసులు కలిసి వెంటనే షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్లోని ఉస్మానియా ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు.ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. పాత కక్షలు, వ్యక్తిగత విభేదాలు లేదా ఇతర కారణాలపై వివిధ కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ఈ ఘటనతో పట్టణ ప్రజల్లో ఆందోళన నెలకొంది. నిందితులను త్వరగా గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు పోలీసులను కోరుతున్నారు.

# ఉచిత కిడ్నీ పరీక్షల వైద్య శిబిరం

**– నెఫ్రాన్ ఆస్పత్రి సౌజన్యంతో ప్రజలకు శిబిరంలో ఉచిత వైద్య సేవలు**





కాజీపేట ప్రజాదర్బార్ మే 17: హనుమకొండ జిల్లా కాజీపేట షరీఫ్ దర్గా లో ఆదివారం కిడ్నీ పరీక్షల ఉచిత వైద్య శిబిరాన్ని విజయ టాకీస్రోడ్ లోని నెఫ్రాన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ రాఘవేంద్ర ప్రదీప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఉచిత కిడ్నీ వైద్య పరీక్షల శిబిరం ద్వారా సుమారు 150 మందికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఆర్ఎఫ్టి పరీక్షలు నిర్వహించి మూడు రోజులకు సరిపడా ఉచిత మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాఘవేంద్ర ప్రదీప్ మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా నెఫ్రాన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత కిడ్నీ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మూత్రపిండాల సమస్యలు ఉన్న వారిని గుర్తించి తగు వైద్య సేవలు పొందేలా అవసరం ఉన్న వారికి శస్త్ర చికిత్సలు చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించడం జరుగుతుందని పేర్కొన్నారు. వేసవిలో మూత్రపిండాల సంబంధిత వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటుందని అన్నారు. మూత్రపిండాల పనితీరు మెరుగ్గా ఉండాలంటే ప్రతి ఒక్కరు ఎక్కువ మోతాదులో నీరు సేవించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ శిబిరంలో ఆసుపత్రి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ ప్రభుత్వ అసమర్థ పాలనతోనే పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల పెంపు

**-మోడీ నీతులు వల్లించడం మానేసి పెంచిన ధరలను తక్షణమే విరమించుకోవాలి- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అశోక్, ఎండి యాకూబ్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు వెంకటాచారి- సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆటోకు తాళ్లు కట్టి లాగుతూ వినూత్న నిరసన**



తొర్రూరు టౌన్ మే 17 (ప్రజాదర్బార్): నరేంద్ర మోడీ ప్రభుత్వ అసమర్థ పాలన వల్లనే పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల పెంపుదల జరుగుతుందని... ప్రజలకు ఖర్చులు తగ్గించుకోవాలని నీతి సూత్రాలు చెబుతూ దేశ ప్రధాని మాత్రం దేశసంచారిల దేశాలు తిరుగుతూ వృధా ఖర్చులు చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం తక్షణమే పెంచిన పెట్రోల్ గ్యాస్ డీజిల్ ధరలను తగ్గించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, తొర్రూరు మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ యాకూబ్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు వెంకటాచారి లు అన్నారు. ఆదివారం సిపిఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో గాంధీ సెంటర్లో ఆటోకు తాళ్లను కట్టి లాగుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం నియంతృత్వ పాలనతో పెట్రోల్ డీజిల్ గ్యాస్ పై ధరలు పెంచి పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. తానేమో ఫ్లైట్లో దేశాలు తిరుగుతూ వృధా ఖర్చులు చేస్తూ ఆ ఖర్చుల భారాన్ని ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపుతూ దేశాన్ని అప్పుల కుప్పగా మారుస్తున్నారని అన్నారు. తాను ధరించే సూట్లు బట్టలు తాను తినే తిండి (పుట్టగొడుగులు) మీద లక్షల కోట్ల రూపాయల ఆర్థిక భారాన్ని దేశ ప్రజలపై మోపుతూ ఆర్థిక సంక్షోభానికి బాటలు వేస్తున్నది నరేంద్ర మోడీ ప్రభుత్వమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ విలాసాల ఖర్చులు బట్టలు తిండి ఖర్చుల ఆర్థిక భారం ప్రజలపై పడకుండా తగ్గించుకోవాలని హితవు పలికారు. ఐదు రాష్ట్రాల ఓట్లు అయిపోయేదాకా ఓటు మల్లన్న.. ఓట్లు అయిపోయినాక బోడి మల్లన్న అన్న చందంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ గ్యాస్ పై ధరలు పెంచిందని అన్నారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి పెంచిన ధరలను తక్షణమే విరమించు కోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల అన్ని కార్మిక సంఘాలను పార్టీలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తొర్రూరు పట్టణ కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్, సిపిఎం మండల కమిటీ సభ్యులు మర్క సాంబయ్య, నాయకులు యనమల క్రాంతి కుమార్, కొత్త వెంకట్ రెడ్డి, స్టాలిన్, గడ్డల సాయిలు, వరలక్ష్మి, పంపన శోభ, షమీనా, భాగ్యలక్ష్మి, సౌజన్య, గాలిముట్టి శోభ, సమ్మక్క, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

# యువజన, క్రీడా వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ




రాజన్న సిరిసిల్ల, మే -17, ప్రజాదర్బార్ ప్రతినిధి : ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఈ నెల 18 వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాల పోస్టర్లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. ఇందులో భాగంగా 18వ తేదీన సోమవారం జిల్లాస్థాయిలో ఉదయం ఏడు గంటలకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి బతుకమ్మ ఘాట్ వరకు 2కే రన్ ప్రోగ్రాం జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఏ రాందాసు ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. వివిధ పాఠశాలల, కళాశాలల బాల బాలికలు, యువత, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ కోచ్ లు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, క్రీడా అసోసియేషన్ సభ్యులు, ప్రెసిడెంట్లు తరలివచ్చి విజయవంతం చేయాలని రాందాస్ కోరారు. అలాగే ఈ నెల 23వ తేదీన సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్ లో నిర్వహింకానున్న జాబ్ మేళా పోస్టర్లు ఆవిష్కరించారు.

# కబ్జాకు గురవుతున్న భూదాన్ భూములకు రక్షణ ఏది సర్వోదయ మండల రాష్ట్ర అధ్యక్షులు శంకర్ నాయక్ కార్యదర్శి గిరిప్రసాద్



నాగర్కర్నూల్ ల్ జిల్లా ప్రతినిధి మే 17 (ప్రజా దర్బార్) తెలంగాణ రాష్ట్రంలో భూదాన భూములు అక్రమనకు కబ్జాకు గురి అవుతున్న మండల్ వాటికి రక్షణ లేకుండా పోయిందని నాగర్ కర్నూల్ జిల్లా సర్వోదయ మండల్ 3 మహాసభలు కల్వకుర్తి పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన సభలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర సర్వోదయ మండల్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు ఆర్ శంకర్ నాయక్,వై గిరిప్రసాద్ హాజరై విమర్శించారు.ఈ మహాసభలకు అధ్యక్షత జూపల్లి రాములు ఊహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శులు వారు మాట్లాడుతూ గాంధీ గారు స్థాపించిన సర్వోదయ మండల్ నందు వినోబాభావే పనిచేస్తూ భూమిలేని నిరుపేదల కొరకు దేశవ్యాప్తంగా 14 సంవత్సరాలు పాదయాత్ర చేసి 46 లక్షల ఎకరాల భూములను దానపూర్వకంగా స్వీకరించడం జరిగింది ఆభూములను పేదవారికి పంచుటకు1951లో భూదాన్ బోర్డు ఏర్పాటు చేసి ఆ భూములను కొంతవరకు పంపిణీ చేయడం జరిగింది. మిగులు భూములను బడా రాజకీయవేత్తలు పేదలకు పంపిణీ చేయకుండా అడ్డుపడుతూ అక్రమనకు చేస్తున్నారు

# జాడీల జాడేది..? కనుమరుగువుతున్న పింగాణి జాడీలు

## కాస్త నెయ్యి కలుపుకొని తింటే.." ఆ కిక్కే వేరబ్బా."-పెరిగిపోయిన ప్లాస్టిక్ వినియోగం.-ఊరగాయ నిల్వలకు ప్లాస్టిక్ బకెట్లు.





కొత్తూరు, మే 17 (ప్రజా దర్బార్): వేడి, వేడి అన్నంలో మామిడి కాయ,అల్లం ఊరగాయ వేసుకొని.. కాస్త నెయ్యి కలుపుకొని తింటే.. “ఆ కిక్కే వేరబ్బా”.. కానీ నేడు ఊరగాయలో ఆ రుచి కనిపించడం లేకుండా పోయింది. అందుకు ప్రధాన కారణం సరిగ్గా ఊరగాయను నిల్వవుంచక పోవడమే.తెలుగువారు ఊరగాయలు నిల్వ చేసుకునే జాడీలు క్రమేపి కనుమరుగయ్యి పరిస్థితి వస్తుంది. భారతీయ వంటకాలలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో ఊరగాయలకు శతాబ్దాల చరిత్ర ఉంది. ఈ ఊరగాయలు పాడైపోకుండా ఎక్కువ కాలం నిలువ ఉండేందుకు పింగాణి జాడీలలో నిల్వ ఉంచుతారు. ప్లాస్టిక్ లేదా లోహ పాత్రలో ఉంచడం వల్ల ఆమ్లగుణం ఉన్న పచ్చళ్ళు పాడైపోతాయి. ఎక్కువ కాలం నిల్వ ఉ ండడానికి రుచి చూడకుండా ఉండేందుకు పింగాణి జాడీలను వాడతారు. గతంలో వేసవికాలం వస్తే చాలు జాడీల అమ్మకాలు జోరు అందుకునేవి. అప్పట్లో పెద్దతరం వాళ్లు ఉండేవారు కనుక ఊరగాయలు తప్పనిసరిగా పెట్టేవారు. పాతకాలంలో జాడీలలో పచ్చళ్ళు పెట్టి, మూత పెట్టి, వాటికి బట్టకట్టి భద్రపరిచేవారు. ఇంట్లో ఊరగాయ పెడుతున్నారంటే ఉండే పండుగ వాతావరణం,హడావిడి కొత్త ఊరగాయ రుచి కోసం ఎదురుచూసే చూపులు రుచిని చూశాక కలిగే అనుభూతి వర్ణనాతీతం. తెలుగువారి భోజనంలో కొత్త ఊరగాయ ఒక ముఖ్యమైన పదార్ధం. ఇప్పుడు ఊరగాయలు పెట్టాలంటే పెద్ద ఖర్చుతో కూడిన తతంగమే కాకుండా ఎంతో చాకిరి చేయాలి. ఈ యాంత్రిక జీవనంలో అంత ఓపిక, తీరిక ఎవరికి ఉండడం లేదు. మనకు ఏ రకం ఊరగాయ కావాలన్నా ఏమాత్రం కష్టపడ అక్కర్లేకుండా మార్కెట్లో రెడీమేడ్ గా లభిస్తుంది. అంతేకాకుండా అనారోగ్య సమస్యల కారణం కూడా చాలామంది ఊరగాయల జోలికి పోవడం లేదు. ఇలా రకరకాల కారణాలవల్ల ఊరగాయలు పెట్టుకోవడం తగ్గిపోయింది. దీంతో క్రమేపి జాడీల అవసరం కూడా తగ్గిపోతుంది. వీటి అవసరం అంతగా లేకపోవడంతో జాడీల వ్యాపారంలో బతికేవారు బేరాలు లేక ఇబ్బందులు పడుతున్నారు.

జీడీ గుల్లా.



ఒకప్పుడు వేసవి కాలంలో వచ్చే రోహిణి కార్తిలో మామిడి ఊరగాయలు పెట్టే ఒక కార్తీగా పేరు గాంచింది.రోహిణి కార్తిలో ప్రధానంగా మామిడికాయ ఊరగాయ పెట్టడం సాంప్రదాయంగా ఉండేది. మామిడికాయ ఊరగాయ పింగాణి జాడీలలు పెట్టేముందు జీడిగుల్లాలో ఊరగాయ మిశ్రమాన్ని కలిపి అప్పుడు పింగాణి పాత్రలో భద్రపరిచేవారు. జీడిగుల్లలో మామిడికాయ ఊరగాయను కలిపి పెడితే దాదాపు రెండేళ్ల పాటు నిల్వ ఉండేది. ఆ ఊరగాయ జాడీని ముట్టుకోవాలంటే స్నానం చేసి ఊరగాయను తీసేవారు.అంతేకాదు పింగాణి జాడి లో నిల్వవుంచిన ఊరగాయ చాలా రుచిగా ఉండేది.ఇంట్లో జరిగే పెళ్లి, ఇతర వేడుకలలో ఈ ఊరగాయ ఎంతో ఉపయోగకరంగా ఉండేది.

- ప్లాస్టిక్ వినియోగం.

నాటి జీడీ గుల్లలు, పింగాణి జాడీలు కనుమరుగయ్యి వాటి స్థానంలో ప్లాస్టిక్ బకెట్లు వాడుకలోకి వచ్చాయి. యిప్పుడు పెట్టె ఊరగాయలు అన్ని ప్లాస్టిక్ బకెట్లలో పెట్టడం జరుగుతుంది. ప్లాస్టిక్ బకెట్లో ఊరగాయ పెట్టడం వల్ల వాటి రుచి అంతగా ఉండదు. అంతేకాదు పెట్టిన ఆరు నెలల లోపే ఊరగాయలో వున్న అమ్ల గుణం లోపించి పాడవుతుంది. ఊరగాయ ప్రియులు ఇక ఆలస్యం ఎందుకు పింగాణి జాడీలకు బయలు దేరండి.

# జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యేల చేత ఈర్ల సమ్మయ్యకు ఘన సన్మానం

## - ఎఫ్ఆర్ఎస్ లో జిల్లా టాపర్ గా నిలిచినందుకు దక్కిన అరుదైన గౌరవం - ప్రశంసాపత్రం,జ్ఞాపిక,శాలువాతో ఈర్ల సమ్మయ్యకు ఘన సన్మానం

కాల్వశ్రీరాంపూర్,మే 17(ప్రజాదర్బార్): ఆన్ లైన్ ముఖ గుర్తింపు వ్యవస్థ ( ఎఫ్ఆర్ఎస్ - ఫేషియల్ రికాగ్నిషన్ సిస్టం) లో జిల్లా టాపర్ గా నిలిచినందుకు గాను పెద్దపల్లి జిల్లా,శ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యను ఆదివారం ఉదయం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరెట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,తెలంగాణ రాష్ట్ర విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామణారావులు ఘనంగా సన్మానించారు.విద్యా వారోత్సవాల్లో భాగంగా 2025 -26 విద్యా సంవత్సరానికి గాను ఈర్ల సమ్మయ్య ఎఫ్ఆర్ఎస్ లో,పాఠశాల హాజరు శాతంలో పెద్దపల్లి జిల్లా స్థాయిలో టాపర్ గా నిలవడంతో ఆయనను జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యేలు ప్రశంసా పత్రం,జ్ఞాపికను అందజేసి,శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈర్ల సమ్మయ్య గత రెండేళ్లుగా ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా అంకితభావంతో పనిచేస్తూ,పాఠశాలలో అనేకమైన విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు.ప్రతిరోజు సకాలంలో పాఠశాలకు హాజరవుతూ పాఠశాల అభివృద్ధి,పిల్లల సర్వతో ముఖాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారు.పనిచేస్తున్న పాఠశాలకు దగ్గరలోనే నివాసం ఉ ంటూ,ప్రతిరోజు పాఠశాలలో అదనంగా రెండు గంటలు పని చేస్తూ పిల్లల్ని ఉన్నతులుగా,ఉత్తములుగా తీర్చిదిద్దుతున్నారు.తాను ఊషన్నపల్లి పాఠశాలకు వచ్చిన తర్వాత పాఠశాలలో బోర్ వేయించారు.దాతల సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్,ఫ్రిడ్జ్ ఏర్పాటు చేశారు.అధికారులు,ప్రజాప్రతినిధుల సహకారంతో రూ.30.25 లక్షలతో రెండు అదనపు తరగతి గదులతో పాటు,ఒక వంట గదిని నిర్మించి పాఠశాలను అద్భుతంగా తయారు చేశారు.పాఠశాల పిల్లలకు



నిర్దేశించిన విద్యా ప్రమాణాల్లోనూ,ఎఫ్ఎల్ఎన్ లోనూ జిల్లాస్థాయిలో అద్భుత ఫలితాలు సాధించి,రెండుసార్లు (2024-25, 2025-26) ‘జిల్లా ఛాంపియన్ స్కూల్ అవార్డు’అందుకున్నారు.పాఠశాలకు చెందిన ఇద్దరు పిల్లలు రాష్ట్రస్థాయి నీతి పద్యాల పోటీల్లో విజయం సాధించారు.ఆదర్శ,గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్షలో 13 మంది పిల్లలు అత్యంత ప్రతిభ కనబరిచి విజయం సాధించడం గొప్ప విషయంగా చెబుతున్నారు.పాఠశాలతో పాటు పిల్లల అభివృద్దే ధ్యేయంగా అహర్నిశలు కష్టపడి,అంకితభావంతో పనిచేస్తున్న ఈర్ల సమ్మయ్యను గ్రామస్తులు,మండల,జిల్లాలోని ప్రజలతోపాటు అధికారులు,ప్రజాప్రతినిధులు,మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందిస్తున్నారు. విద్యా రంగంలో ఈర్ల సమ్మయ్య చేస్తున్న అద్భుత సేవలను కొనియాడుతున్నారు.ఒకే వేదికపై జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే,డీఈవో ఇతర అధికారుల చేతుల మీదుగా సన్మానం పొందడం చాలా సంతోషంగా ఉందని ఈర్ల సమ్మయ్య తెలిపారు.

# అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించిన హెడ్మాస్టర్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మే 17 ( ప్రజా దర్బార్ ) నాగర్ కర్నూలు మండలం తూడుకుర్తి జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణంలో పదవ తరగతిలో విద్యార్థులు 500 మార్కులు దాటిన విద్యార్థులందరికీ హెడ్మాస్టర్ రఘు ఘనంగా సత్కారం చేయడం జరిగింది ఈ సంవత్సరం 500 నుంచి పైబడిన మార్కులు సాధించిన విద్యార్థులు 16 మంది ఉ న్నారు మొదటి ర్యాంకుగా నాజ్మిన్ 562 మార్కులతో నిలిచింది. రెండవ ర్యాంకుగా ఇద్దరు విద్యార్థులు 557 మార్కులతో దినేష్ మరియు సుఫియాన్ విజయఢంకా మ్రోగించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా పదవ తరగతిలో అత్యధికంగా మార్కులు సాధించి క్రింది తరగతతుల వారికి ఆదర్శంగా నిలిచిన విద్యార్థులను మనః పూర్వకంగా అభినందించారు మరియు బడిబాట7వ రోజు విద్యా విజయోత్సవంకార్యక్రమంలో విద్యార్థులు అందర్నీ ఉద్దేశించి మాట్లాడుతూ బడికి రాని పిల్లల్ని మీరందరూ కూడా మోటివేట్ చేసి పాఠశాలకు రావలసిందిగా మీ వంతు కృషి చేయాలని కోరారు,మరియు10వ తరగతిలో 500మార్కులు దాటిన విద్యార్థులు 16మందికి మెమొంటో పుష్పగుచ్ఛం లతో ప్రధానోపాధ్యాయులు మరియుఉ




పాధ్యాయ బృందం సన్మానించారు ఈ కార్యక్రమంలో సీనియర్ ఉ పాధ్యాయులు సత్యనారాయణ అంజయ్య అల్వాల వెంకట నర్సింహారెడ్డి,మురళీధర్ గౌడ్ మరియు సఫియా సుల్తానా గోపాల చారి జి రమేష్ శ్రీ మజార్ పాల్గొన్నారు

# మనీ ప్లాంట్‌ను ఇంట్లో ఈ దిక్కున అస్సలు పెట్టకండి..! ధనయోగం కలగాలంటే ఈ తప్పులు మాత్రం చేయొద్దు..

కొత్తూరు, మే 17 (ప్రజా దర్బార్): మనీ ప్లాంట్ ఇంటిలో సానుకూల శక్తిని, సంపదను పెంచుతుందని వాస్తు శాస్త్రం చెబుతుంది. ఆర్థిక లాభాలు, శ్రేయస్సు కోసం దీనిని ఆగ్నేయ దిశలో ఉంచడం శ్రేయస్కరం. ఈశాన్య దిశలో ఉంచితే ఆర్థిక నష్టాలు, అనారోగ్యాలు సంభవించవచ్చు. తీగలు నేలను తాకకుండా చూసుకోవాలి, ఎండిన ఆకులను ఎప్పటికప్పుడు తొలగించాలని పేర్కొంటున్నారు వాస్తుశాస్త్ర నిపుణులు..మనీ ప్లాంట్‌ను చాలామంది ఇళ్లల్లో పెంచుకుంటారు.. ముఖ్యంగా ఈ మొక్క గాలిని శుద్ధి చేయడంతోపాటు.. ఆకర్షవంతంగా ఉంటుంది. అయితే.. వాస్తు శాస్త్రం ప్రకారం ఈ ఇండోర్ మొక్కకు అపార ప్రాముఖ్యత కూడా ఉంది.. వాస్తు శాస్త్రం ప్రకారం.. మనీ ప్లాంట్ ను ఇంటిలో సరైన దిశలో ఉంచడం ద్వారా అదృష్టం, సంపద కలుగుతాయని భారతీయ సంస్కృతిలో బలంగా నమ్ముతారు. అనేకమంది ఇంట్లో మనీ ప్లాంట్ ఉంటే కలిసివస్తుందని భావిస్తారు. శాస్త్రీయంగా ఈ మొక్క చుట్టూ సానుకూల వాతావరణం ఉంటుందని, ఇది ఇంట్లో వారికి శక్తిని, అదృష్టాన్ని ఇస్తుందని కొందరు నమ్ముతారు. అయితే, మనీ ప్లాంట్ ను ఎక్కడపడితే అక్కడ ఉంచకూడదని వాస్తు శాస్త్రం పేర్కొంటుంది. కొన్ని ప్రత్యేక ప్రదేశాల్లో మాత్రమే దీనిని ఉ ంచడం వల్ల శుభ ఫలితాలు లభిస్తాయి.మనీ ప్లాంట్‌ను చాలామంది ఇళ్లల్లో పెంచుకుంటారు.. ముఖ్యంగా ఈ మొక్క గాలిని శుద్ధి చేయడంతోపాటు.. ఆకర్షవంతంగా ఉంటుంది. అయితే.. వాస్తు శాస్త్రం ప్రకారం ఈ ఇండోర్ మొక్కకు అపార ప్రాముఖ్యత కూడా ఉంది.. వాస్తు శాస్త్రం ప్రకారం.. మనీ ప్లాంట్ ను ఇంటిలో సరైన దిశలో ఉ ంచడం ద్వారా అదృష్టం, సంపద కలుగుతాయని భారతీయ సంస్కృతిలో బలంగా నమ్ముతారు. అనేకమంది ఇంట్లో మనీ ప్లాంట్ ఉంటే కలిసివస్తుందని భావిస్తారు. శాస్త్రీయంగా ఈ మొక్క చుట్టూ సానుకూల వాతావరణం ఉంటుందని, ఇది ఇంట్లో వారికి శక్తిని, అదృష్టాన్ని ఇస్తుందని కొందరు నమ్ముతారు. అయితే, మనీ ప్లాంట్ ను ఎక్కడపడితే అక్కడ ఉంచకూడదని వాస్తు శాస్త్రం పేర్కొంటుంది. కొన్ని ప్రత్యేక ప్రదేశాల్లో మాత్రమే దీనిని ఉంచడం వల్ల శుభ ఫలితాలు లభిస్తాయి.మనీ ప్లాంట్ ను ఎల్లప్పుడూ ఆగ్నేయ దిశలో ఉంచడం ఉత్తమం. ఇది విఘ్నేశ్వరుడికి ఇష్టమైన దిక్కుగా పరిగణిస్తారు.. ఈ దిశలో మొక్కను ఉంచడం వల్ల అదృష్టం కలిగి, ఇంటిలో శుభం కలుగుతుందని నమ్ముతారు. మనీ ప్లాంట్ ను ఈశాన్య దిశలో ఉంచితే ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా, ఇల్లు ప్రతికూలంగా మారుతుంది. గణేశు డు ఆగ్నేయ దిశలో మంచిని సూచించే దేవుడు కాబట్టి, ఈ దిశలో నాటడం వల్ల పుణ్యఫలం లభించే అవకాశం ఉంది.మనీ ప్లాంట్ తీగలు పెరిగే కొద్దీ నేలను తాకకుండా చూసుకోవాలి. తీగలు ఎదుగుతున్నప్పుడు తాడుతో కట్టి పందిరిలా అల్లుకునేలా చేయాలి.



వాస్తు ప్రకారం పెరుగుతున్న తీగలు శుభసూచకం. మనీ ప్లాంట్లు లక్ష్మీదేవి అభివ్యక్తి అని చెబుతారు, అందుకే వాటిని నేలను తాకకుండా చూసుకోవాలి. ఎండిన, పసుపు రంగులోకి మారిన పత్రాలను ఎప్పటికప్పుడు తొలగించకపోతే వాస్తు దోషం పడుతుంది. వాస్తు ప్రకారం, ఎండిన మనీ ప్లాంట్ వినాశనానికి సంకేతం, ఇది ఇంటి ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. దీనిని నివారించడానికి రోజూ నీరు పోస్తూ, ఎండిన ఆకులను కత్తిరించి తొలగించాలి. మనీ ప్లాంట్ ను ఎల్లవేళలా ఇంటి లోపల ఉంచాలి. దీనికి ఎక్కువ సూర్యకాంతి అవసరం లేదు. ఇంటి బయట మనీ ప్లాంట్ నాటడం వాస్తు ప్రకారం దురదృష్టకరం, ఎందుకంటే ఇది ఎండకు త్వరగా ఎండిపోయి, పెరుగుదలలో క్షీణతకు దారితీస్తుంది. ఇది ఆర్థిక ఇబ్బందులకు కారణం కావచ్చు. వాస్తు ప్రకారం, మనీ ప్లాంట్లను ఇతరులకు బహుమతిగా ఇవ్వకూడదు. అలా ఇస్తే శుక్ర గ్రహానికి కోపం వస్తుందని, శుక్రుడు సంపద, శ్రేయస్సుకు దేవత కాబట్టి, ఈ మొక్కను ఇతరులకు ఇవ్వడం వల్ల బహుమతులను, సంపదను కోల్పోతారని నమ్ముతారు.భారతీయ సంస్కృతిలో వాస్తు శాస్త్రానికి అధిక ప్రాధాన్యత ఉంది. ఆర్థిక పురోగతి ఇంటి తూర్పు, ఈశాన్య దిశలపై ఆధారపడి ఉంటుంది. ఈ దిశల్లో ఏదైనా వాస్తుదోషం ఉ ంటే ఆర్థికపరమైన సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉందని వాస్తు నిపుణులు తెలియజేస్తున్నారు.

# పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ చైర్మన్గా. సూదిని రామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన. ఆమనగల్ కాంగ్రెస్ పోలేపల్లి ఉప సర్పంచ్ దా రెడ్డి అంజన్ రెడ్డి మర్యాదపూర్వకంగా సన్మానించిన వేళ

ఆమనగల్ ప్రతినిధి మే 17 ప్రజా దర్బార్:రంగారెడ్డి జిల్లాఆమనగల్ మండలంలోని పోలేపల్లి మాజీ ఉప సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు దా రెడ్డి అంజన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది మర్యాదపూర్వకంగా శాలువాతో ఘనంగా సన్మానించారు సూదిని రామిరెడ్డి గత 40 సంవత్సరాల నుండి మాడుగుల మండలంలో జనతాదళ్ నాయకులుగా జైపాల్ రెడ్డి అనుచరునిగా గ్రామ సర్పంచిగా మండల అధ్యక్షునిగా ప్రజలకు సేవ చేయడం జరిగినదని జైపాల్ రెడ్డి అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరినపత్యంలో మాడుగుల మండలంలో ప్రజలకు సేవ చేయడం సోదిని రామిరెడ్డి ఒక వర్గంగా మండలాన్ని పరిపాలించిన నాయకునిగా ఎలాంటి మచ్చలేని నాయకునిగా పేరు తెచ్చుకున్నాడు సూదిని రామిరెడ్డి గత ఎన్నికల్లో గెలుపొందినటువంటి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గెలుపొందిన నేపథ్యంలో సూదిని రామిరెడ్డి కి పంచాయతీరాజ్ చైర్మన్గా ఎన్నిక చేయడం జరిగినది పంచాయతీ చైర్మన్గా గ్రామ సమస్యలు



పరిష్కరించడంలో పంచాయతీరాజ్ కీలకమైన పదవి కాబట్టి గ్రామీణ ప్రాంత సమస్యలు పరిష్కరించాలని దా రెడ్డి అంజన్ రెడ్డి కోరారు సన్మాన దా రెడ్డి అంజన్ రెడ్డి కార్యక్రమంలో సాయి రెడ్డి కె. కొండల్ రెడ్డి కె ,భగవాన్ రెడ్డి కృష్ణారెడ్డి తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు,లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

## - లారీల లోడింగ్,అన్‌లోడింగ్ ప్రక్రియలో జాప్యం ఉండకూడదు. -- కొనుగోలు సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలి. -- కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని రైస్ మిల్లును పరిశీలించిన జిల్లా కలెక్టర్

కాల్వశ్రీరాంపూర్,మే17(ప్రజాదర్బార్): జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు,లిఫ్టింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా రైతులకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.ఆదివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మడిపల్లి కాలనీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను,గంగారం ఐకేపీ కేంద్రాన్ని,అగ్రికల్చర్ మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న వరి ధాన్యం,మక్కల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.అనంతరం మండలంలోని మంగపేట గ్రామంలో ఉన్న అన్నదాత రైస్ మిల్లును సందర్శించి ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా ప్రతిరోజూ లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు.రైస్ మిల్లుల్లో అన్‌లోడింగ్ త్వరితగతిన పూర్తిచేయాలని,లారీల షెడ్లు పెండింగ్‌లో ఉండకుండా క్రమం తప్పకుండా క్లియర్ చేయాలని మిల్లర్లకు ఆదేశించారు.రైతులకు కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ పేర్కొన్నారు.అధికారులు,మిల్లర్లు



సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు,రవాణా ప్రక్రియలను సజావుగా నిర్వహించాలని సూచించారు.ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్,పౌర సరఫరాల శాఖ సిబ్బంది రవీందర్,రాజి రెడ్డి,శ్రీరాంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# టిజి ఈఏపిసిఈటి తో త్రి విద్యా విద్యార్థుల సంచలన ఫలితాలు

అల్వాల్, మే 17 (ప్రజాదర్బార్): టిజి ఈఏపిసిఈటి ల ఫలితాల లో త్రివిద్యా కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాల తో ప్రభంజనం సృష్టించారు. హర్షిత్ రెడ్డి 30 వ ర్యాంక్, ఎం. ఎన్ ప్రధ్యుమా రెడ్డి ‘115’ ర్యాంక్, పి. శ్రీవిద్యా ‘147’ వ ర్యాంక్ ఇలా 37 మంది విద్యార్థులు ‘5000’ లోపు ర్యాంకుల తో ఉత్తమ ఫలితాలు సాధించారు. కళాశాల చైర్మన్ పి శ్రీధర్ కుమార్ రెడ్డి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, బోధనా సిబ్బందిని, తల్లిదండ్రులను అభినందించారు. శ్రమ మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహం లోనే ఇలాంటి అత్యుత్తమ ఫలితాలు సాధించ గలిగామని ఇదే విదంగా రాష్ట్ర స్థాయిలో గాని జాతీయ స్థాయి పోటీ పరీక్షల లో కూడా తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని హర్షం వ్యక్తపరిచారు.



# భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి.

## ప్రాథమిక హక్కులను కాల రాస్తున్న మోడీ సర్కార్

ప్రజాదర్బార్, కరీంనగర్ : దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ రాజ్యాంగబద్ధ సంస్థలను ఒక్కొక్కటిగా నిర్వీర్యం చేస్తూ, తమ జేబు సంస్థలుగా తయారు చేస్తూ, ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాస్తూ ఈ దేశాన్ని నియంతృత్వం వైపు మోడీ సర్కార్ తీసుకెళ్తుందని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు.ఆదివారం రోజున సిపిఎం జిల్లా కార్యాలయం ముకుంద లాల్ మిశ్రా భవన్లో కామ్రేడ్ గుడికందుల సత్యం అధ్యక్షతన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా "భారత రాజ్యాంగం- ఎదుర్కొంటున్న సవాళ్లు" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రశ్నించే గొంతులను నొక్కుతూ రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తూ,సంపన్న వర్గాల కొమ్ముకాస్తూ, దేశ సంపదను అదానీ, అంబానీ లాంటి బడా కార్పొరేట్ పెట్టబడిదారులకు దోచిపెడుతున్నారన్నారు. ఎలాంటి సంప్రదింపు లేకుండా ప్రత్యేక సమగ్ర సవరణ తెచ్చారని, ఇది ఏకపక్ష నిర్ణయం అన్నారు. పౌరసత్వానికి సంబంధించిన దరఖాస్తులు, డాక్యుమెంటరీ ఆధారాలు అవసరం అవుతాయని పేదవారు ఎక్కడినుండి తీసుకొస్తారు అని ప్రశ్నించారు. బీహార్ రాష్ట్రంలో 65 లక్షల ఓట్లు, బెంగాల్ రాష్ట్రంలో 70 లక్షల ఓట్లు తొలగించారన్నారు. ఎలక్షన్ కమిషన్ బిజెపి పార్టీకి ఏజెంట్ గా పని చేస్తుందన్నారు. రాజ్యాంగ పరిధిని దాటి జోక్యం చేసుకుంటుంది అన్నారు. ఈడి, సిబిఐ, ఐటి, ఎలక్షన్ కమిషన్ లాంటి రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రశ్నించే మేధావులపై, ప్రతిపక్ష పార్టీల నాయకులపై అడ్డగోలుగా కేసులు నమోదు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 సమానత్వపు హక్కు, ఆర్టికల్ 19 భావ ప్రకటన స్వేచ్ఛ, ఆర్టికల్ 21 జీవించే హక్కులను బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. సామాన్యులకు రాజ్యాంగ పలాలు దక్కడం లేదని, అన్నారు. ఒక శాతం మంది చేతిలోనే 50 శాతం సంపద పోగుపడిందన్నారు. దేశంలో దారిద్ర రేఖకు దిగువ 45 కోట్ల మంది ఉన్నారని అన్నారు. బిజెపి పాలనలో ఆర్థిక,రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అసమానతలు పెరిగిపోయాయి అన్నారు. రాజ్యాంగాన్ని వ్యతిరేకించే వాళ్లే ఇప్పుడు రాజ్యమేలుతున్నారని విమర్శించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టడం ద్వారా ప్రజల మధ్య విభజన తీసుకువచ్చి తమ స్వార్ధ రాజకీయాలకు వాడుకుంటున్నారన్నారు. బిజెపి హాయంలో దళితులపై దాడులు పెరిగిపోయాయి అన్నారు, క్రిస్టియన్ల పై మైనార్టీలపై పెద్ద ఎత్తున దాడి జరుగుతుందన్నారు. రైతు, కార్మిక, వ్యవసాయ కూలీలు, మరియు పేద మధ్య ప్రజలపై పన్నుల భారం మోపుతుందన్నారు. దేశంలో రోజురోజుకు ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయన్నారు. ఒకపక్క



దేశంలో నిరుద్యోగం పెరిగిపోయి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు తగ్గాయని దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక కొత్తగా పరిశ్రమలు సృష్టించకపోగా ప్రభుత్వ రంగ సంస్థలన్నీ నిర్వీర్యం చేస్తూ కారు చౌకగా పెట్టుబడిదారులకు, బడా పారిశ్రామిక వేత్తలకు దోచిపెడుతుందన్నారు. మతం వ్యక్తిగత విశ్వాసం అయినప్పటికీ దానిని రాజకీయాలకు పులిమి బీజేపీ లబ్ధి పొందుతుందని, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతాంగ పోరాటంతో దిగివచ్చిన మోడీ ప్రభుత్వం మళ్లీ ఇప్పుడు దొడ్డిదారిన అవే చట్టాలను అమలు చేసేందుకు పూనుకుంటుందని అన్నారు. స్వాతంత్రానికి పూర్వం సాధించుకున్న కొన్ని కార్మిక చట్టాలు స్వాతంత్రం వచ్చాక కార్మికుల పోరాటాలతో సాధించుకున్న చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా తెచ్చిందని, పని గంటలు పెంచుతూ, ఉద్యోగ భద్రత లేకుండా చేస్తూ, కార్మికులను మరింత బానిసత్వంలోకి నెట్టే విధంగా, పెట్టుబడిదారులకు అనుకూలంగా, వారి లాభార్జన ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పెట్టుబడి దారీ ప్రయోజనాలు ముందుకు సాగాలంటే హక్కులు చట్టాలు, పోరాటాలు సమ్మెలు ఆటంకంగా ఉండకూడదని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోళ్లు ఇతర చట్టాలు, సవరణలు తీసుకువచ్చిందన్నారు. మోడీ ప్రభుత్వం ఎమర్జెన్సీ కాలాన్ని మరిపిస్తుందన్నారు. ఈనాటి అప్రకటిత ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా బిజెపి నియంతృత నయా ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. దేశ సమైక్యత కోసం లౌకిక శక్తులు ఐక్యం కావాలని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటూనే, రాజ్యాంగబద్ధ సంస్థల స్వతంత్రను కాపాడాలన్నారు. ఈ సెమినార్ లో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకట్ రెడ్డి, గిట్ల ముకుంద రెడ్డి, గుడికందుల సత్యం, జి బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునూటి శ్రీనివాస్, సుంకర సంపత్,ఎడ్ల రమేష్, జి రాజేశం, జిల్లా నాయకులు గజ్జల శ్రీకాంత్, రాయికంటి శ్రీనివాస్, కంపెల్లి అరవింద్, నరేష్, పుల్లెల మల్లయ్య, పున్నం రవి, వినయ్, భోగేష్, సందేశ్, రాకేష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### - మరిపెడ జెడ్పీహెచ్ఎస్ లో 2005-06 బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక -

### కోలాహలంగా మారిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరిపెడ ప్రాంగణం



మరిపెడ ప్రజాదర్బార్ మే 17 :- ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం. ఆట పాటలు, చిలిపి పనులు, కష్టం, సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. అందరి కన్నా మన జీవితంలో చెరగని ముద్ర వేసేది పదో తరగతి వరకు చదువుకున్న దోస్తులు.. వారితో ఉన్న జ్ఞాపకాలు ఎప్పటికి మరిచిపోనివి మరుపురానివి.. పదో తరగతి తర్వాత దూరమైన అలాంటి స్నేహితులను మళ్లీ 20 ఏళ్ల తర్వాత అందరు ఆత్మీయ సమ్మేళనం పేరుతో కలుకుంటే ఎంత ఆనందంగా ఉంటుందో.. అలా కలిసి జ్ఞాపకాలు నెమరవేసుకున్న వారే మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని మరిపెడ ఉన్నత పాఠశాలలో చదివిన 2005-2006 పదో తరగతి బ్యాచ్. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆనందం, బాల్యం, స్మృతులు, కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్లతో ఆలింగనాలు, గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచిపోయి చిన్న పిల్లలా కేరింతలతో ఉన్నత పాఠశాల మరిపెడ ఆవరణం కోలాహలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. 20 సంవత్సరాల క్రితం తీపి జ్ఞాపకాలు, మధురస్మృతులను నెమరవేసుకుని కడుపుబ్బ నవ్వుకొని ఆనందపడ్డారు. సాయంత్రం వరకు ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపి సందడి చేశారు. అక్షరాలు నేర్పిన పాఠశాలలు పూర్వ విద్యార్థులకు మధురమైన జ్ఞాపకాలుగా ఉంటాయని మరిపెడ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్త పర్చారు. ముందుగా ఆనాడు విద్యా బోధన చేసి మృతి చెందిన గురువులు,అదే బ్యాచ్ లో మృతిచెందిన మిత్రులను స్మరించుకుంటూ రెండు నిముషాలు మౌనం పాటించారు.

ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ సమాజంలో ఉన్నతమైన పేరు సంపాదించి, వారి పిల్లల భవిష్యత్ ను ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం విద్యా బోధన చేసిన ఆనాటి గురువు, ప్రస్తుత పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం బయగాని రాంమోహన్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ భట్టార్, ఉపాధ్యాయులు వెంకటరాజు, అశోక్, వసుందర్, శ్రీదేవి, బయ్య ఉపేందర్, పోతుల గోవర్ధన్, అటెండర్లు సంజీవ, ఏసయ్యలను శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు షేక్ అన్వర్, వజ్జ సైదులు, గణేష్, ఐనాల నరేష్, బొజ్జ వీరన్న, రాంలాల్, సంతోష్, మంజుల, రాధిక, ఆసియా, మహేంద్ర, శిరీష, మంజుల, హరీష్, అనేష్, ఉపేందర్, సంజీవ, మునీందర్, సురేష్, నల్ల నరేష్, నసీర్, నరేష్ రెడ్డి, లింగన్న, రాజేశ్వరి, ముంతాజ్, శ్రీలత, రజిత, భారతి, జ్యోతి, నాగలక్ష్మి, వసంత, ఎలేంద్ర, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ జ్యోతి యాత్రకు

# స్వాగతం తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు

ఆదిలాబాద్ ప్రతినిధి ప్రజాదర్బార్ మే 17: తమిళనాడులోని శ్రీపెరంబదూర్ నుండి ఢిల్లీలోని వీర్ భూమి వరకు కొనసాగుతున్న రాజీవ్ గాంధీ జ్యోతి యాత్రకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డిసిసి కార్యాలయం వద్ద జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆదివారం స్వాగతం తెలిపారు.జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి,ఆదిలాబాద్ మార్కెట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, ఈ సందర్భంగా ఆదిలాబాద్ మార్కెట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ పెరంబదూర్ నుండి ఢిల్లీ వరకు యాత్ర నిర్వహిస్తున్న సామ్యూల్ ద్రవ్యం ని అభినందించారు.తదనంతరం ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి లు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేవని, దేశంలో ఐటీ విప్లవానికి నాంది పలికిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. ఆయన చాలా చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోవడం దేశానికి తీరనిలోటని ఆయన స్మృతిలో తమిళనాడులోని శ్రీ పెరంబదూర్ నుండి ఢిల్లీలోని వీర భూమి వరకు రాజీవ్ గాంధీ జ్యోతి యాత్రను నిర్వహిస్తున్న శామ్యూల్ ద్రవ్యమ్ కి ఆయన బృందానికి అభినందనలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో వారితోపాటు ఆదిలాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కిజర్ పాషా, టీటీడీ బోర్డు మాజీ మెంబర్ బెజ్జంకి అనిల్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మోతిరామ్,జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గౌలి సంజయ్,జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పరమేశ్వర్,జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ శ్రీకర్ గౌడ్,మావల మండల కాంగ్రెస్ కన్వీనర్ కుదురుపాక సురేష్,గుడి హత్నూర్ మండలం కాంగ్రెస్ కన్వీనర్ తొడసం దౌలత్ రావు,ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పెట్రోల్ డీజిల్ ధరల పెంపుపై సిపిఎం ఆధ్వర్యంలో నిరసన..

## ధరల పెంపుదలను వెంటనే ఉపసంహరించుకోవాలనీ డిమాండ్..

ఆదిలాబాద్ ప్రతినిధి ప్రజాదర్బార్ మే 17:కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ ,డీజిల్ మూడురూపాయలు పెంపును నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఎదుట గల జాతీయ రహదారి పైన ఆదివారం నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ,డీజిల్ పైన మూడు రూపాయల చొప్పున పెంచడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.పేద ,మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచే ఈ చర్యను వెంటనే ఉపసంహరించు కోవాలన్నారు. ఇరాన్ పైన ఇజ్రాయిల్, అమెరికా యుద్ధాన్ని భారత దేశ ప్రధాని సమర్థించడం మూలంగానే ఇంధన కొరత,ధరల పెరుగుదల అని మండి పడ్డారు.డీజిల్ ,పెట్రోల్ ఆదాచేయండి అంటూ బీజేపీ నాయకులు చేస్తున్న ప్రచారం ఒట్టి బూటకం అన్నారు వారు కార్లను వదిలేసి సైకిళ్ల పైన తిరగ్గలరా అని ప్రశ్నించారు. నీతి కబుర్లు ప్రజల కష్టాలు తీర్చలేవు అన్నారు.చిత్త శుద్ధి ఉంటే పెంచిన చార్జీలను ఉపసంహరించు




కోవాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లంక రాఘవులు , సీనియర్ నాయకులు బండి దత్తాత్రి , జిల్లా కమిటీ సభ్యులు ఆర్ ,సురేందర్ ,ఆర్ ,మంజుల ,నాయకులు ఆరిఫా బేగం , రాములు ,ఆశన్న , గంగారాం తదితరులు పాల్గొన్నారు

# సమస్యలు పరిష్కారం అయ్యేవరకు

# సెంట్రింగ్ పనులు బంద్



అల్వాల్, మే 16 (ప్రజాదర్బార్): భవన నిర్మాణ రంగంలో సెంట్రింగ్ కాంట్రాక్టర్లు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పనులు బంద్ చేస్తామని అల్వాల్ సెంట్రింగ్ కాంట్రాక్ట్ అసోసియేషన్ సభ్యులు హెచ్చరించారు.

ఆదివారం అల్వాల్‌లోని సంఘ భవనం వద్ద గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండో రోజు నిరసన చేపట్టారు. తాపీ మేస్త్రిలు పనులు చేయించుకుని డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు. కార్మికులకు శాశ్వత గుర్తింపు కార్డులు, 55 ఏళ్లు పైబడిన వారికి నెలకు రూ.3 వేల పెన్షన్, ఈఎస్ఐ వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. సెంట్రింగ్ మెటీరియల్ దొంగతనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా ఉచిత బస్సు సౌకర్యం, ఫ్యూచర్ సిటీలో సంఘానికి 2 ఎకరాల స్థలం, నిరుద్యోగులకు శిక్షణతో పాటు వడ్డీ లేని రుణాలు అందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. జాక్ సెంట్రింగ్ రేటును చదరపు అడుగుకు రూ.40 నుంచి రూ.51కు పెంచినట్లు సంఘం ప్రకటించింది. ప్రతి అమావాస్య రోజున పనిబంద్ పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ కృష్ణ, మల్లేష్ యాదవ్, వై కృష్ణ, ఆర్ నర్సింలు, జి నరసయ్య, శివకుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ' కేసరి' టైటిల్ కైవసం చేసుకున్న విజేత

## తెలంగాణ కుస్తీ పోటీలో ఘన విజయం సాధించిన విజేత.

ప్రజాదర్బార్, బాలాపూర్, మే17: హైదరాబాదులో ప్రతిఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే తెలంగాణ కేసరి కుస్తీ పైల్వాన్ పోటీలు ఈ సంవత్సరం మే 7 నుంచి 10 వరకు ఎల్బీనగర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో బాలాపూర్ లోని ఫిట్నెస్ ఫ్రేక్ జిమ్ లో బాడీ బిల్డింగ్ నిత్యం సాధన చేసే బార్కాస్ కు చెందిన ప్రముఖ రెజ్లర్ అబూబకర్ బామస్ 2026 తెలంగాణ కేసరి టైటిల్ కైవసం చేసుకొని విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయనకు 3 లక్షల నగదు బహుమతి 'హనుమాన్ గధ' తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా బహుమతిని అందజేశారు. ఈ విజయాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉదయం ఫిట్నెస్ ఫ్రేక్ జిమ్ములో తోటి సహచర మిత్రులు అబూకర్ భామస్కు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిమ్ యజమాని కాందాడ శ్రీశైలం రెడ్డి, లడ్డు, కోచ్ వీరేష్, బడంగ్పేట్ సర్కిల్ ఛత్రపతి శివాజీ ఉత్సవ సమితి అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పూలమాలలతో పైల్వాన్ అబుబాకర్ బామస్ సన్మానించారు. ఈ సందర్భంగా పో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలై చిన్న వయసులోనే అనారోగ్య సమస్యలకు గురికాకుండా ప్రతిరోజు కనీసం గంటన్నర సమయం వ్యాయామం, క్రీడలు, నడక, యోగా,



వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకోవాలని మనం తీసుకునే పౌష్టికాహారం ఆరోగ్యకరమైన జీవన శైలిని మార్చుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే యువ క్రీడాకారులు పట్టుదల క్రమశిక్షణ దృఢ సంకల్పంతో సాధన చేస్తే రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయస్థాయి పోటీల్లో ఘనవిజయాలు సాధించవచ్చు అని, తల్లిదండ్రులకు పుట్టిన వారికి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈసందర్భంగా కోచ్ వీరేశ సేవలను ప్రత్యేకంగా కొనియాడి అభినందించారు. కార్యక్రమంలో ఉదయ్, శుభం ,సంజయ్, రబ్బాని, శశి, చరణ్, ప్రత్యుష్, రాంపాల్, వంశీ ,శివ ,రవి, డాక్టర్ ఉదయ్, ఫయాజ్, జుబేర్, ఉస్మాన్ తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారం

నంగునూరు, మే 17 (ప్రజాదర్బార్) :పదో తరగతి ఫలితాల్లో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో పాటు, క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు వెళ్లిన విద్యార్థులకు నగదు పురస్కారాలు లభించాయి. ఈ మేరకు సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.19వేల చొప్పున నగదు పురస్కారాలు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా విద్యా విజయోత్సవం కార్యక్రమం నిర్వహించింది.సిద్ధిపేట జిల్లా విద్యాధికారి ఎల్లెంకి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన సిద్ధిపేటలోని ఇందిరానగర్ పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం విద్యా విజయోత్సవ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విభాగంలో జిల్లా మొదటి ర్యాంకు సాధించిన నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బొమ్మిడి అమూల్యా రెడ్డి,రెండో ర్యాంకు సాధించిన రాజగోపాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జి.సహస్ర భారతి, విభాగంలో సాఫ్ట్ బాల్ పోటీలలో జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గట్ల మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన హరిణి ప్రియలకు కలెక్టర్ హైమావతి, జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డిలు ఒక్కొకరికి రూ.10 వేల నగదుతో పాటు ప్రశంసా పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని, పదో తరగతి ఫలితాలు రుజువు చేశాయని చెప్పారు.

## కబ్జా కోరల్లో గంగాపూర్ "కొత్త కుంట" చెరువు

## పట్టించుకున్న పాపాన పోనీ అధికారుల

జగిత్యాల ప్రతినిధి మే 17 (ప్రజా దర్బార్ )జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గంగాపూర్ గ్రామంలో గల కొత్త కుంట చెరువు కబ్జాకు గురవుతుంది. సర్వే నెంబరు 164/అ లోని 1:37 విస్తీర్ణంలో చెరువు ఉన్నది. ఇది గతంలో అనగా 2009 వరకు రికార్డులలో ప్రభుత్వ భూమిగా ఉన్నది, ఆ తరువాత అమ్యామ్యాలు పెట్టి రికార్డులు మార్చి అక్రమంగా కట్ట రాజయ్య తండ్రి చంద్రయ్య గా రికార్డు లలో నమోదు చేసుకొని, పట్టా ఉన్నది అనే సాకుతో భవిష్యత్ తరాలను ఆలోచన చేయకుండా, వారం రోజుల నుండి ఏదేచ్ఛగా జెసిబి తో తవ్వకాలు చేపట్టి కుంట యొక్క హద్దు కట్టనీ దాదాపు సగం వరకు తొలగించారు. అలుగును మరియు తూమును పగలగొట్టి తీసివేసి, మట్టి మరియు బండరాళ్లతో డెబ్బై శాతం వరకు పూడ్చి వేసినారు. ఇంత జరుగుతున్న చూస్తూ మిన్నకుండి పోవడమే తప్ప దానిని ఆపేవారు లేకపాయే, చివరగా ప్రముఖ సాక్షి డిజిటల్ విలేఖరి కట్ట రాజేందర్ కల్పించుకొని గంగాపూర్ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లి మరియు కొంత మంది రైతులతో మండల తాసిల్దార్ మరియు ఇరిగేషన్ ఏఈ కి ఫిర్యాధు చేయగా ఇరిగేషన్ వారు చెరువు వద్దకు వెళ్లి కబ్జా చేస్తున్న వారిని మందలించి, తీసివేసిన చెరువు కట్టనీ మళ్ళీ నిర్మించమని చెప్పినారు. దీనిని పూడ్చితే చర్యలు తీసుకోవలసి వస్తది అని హెచ్చరించిన వినకపోగా మళ్ళీ ఈ రోజు శనివారం పూడ్చివేత చేపట్టడం గమనార్హం. ఇలా జరిగితే భవిష్యత్తులో ఊరకుంట,

## సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి:ఎస్ఐ తాజుద్దీన్



గోవిందరావుపేట, మే 17(ప్రజాదర్బార్): సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పసర ఎస్ఐ తాజుద్దీన్ పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సరైన అవగాహనతో సైబర్ మోసాలను సులభంగా నివారించవచ్చని తెలిపారు.ప్రస్తుతం ఫోన్ కాల్స్, వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీ, ఏటీఎం పిన్, యూపీఐ పిన్, బ్యాంకు వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు. బ్యాంకు అధికారులు, పోలీసులు ఫోన్‌లో వ్యక్తిగత సమాచారం అడగరని స్పష్టం చేశారు. అనుమానాస్పద లింక్‌లు, మెసేజ్‌లను క్లిక్ చేయవద్దని సూచించారు. “మీ కుమారుడికి యాక్సిడెంట్” లాంటి కాల్స్ వస్తే వెంటనే కుటుంబ సభ్యులతో ధృవీకరించుకోవాలన్నారు.సైబర్ మోసానికి గురైతే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు.ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చైతన్యం పెంచడం ద్వారా నేరాలను గణనీయంగా తగ్గించవచ్చని ఎస్ఐ అభిప్రాయపడ్డారు.

## లక్ష్మీనగరులో నీటి ఎద్దడి..-స్పందించని మున్సిపల్ యంత్రాంగం..

జిల్లాప్రతినిధి పెద్దపల్లి, మే17(ప్రజాదర్బార్ ):పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు లక్ష్మీ నగర్ కాలనీలో తాగునీటి సమస్య రోజు రోజుకు తీవ్రమవుతోంది. ఎండాకాలం ప్రారంభం కావడంతోనే నీటి కొరత ఏర్పడగా, ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో మిషన్ భగీరథ ద్వారా సరఫరా కావాల్సిన నీరు అడపాదడప రావడం, కొన్ని ప్రాంతాల్లో రోజుల తరబడి నీటి సరఫరా నిలిచిపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేట్ ట్యాంకర్లపై ఆధారపడాల్సి రావడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోంది. కాలనీలోని ప్రజలు పలుమార్లు మున్సిపల్ అధికారులకు, సంబంధిత శాఖలకు ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్య పరిష్కారానికి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. ప్రతి సారి త్వరలో సమస్య పరిష్కరిస్తాం అనే హామీలకే పరిమితమవుతున్నారని స్థానికులు వాపోతున్నారు. ఇక అమృత్ 2.0 పథకం ద్వారా చేపట్టిన పైప్‌లైన్, నీటి సరఫరా అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. పనులు వేగంగా పూర్తి చేస్తే సమస్య కొంతవరకు తగ్గే అవకాశం ఉన్నప్పటికీ, కాంట్రాక్టర్లు, అధికారుల నిర్లక్ష్యంతో పరిస్థితి మరింత దిగజారుతోందని పేర్కొంటున్నారు.

## విద్యాభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

# - ప్రభుత్వ స్కూళ్ళలో మెరుగైన వసతులు

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్-ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమం- ఉత్తమ ప్రతిభ చూపిన మొత్తం 11 మంది విద్యార్థులకు రూ. లక్ష నగదు ప్రోత్సాహకం, సర్టిఫికెట్లు అందజేత-తక్కువ సెలవులు తీసుకున్న టీచర్లకు సన్మానం- ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు**






రాజన్న సిరిసిల్ల, మే -17, ప్రజాదర్బార్ ప్రతినిధి : విద్యాభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి ముందుకుసాగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలి 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు విద్యాశాఖ విజయోత్సవం ముగింపు సందర్భంగా జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలో ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. పదో తరగతి, ఇంటర్లో ఉత్తమ ప్రతిభ చూపిన. వివిధ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో రాణించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు, సర్టిఫికెట్లు అందజేసి.. అభినందించారు. పదో తరగతి, ఇంటర్ లో మొత్తం 11 మంది విద్యార్థులు మంచి మార్కులు సాధించగా, లక్ష రూపాయలు ప్రోత్సాహం కింద అందజేశారు. బడికి తక్కువ సెలవులు తీసుకుని హాజరు అయిన టీచర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యకు రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. సమ్మర్ క్యాంపులు ప్రారంభించామని, 100 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు. ఇటీవల సర్పంచులకు కూడా విద్యా ప్రాధాన్యం పై వివరించారు. విద్యార్థుల తల్లితండ్రుల నమ్మకాన్ని పెంపొందించేలా .. కార్పొరేట్ కు దీటుగా బోధన, వసతులు ప్రభుత్వం దృష్టి పెడుతుందని తెలిపారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచామని గుర్తు చేశారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్ లో సన్మానిస్తున్నామని తెలిపారు. 10వేల టీచర్ పోస్టులు ప్రభుత్వం భర్తీ చేసిందని, బదిలీలు, ప్రమోషన్లు కల్పిస్తుందని వెల్లడించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, స్కిల్ యూనివర్సిటీ, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు మంజూరు చేసి.. విద్యాభివృద్ధి, ప్రత్యేక అంశాల్లో విద్యార్థులు, యువతకు శిక్షణ ఇస్తుందని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు రానున్నాయని వివరించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆరుట్లలో డే స్కాలర్ విధానంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని, వందలాది మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. ఆయా స్కూళ్ళలో అడ్మిషన్లకు పోటీ పెరిగిందని గుర్తు చేశారు. ఆ స్కూళ్లో పిల్లలకు టిఫిన్, భోజనం, ఈవెనింగ్ స్నాక్స్ ఇస్తూ.. బస్సుల్లో తరలిస్తున్నారని తెలిపారు. మంచి వాతావరణంలో స్కూల్స్ ఉన్నాయని, డ్రాప్ ఔట్లు ఉండవని వివరించారు. బడ్జెట్లో విద్య కోసం 15 శాతం ఇస్తామని సీఎం ప్రకటించారని గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రయోజనమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన లిప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలి కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. పోలీస్, రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించామని పేర్కొన్నారు. వివిధ అంశాలపై సర్పంచులు, వార్డు సభ్యులకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని సూచించారు. కోడి గుడ్లు, బాలామృతం, ఇక్రిశాట్ వారి సూచనల మేరకు రూపొందించిన స్నాక్స్, పాలు పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను చూస్తే గర్వంగా ఉందని పేర్కొన్నారు. అన్ని సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని.. ఉత్తమ ఫలితాలు సాధించినందుకు అభినందనలు తెలియజేశారు. ప్రతి విద్యార్థి తాము ఎక్కడి నుంచి వచ్చినా పూర్తి స్థాయిలో తమ సామర్థ్యం వినియోగించుకున్న వారు మంచి స్థానాలకు ఎదుగుతారని తెలిపారు. ఏదైనా ఒక రంగంలో



స్థిరపడాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థుల వివరాలతో ఫ్లెక్సీలు రూపొందించి .. విద్యా సంస్థల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ విద్యాలయాల్లో ఎంతో ప్రతిభ ఉన్న టీచర్లు, మంచి వసతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. విద్యా శాఖ వారోత్సవాల సందర్భంగా జిల్లాలో సైన్స్ ల్యాబ్ లు, అదనపు తరగతులు, ఇంకుడు గుంతలు ప్రారంభించామని, విద్యార్థులకు రెమెడీయల్ తరగతులు నిర్వహించామని, గ్రంథాలయ దినోత్సవం, సమ్మర్ క్యాంపులు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఉపయోగపడ్డాయని, పిల్లలు ఎన్నో అంశాల్లో తమ ప్రతిభ చూపారని తెలిపారు. విద్యార్థులు దిన పత్రికలు, పుస్తకాలు చదవాలని సూచించారు. దీంతో విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన వస్తుందని వివరించారు. ఈ అలవాటు భవిష్యత్తు జీవితంలో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. టైం టేబుల్ ప్రకారం ప్రతి పాఠ్యాంశం చదవాలని సూచించారు. సిలబస్ పూర్తి చేసి.. పరీక్షలకు ముందు మరోసారి చదవాలని పేర్కొన్నారు. గత ప్రశ్న పత్రాలకు జవాబులు రాయాలి.. చదవాలని సూచించారు. పిల్లలను తల్లితండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, వివిధ మండలాల ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం

## - జిల్లా అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయి పర్యటనలు, పర్యవేక్షణ

**ఇప్పటి దాకా 16,511 మంది రైతుల నుంచి 1,33,125 మెట్రిక్ టన్నుల సేకరణ- దాదాపు 44 శాతం సేకరణ లక్ష్యం పూర్తి- రైతులకు రూ.188 కోట్ల 37 లక్షలు చెల్లింపు- వాహనాల కొరత అధిగమించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాటు- కొనుగోళ్లు, తరలింపు, అన్ లోడింగ్ పర్యవేక్షణకు అధికారుల నియామకం**





రాజన్న సిరిసిల్ల, మే 17, ప్రజాదర్బార్ ప్రతినిధి : జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుంది. ఇప్పటి దాకా 1,33,125 లక్షల మెట్రిక్ టన్నుల సేకరించగా, 44 శాతం పూర్తి అయింది. ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారి, కొనుగోలు కేంద్రాలకు, మిల్లులకు, గోడౌన్లకు ప్రత్యేక అధికారులను నియమించి.. కొనుగోళ్లు, తరలింపు, అన్ లోడింగ్ సాఫీగా ముందుకు సాగేలా పక్కా ప్రణాళిక ప్రకారం అధికార యంత్రాంగం ముందుకు సాగుతున్నది. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఐకేపీ, ప్యాక్స్, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 236 కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించడానికి, రైతులకు క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ క్రమం తప్పకుండా పరిశీలిస్తూ.. ప్రక్రియ సజావుగా సాగేలా చూస్తున్నారు. అధికారులు, సిబ్బందికి సలహాలు, సూచనలు అందిస్తున్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులతో పాటు, జిల్లాలోని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఇతర సిబ్బంది తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, క్షేత్ర స్థాయిలో రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచనలు చేస్తూ, కొనుగోళ్ళ ప్రక్రియ వేగవంతం అయ్యేలా దృష్టి సారిస్తున్నారు. ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నారు. రైతుల నుంచి తూకం వేసి సేకరించిన ధాన్యం మిల్లులకు తరలించేందుకు వాహనాలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేస్తున్నారు. ఈసారి ధాన్యం తరలింపులో లారీలు, వ్యాన్లు, ట్రాక్టర్లకు అనుమతి ఇచ్చి.. ధాన్యం తరలింపులో ఇబ్బందులు రాకుండా చూస్తున్నారు. ధాన్యం నిల్వలో ఇబ్బందులు దూరం చేసేందుకు జిల్లాలోని మార్కెట్ యార్డ్ గోదాములు, అపరల్ పార్క్ కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అక్కడ ధాన్యం అన్ లోడింగ్ చేయడం కోసం హమాలీల కొరత లేకుండా చూస్తూ.. వారికి ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగం సౌకర్యాలు కల్పిస్తున్నది. జిల్లాలో ఈ సీజన్లో దాదాపు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం కాగా, ఇప్పటిదాకా 16,511 మంది రైతుల నుంచి 1,33,125 మెట్రిక్ టన్నులు సేకరించారు. శాతం సేకరణ లక్ష్యం పూర్తి అయింది. రైతులకు ఇబ్బందులు కలగకుండా రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించిన ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేస్తున్నారు. ఇప్పటిదాకా రైతుల బ్యాంక్ ఖాతాల్లో రూ.188 కోట్ల 37 లక్షలు జమ చేశారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అలివ్ మిఠాయి దొరరాజు

కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి : పదవ తరగతిలో 596 మార్కులు సాధించిన నలుగురు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అలివ్ మిఠాయి దొరరాజు ఆర్థికంగా అండగా నిలిచారు. ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ పదవ తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన నలుగురు విద్యార్థులు 600 మార్కులకు గాను ఏకంగా 596 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ ఘనత సాధించిన విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహించడానికి ప్రముఖ వ్యాపారవేత్త, అలివ్ మిఠాయి అధినేత దొరరాజు అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఘన సన్మానం చేసి, లక్ష రూపాయల నగదు బహుమతిగా అందజేశారు. రాష్ట్రస్థాయిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థుల్లో ముగ్గురు విద్యార్థినులను, వారి తల్లిదండ్రులతో సహా మొత్తం తొమ్మిది మందిని దొరరాజు హైదరాబాద్‌కు సాదరంగా ఆహ్వానించారు. ‘అలివ్ మిషన్ టెన్త్ క్లాస్’ కార్యక్రమంలో భాగంగా ప్రతిభావంతులైన ఆ విద్యార్థినులకు ఒక్కొక్కరికి రూ. 1,00,000 (లక్ష రూపాయలు) చొప్పున నగదు చెక్కులను అందించి ఘనంగా సన్మానించారు. తమ పిల్లల చదువుకు దక్కిన ఈ అరుదైన గౌరవాన్ని చూసి తల్లిదండ్రులు ఆనందబాష్పాలు రాల్చారు. జీవితంలో మొదటిసారి తమ పిల్లల ప్రతిభకు ఇంతటి గుర్తింపు రావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. xూదీ మరియు ు-ఎబఎ సందర్శన: భవిష్యత్తుకు సరికొత్త బాటలు విద్యార్థుల్లో మరింత ఉన్నత చదువుల పట్ల ఆసక్తిని, స్ఫూర్తిని నింపేందుకు దొరరాజు వారిని హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక విద్యా, సాంకేతిక సంస్థలకు తీసుకెళ్లారు: ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (xూదీ): అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థ అయిన xూదీని విద్యార్థులు సందర్శించారు. అక్కడ xూదీ ప్రతినిధి సందీప్ గారు విద్యార్థులకు 25 సంవత్సరాల xూదీ భవన విశిష్టతను, క్లాస్‌రూమ్‌లను చూపిస్తూ ఉన్నతంగా చదువుకోవాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం విద్యార్థులకు ప్రత్యేక బహుమతులను అందజేశారు. టి-హబ్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్టార్టప్స్ ప్రపంచం ఎలా ఉండబోతుందో వివరించడానికి విద్యార్థులను టి-హబ్ కు తీసుకెళ్లారు. టి-హబ్ ప్రతినిధి మనోజ్ గారు, డైరెక్టర్ శ్రీనివాస్ అక్కడ విశేషాలను వివరించి, గూగుల్ ఆఫీస్‌ను కూడా చూపించారు. విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందించి అభినందించారు. ఈ పర్యటనలో దొరరాజు గారి మిత్రబృందం కూడా విద్యార్థినులను కలిసి పలు బహుమతులతో ముంచెత్తారు. ఆకాశంలో విమాన ప్రయాణం.. అంబరాన్నంటిన ఆనందంగా ఉందని ?ఆకాశంలో ఎగిరే విమానాన్ని నేల పైనుంచి చూడటమే తప్ప ఎప్పుడూ ఇంత దగ్గరగా చూడలేదని, అలాంటిది మొదటిసారి విమానంలో ప్రయాణించడం మర్చిపోలేని అనుభూతి అన్నారు. ప్రతిభావంతురాలైన విద్యార్థిని?హైదరాబాద్ పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణంలో విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు హైదరాబాద్ నుండి గన్నవరం (విజయవాడ) వరకు విమాన ప్రయాణ సౌకర్యాన్ని దొరరాజు కల్పించారు. జీవితంలో మొదటిసారి విమానమెక్కిన ఆ విద్యార్థుల ముఖాల్లోని ఆనందం అంబరాన్నంటింది. మేఘాల మధ్య నుంచి ప్రయాణిస్తూ కింద ఉన్న నగరాలను చూడటం తమకు సరికొత్త ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందని విద్యార్థినులు ఆనందంగా వ్యక్తపరిచారు. ప్రభుత్వ స్కూల్ పిల్లల ప్రతిభను గుర్తించి, వారిని ఉన్నత శిఖరాల వైపు నడిపిస్తున్న అలివ్ మిఠాయి దొరరాజుకి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## కూకట్పల్లిలో 151 మంది లబ్ది దారులకు కళ్యాణి లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి : కూకట్ పల్లి నియోజకవర్గం కూకట్ పల్లి సర్కిల్ కు చెందిన కళ్యాణి లక్ష్మి ఌ షాదీ ముబారక్ చెక్కులను 151 మంది లబ్ది దారులకు కెపీహెచ్బీ కాలనీలో గల ఎమ్మార్వో కార్యాలయంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనాడు ఎంతో మానవతా దృక్పథంతో పేదింటి ఆడబిడ్డ పెళ్లయితే వారికి అండగా ఉండేందుకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రారంభించారని కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు హామీలు ఇచ్చి తులం బంగారం కూడా ఇస్తామని చెప్పి ఆడబిడ్డలను మోసం చేసిందని ..దేశంలో ఎక్కడా లేనటువంటి రైతుబంధు ,రైతు బీమా మిషన్ భగీరథ, వంటి గొప్ప కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శమే కాకుండా దేశానికి ఆదర్శమయ్యాయని.. తిరిగి మళ్ళీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ను ప్రజలు ఎన్నుకుంటారని ..ఆ రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు ..ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక శివాలయంలో శివపార్వతుల కళ్యాణం



మేళ్లచెరువు మే 17 ప్రజా దర్బార్ మేళ్లచెరువు శ్రీ ఇష్టకామేశ్వరి స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం నందు భక్త కళ్యాణం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి ప్రత్యేక అభిషేకము మాన్యాస పూర్వక రుద్రాభిషేకం ఇస్తా కామేశ్వరి అమ్మవారికి అభిషేకం రాహు కేతువులకు అభిషేకము అనంతరం భక్తులచే శివపార్వతుల కళ్యాణం అర్చకులు కళ్యాణత్వంతులు వివరిస్తూ పాదపక్షాలన. కంకణ ధారణ. యజ్ఞోపవీతము. జిలకర బెల్లం. తలంబ్రాలు. అత్యంత వైభవంగా వివరిస్తూ కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి నాగేల్ల శంబి రెడ్డి. అర్చకులు శివ విష్ణువర్ధన్ శర్మ. శివధనుంజయ శర్మ. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పెంచిన డీజిల్. పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలి. సిపిఎం మండల కార్యదర్శివట్టేపు సైదులు.

మేళ్లచెరువు :మే 17 (ప్రజా దర్బార్) మేళ్లచెరువు మండల కేంద్రంలో సిపిఎం. సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ ధర్నాకి ముఖ్యఅతిథిగా మండల సిపిఎం పార్టీ కార్యదర్శి వట్టేపు సైదులు పాల్గొని ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశ ప్రజలపై భారం మోపుతున్నారని వారు విమర్శించినారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఫలితాలు వచ్చిన తర్వాత ఈ దేశ ప్రజలపై ఒకేసారి డీజిల్ . పెట్రోల్ . గ్యాస్. నిత్యావసర సరుకులు.ధరలను పెంచి సామాన్య ప్రజలపై భారం మోపుతున్నారని వారన్నారు. దేశ ప్రధాని తెలంగాణ రాష్ట్రం పర్యటనకు వచ్చి దేశ ప్రజలు బంగారం కొనొద్దు ఏ వస్తువులు కొనొద్దు అని ప్రజల కు మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్నాడని వెంటనే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పెంచిన డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలను తగ్గించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం . సిఐటియు నాయకులు కార్యకర్తలు గుండు సైదులు, జీవనబోయిన అచ్యుతరావు, భావన ఆదినారాయణ, సిహెచ్ శీను, లక్ష్మీనారాయణ, రాంబాబు ,నరేష్, సీతయ్య ,చిరంజీవి, సైదా,తోకల శీను, శంకర్ ,జబ్బర్, పాలేల్లి అంజి తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయిలో క్రీడా ప్రతిభ కనబరిచిన విద్యార్థిని సన్మానించిన జిల్లా కలెక్టర్

చింతలపాలెం ప్రజాదర్బార్ :చింతలపాలెం మండల పరిధిలోని దొండపాడు గ్రామానికి చెందినటువంటి గుగులోతు కావ్యశ్రీ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్నది. ఆమె చదువుతోపాటు క్రీడారంగంలో విశిష్ట ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో గుర్తింపు పొందింది. సూర్యాపేట జిల్లా నుంచి తొలిసారిగా సాఫ్ట్‌బాల్ నేషనల్ పోటీలకు ఎంపికై ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ఆమెను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారులు విద్యార్థిని సాధించిన విజయాన్ని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని జిల్లాకి మన తెలుగు రాష్ట్రాలకు మంచి పేరు తీసుకురావాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎం. సత్తిరెడ్డి, పీఈటీ క్రాంతికుమార్, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## నడిగూడెంలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్;స్థానిక శ్రీ కొల్లు పాపయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988-89 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. చాలా కాలం తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒకచోట కలుసుకొని గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అంతా ఒకచోట సమావేశం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. చదువు నేర్పిన గురువులు బిక్షం, సీతారామరావు, జగన్మోహన్, యాదగిరిరావు, అనంతరాములు,హాబీబుద్దీన్, పూర్ణచంద్రరావు,లింగారెడ్డి,బాబురావు, విజయంలక్ష్మి లను ఈ సందర్భంగా శాలువాలతో సన్మానించారు. తమ వద్ద చదువు నేర్చుకుని ఉన్నత స్థాయికి ఎదగడం, పదిమందికి సహాయపడే పదవుల్లో ఉండడం తమకెంతో ఆనందంగా ఉందని గురువులు అన్నారు. విద్యార్థుల ఎదుగుదల వెనక గురువుల పాత్ర ఎంతగానో ఉంటుందన్నారు. చదువుకొని ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడే గుర్తింపు లభిస్తుంది అని అన్నారు. తల్లిదండ్రుల సహకారం గురువుల ప్రోత్సాహంతో జీవితంలో మంచి స్థాయికి ఎదిగామని పూర్వ విద్యార్థులు అన్నారు. తల్లిదండ్రుల గురువుల ఆశయాలను నెరవేర్చామన్నారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థి అయిన తమ క్లాస్మేట్ దున్నా శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైనందుకు సర్పంచ్ దంపతులను పూలమాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుండు విజయరామారావు, శ్రీరాముల నాగేశ్వరరావు, నాగారపు యజ్ఞ నారాయణ,ఆనంద భాస్కర్,మోత్కూరు సత్యనారాయణ, నరసింహారావు,చిలక రమేష్,బీరవల్లి సురేందర్ రెడ్డి,శకుంతల,కొండలమ్మ, మంజు భార్గవి,రాధా, ఉదయమ్మ,బాలాజీ, రాము నాయుడు,దుర్గాచారి,సైదులు,బుస్సా సురేష్, ఇస్మాయిల్, సైదావతి,సాధిక్ అలీ,కోట సత్యనారాయణ, ఉపేందర్,రాధాకృష్ణ, వందనపు రవి,చంద్రశేఖర్, ముజుబూర్, శ్రీనివాస, గురవయ్య, గురుస్వామి,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యా వారోత్సవాల ముగింపు వేడుకలు: ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షిషా..





ఆదిలాబాద్ ప్రతినిధి ప్రజాదర్బార్ మే 17: అన్ని శాఖల సహకారంతో విద్యా వారోత్సవాలు విజయవంతం అయ్యాయని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజాపాలన -ప్రగతిప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా ఆదివారం జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన "విద్యా విజయోత్సవం" ముగింపు వేడుకల్లో ఆయన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మే 11 నుండి మే 17 వరకు వారం రోజుల పాటు అత్యంత వైభవంగా విజయవంతంగా ముగిశాయని, వారం రోజుల పాటు జరిగిన ఈ విద్యా వారోత్సవాలలో స్కూల్ ఎడ్యుకేషన్, ఇంటర్మీడియట్, టెక్నికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్లు ఉమ్మడిగా సమన్వయంతో ఎంతో కృషి చేశాయని అభినందించారు. రాబోయే విద్యా సంవత్సరంలో విద్యా ప్రమాణాలు, ఫలితాలు మెరుగుపడాలంటే విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం అత్యంత కీలకమని, ప్రతి విద్యార్థికి కనీసం 75 శాతం హాజరు ఉండేలా ఉపాధ్యాయులు, జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. పాఠశాలలకు సరిగ్గా రాని విద్యార్థుల ఇళ్లను ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్ స్వయంగా సందర్శించి, వారి సమస్యలను తెలుసుకుని, వారిలో ఉన్న ప్రతికూలతలను తొలగించి క్రమం తప్పకుండా బడికి వచ్చేలా ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేవలం సాంప్రదాయ కోర్సులైన ఇంజనీరింగ్, మెడిసిన్ మాత్రమే కాకుండా మారుతున్న కాలానికి అనుగుణంగా సరికొత్త కెరీర్ గైడెన్స్ అందించాలని ఉపాధ్యాయులను కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఊ×), డేటా సైన్స్, కోడింగ్, స్టాటిస్టిక్స్ వంటి సరికొత్త సాంకేతిక విభాగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే విద్యార్థుల ప్రగతిని సమీక్షించడానికి క్రమం తప్పకుండా తల్లిదండ్రుల సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. రాబోయే విద్యా సంవత్సరం నుండి పాఠశాల విద్యాశాఖలో 'సీఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్' ను, ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 'మిడ్ డే మీల్స్' ను ప్రభుత్వం ప్రారంభించనుందని, ఇది విద్యార్థుల ఆరోగ్యానికి, హాజరు శాతానికి ఎంతో తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వారం రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యాశాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు కలెక్టర్ రాజర్షి షా తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం గత విద్యాసంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను (టాపర్స్), విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులను, కళాశాల ప్రిన్సిపాల్లను కలెక్టర్, అదనపు కలెక్టర్ ఘనంగా శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఆ తదుపరి బాల కేంద్రం పుస్తక నిధి పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గణేష్ జాదవ్, ఏఎంఓలు లక్ష్మణ్, అజయ్ జిల్లాలోని పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ లు, ఉపాధ్యాయులు, బోధన సిబ్బంది, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువుతో పాటు మంచి విలువలను అందించాలి:జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి మే 17 (ప్రజాదర్బార్) : విద్యార్థులకు చదువుతో పాటు ధైర్యంగా నిలబడడం, మానసిక శారీరక సామర్థ్యాలు పెంపొందించడం, నాయకత్వ లక్షణాలతో కూడిన మంచి విలువలను అందించాలని జిల్లా కలెక్టర్ హైమావతి ఉపాధ్యాయులకు సూచించారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రక్రియలో భాగంగా విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు 10 థీమ్ ల తోటి వారానికి ఒక్కో ప్రత్యేకమైన థీమ్ తో వారం మొత్తం కార్యక్రమాలు నిర్వహిస్తుందనీ అలాగే గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో సభలను నిర్వహించడం జరుగుతుందని వీటి ముఖ్య ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు వెళ్లి వారికి తెలియజేయడమని అన్నారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో ఫలితాలు ఎలా వచ్చినా పర్లేదు బాగా చదివించండి, కానీ పరీక్షల్లో కాపీ మాత్రం కొట్టకూడదు. ఉన్నతమైన విలువలు అనేది విద్యార్థులకు ఉపాధ్యాయులు నేర్పించాలనీ తెలిపారు. పుట్టగానే పిల్లలు తల్లిదండ్రులను, పాఠశాలలో టీచర్లను అనుసరిస్తారు. తల్లిదండ్రులగా టీచర్లు కూడా విద్యార్థులకు ఆదర్శంగా పిల్లల పక్కన నిలబడాలని సూచించారు. సమాజం అనేది ఎక్కడో ఉండదు మన చుట్టూనే తిరుగుతూ ఉంటుందన్నారు. పదవ తరగతిలో 97% ఫలితాలు వచ్చాయంటే దాని వెనుక విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని వారిని అభినందించారు. చదువుతో పాటు ఆటలు, యోగ, కల్చరల్ ఆక్టివిటీస్ లాంటివి నేర్పించాలని వాటి ద్వారా వ్యక్తిగతంగా దృఢంగా ఉండడంతో పాటు నాయకత్వ లక్షణాలతో కూడిన సామర్థ్యాలు విద్యార్థులకు వస్తాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం తో పాటు ఉదయం బ్రేక్ఫాస్ట్ పథకం కూడా అమలు చేయబోతుందని, అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైతం మధ్యాహ్న భోజనాన్ని అందించనున్నట్టు తెలిపారు. అనంతరం పదో తరగతిలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పదివేల రూపాయల చెక్కును మరియు క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. తదనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వచ్చేవారం 18వ తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించబోయే యువత- క్రీడల ప్రోత్సాహంకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ లు, విద్యాశాఖ అధికారులు, పలు పాఠశాల ప్రిన్సిపల్ మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల జరగకుండా మూగ జీవాలక కొమ్ములకు రేడియం స్టిక్కర్లు.



సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం లో స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో మూగజీవులు మరియు మనుషులకు రోడ్డు ప్రమాదం జరగకుండా ఉండడానికి సూర్యాపేట జిల్లా ఎస్పీ ఆదేశానుసారం, కోదాడ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, హుజూర్నగర్ సిఐ చలమంద రాజు సూచనల మేరకు మూగజీవాల కొమ్ములకు రేడియం స్టిక్కర్లను స్థానిక ఎస్ఐ సైదిరెడ్డి చిల్లేపల్లి గ్రామంలో అంటించారు. వేసవికాలంలో మేతకోసం రైతులు పశువులను వదులుతారు రాత్రి వేళలో పశువుల రోడ్డు దాటుతుండగా ప్రమాదాలు జరిగి మనుషులు పశువులు చనిపోయి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఈ ప్రమాదాల అరికట్టటానికి పశువుల కొమ్ములకు రేడియం స్టిక్కర్ అంటించి ప్రమాదాల నివారణకు తమ వంతు బాధ్యతగా రైతులకు అవగాహన కలిగిస్తున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సైదిరెడ్డి, పోలీస్ సిబ్బంది లింగయ్య ,నాగరాజు, ముత్యాలు, గ్రామ సర్పంచి మనోజ్, రైతులు పాల్గొన్నారు

## హేమాచల క్షేత్రంలో భక్తుల సండే సందడి



మంగపేట,మే 17 (ప్రజాదర్బార్): ములుగు జిల్లా మంగపేట మండలం లోని మల్లూరు హేమాచల కొండలపై వెలిసిన యున్న ఆదిలక్ష్మి చెంచులక్ష్మి సమేత లక్ష్మీనరసింహస్వామి చారిత్రాత్మక పుణ్యక్షేత్రం లో ఆదివారం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. సుదూర ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాలు వివిధ ప్రదేశాల నుంచి సుమారు 15 వేల మంది వారాంతపు సెలవు దినం సండే సందడి భక్తులను కనిపించింది. ఆదివారం ఉదయం కొండపైకి చేరి మండుతున్న ఎండలను లెక్కచేయకుండా కుటుంబ సమేతంగా తరలివచ్చి చింతామణి వద్ద పుణ్య స్నానాలు ఆచరించి శ్రీ జల ఆంజనేయ స్వామిని, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామిని, శ్రీ వేణుగోపాల స్వామిని, శ్రీ రమా సత్యనారాయణ స్వామిని దర్శించుకుని తమదైన శైలిలో మొక్కులు చెల్లించుకుని దైవదర్శనాలు చేసుకున్నారు. తదనంతరం కొండపై కొలు స్వ యాంబు పుట్టు స్వామిగా విరాజిల్లుతున్న లక్ష్మీనరసింహస్వామిని ఆయనకు ఇరువైపులా వెలిసి ఉన్న ఆదిలక్ష్మి చెంచులక్ష్మి అమ్మవార్లను దర్శించుకుని టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు ముక్కామల రాజశేఖర్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు పవనకుమారాచార్యులు, ఈశ్వర్ చంద్ర శర్మ, వెంకట నారాయణ శర్మ, అనిపెద్ది మురళి కృష్ణ శర్మ, రాజీవ్ నాగశర్మ లు స్వామివారి మూలవిరాట్ కు ఇలా తైలాభిషేకాలు చేసి నూతన వస్త్రాలు గజమాలలతో సుందరంగా అలంకరించి భక్తులకు దైవదర్శనం గావించారు. భక్తులకు హారతి ఇచ్చి తీర్థ ప్రసాదాలను అందజేశారు. పిమ్మట ఆలయ విశిష్టత స్వామి వారి చరిత్రను సంక్షిప్తంగా వివరించి ఆశీర్వచనం గావించారు. ఆలయ ప్రాంగణంలో గల అన్నదాన సత్రంలో దేవస్థానం ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని తిరుగు ప్రయాణంలో ద్వైత అమ్మవారిని దర్శించుకుని తమను సల్లంగా చూడాలని దేవుళ్ళను కోరుకున్నారు. భక్తులు భారీ సంఖ్యలో తల్లి రావడం వల్ల దేవస్థానం సిబ్బంది ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సీతారాములు, జూనియర్ అసిస్టెంట్ గోనే లక్ష్మీనారాయణ, అర్చక ఉద్యోగులు సుధీర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## చెత్త వేయడంతో చెలరేగిన వివాదం....కత్తితో దాడి, ఇద్దరికి తీవ్ర గాయాలు

కొండపాక, (ప్రజాదర్బార్) మే 17: సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ టి. లక్ష్మీబాబు వెల్లడించిన వివరాల ప్రకారంగా ఆదివారం ఉదయం సుమారు 07:00 గంటల సమయంలో అంకిరెడ్డిపల్లి గ్రామంలో చెత్త వేయడం విషయమై రెండు కుటుంబాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి బాధితురాలు దుర్కనాల వసంత భర్త. రాజేశ్వర్ రావు, వ. 48 సం.లు, గ్రా: అంకిరెడ్డిపల్లి గ్రామం వారు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు. ఫిర్యాది ఇంటి ముందు చెత్త వేసిన దుర్కనాల అంజవ్వను ప్రశ్నించగా, ఆమె గొడవకు దిగడంతో పాటు అసభ్య పదజాలంతో దూషించింది. అనంతరం అక్కడికి వచ్చిన అంజవ్వ భర్త దుర్కనాల రాజయ్య కూడా ఫిర్యాదిని దూషించి దాడి చేశాడు. అంతలోనే వారి కొడుకు రమేష్ అనే వ్యక్తి కత్తితో అక్కడికి వచ్చి, ఫిర్యాదురాలు భర్త రాజేశ్వర్ రావు మరియు కుమారుడు అనిల్‌పై కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో రాజేశ్వర్ రావుకు ఎడమ చేతి కింది భాగం, ఎడమ ప్రక్కలో మరియు ఎడమ చేతి మడమ భాగంలో గాయాలు కాగా, అనిల్‌కు ఎడమ ప్రక్కలో, ఎడమ భుజం ముందు మరియు వెనుక భాగాల్లో కత్తి గాయాలు అయ్యి తీవ్ర రక్తస్రావం జరిగింది. అనంతరం గాయపడిన వారిని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.